THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Eighth Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 20th July, 1987.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

Mr. Speaker :—Quorum seems to be lacking. I am adjourning the House for five minutes. 8-30 a. m.

(The House then adjourned to meet again after five minutes i.e. at 8.35 a.m. the same day)

The House reassembled at 8-35 a.m.

(Mr. Speaker in the Chair)

### Oral Answers to Questions

Embezzelment of Funds in Kavitham Co-operative Rural Bank

21—

*7440-Q.-Sarvasri Ch. Vidyasagar Rao (Metpally), A. Narendra (Himayatnagar), B. Bal Reddy (Karwan) and N. Indraseena Reddy (Malakpet):—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that embezzelment of Rs. 1,80.000/- was revealed in the last year's audit in Kavitham Co-operative Rural Bank Ltd., 2957, and if so, the action taken against the persons responsible for the same ;

(b) whether the said bank did not give the benefit of waiver of interest on loans to the agriculturists in the flood affected areas ; and

(c) if so, whether the Government propose to initiate action against the officials responsible for the same ?

సహకార శాఖ మంత్రి (శ్రీ యతి రాజారావు) :—

(ఎ) అవునండీ, 1985-86 తుది ఆడిటులో అప్పటి సెక్రటరీ శ్రీ ఎస్. నరసింహారెడ్డి, సేల్సుమెన్ ఎం. ఎస్. ఆర్. వి. పి. ఎస్. ఎన్. రెడ్డి ద్వారా

---

*An asterisk before the name indicates confirmation by the Members.

రూ. 1,00,954-03లు మొత్తం దుర్వినియోగమైనట్లు తేలింది. 18-9-1986 తేదీనుండి సేల్సుమెనను సస్పెన్షన్‌లో ఉంచడమైంది. సెక్రటరీని కూడ సస్పెన్షన్‌లో ఉంచవలసిందిగా సంఘాన్ని ఆదేశించడమయింది.

(బి) లేదండీ. బ్యాంకు, తన సభ్యులకు రుణాలపై వడ్డీ మాఫీ ప్రయోజనాన్ని కల్పించింది.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :—అధ్యక్షా, ఈ కుంభకోణానికి బాధ్యులైన అధికారులపై చర్య తీసుకొంటారాఅంటే అందుకు తావులేదు అని సమాధానంలో పేర్కొన్నారు. అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అది చర్య కాదు. ఆ ఎమౌంట్‌ను రికవరీ చేయడానికి చర్యలు తీసుకొన్నారా? క్రిమినల్ కేసులు నమోదు చేసారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— రిపోర్టు ఇంకా పూర్తిగా రాలేదు. 25-3-87 వరకు ఎంక్వయిరీ పూర్తి చేయబడింది. సేల్స్‌మెన్‌ను సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది, ఇక ప్రైమాఫెసి కేసు ఉంది కాబట్టి సెక్రెటరీని సస్పెన్షన్‌లో ఉంచడానికి ఆదేశించడం జరిగింది. అదేవిధంగా సెక్రెటరీయొక్క స్టేట్‌మెంట్ తీసుకోవలసివుంది కాబట్టి ఎంక్వయిరీ పూర్తి కాలేదు. అది కాగానే డబ్బు రికవరీ చేయడానికి చర్య తీసుకోబడుతుంది. సెక్రెటరీగారికి సెంట్రల్ బ్యాంకులో వున్న 54 వేల రూపాయల డిపాడిట్స్‌ను ఫ్రీజ్ చేయడం కూడా జరిగింది.

మిస్టర్ స్పీకర్ : – క్రిమినల్ కేసెస్ నమోదు చేస్తారా అని అడిగారు.

శ్రీ ఎన్. యతిరాజారావు :—రిపోర్టు వచ్చాక పరిశీలిస్తాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :—మంత్రిగారి అధికారాలకు మించి రిపోర్టు ఏమివుంటుంది? దానిగురించి వెయిట్ చేయడం ఎందుకు? ఇక కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్స్‌లో జరిగిన మిస్‌ఎప్రోప్రియేషన్‌పై విచారణ జరపడానికి ప్రభుత్వం శిమెన్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ అంశాన్ని కూడా దాని పరిధిలోకి తెచ్చి ఎంక్వయిరీని త్వరగా జరిపించే అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :—ఇందులో ఎవరినీ షీల్డు చేయడం జరగలేదు, 28-8-87 వరకు రిపోర్టు వచ్చింది. ఫుల్ రిపోర్టు ఇంకా రాలేదు. ప్రైమాఫెసి కేసు ఉందనే ఉద్దేశంతో 10-9-86 నోటీసు ఇవ్వబడింది. ఇనిస్పెక్షన్ అండర్ సెక్షన్ 52, 18-9-86 నాడు ఆర్డర్ చేయబడలేదు.

Inspection was announced on 16-10—1986. The enquiry inspection was completed on 25-3-1987, అయితే సెక్రెటరీ మెడికల్ లీవ్‌లో వున్నందున ఆయన డిపోజిషన్ కాకుండా ఎంక్వయిరీ పూర్తి కాదు. అందువల్ల ఇంకా చర్యలు మొదలుపెట్టలేదు. ఇక అనంతరాము కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు అడిగినట్లు దాని పరిధిలోకి దీనిని తేవలసిన

అవసరం లేదు. దీనికి అధికారాలు ఉన్నాయి. స్టేట్ లెవల్ కమిటీ, రెవెన్యూ డివిజన్ లెవల్లో కమిటీ—రెండు కమిటీలను వేయడం జరిగింది. దానిపై చర్య తీసుకొంటాము.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :— సెక్రెటరీ, సేల్స్‌మన్ బాధ్యులని మంత్రిగారు స్పష్టంగా ఒప్పుకొంటున్నారు. బ్యాంకులో వున్న 54 వేల రూపాయలను మాత్రమే సీజ్ చేసామని చెప్పారు. లక్షా తొమ్మిది వందల రూపాయలు దుర్వినియోగమైతే కేవలం 54 వేల రూపాయలు రికవర్ చేస్తున్నారు. మొత్తం డబ్బును రాబట్టడానికి వారికి వున్న మిగతా ఆస్తులను జప్తుచేసుకొనడానికి ఎందుకు వెనకాడుతున్నారు?

శ్రీ ఎన్. యతిరాజారావు :— సెక్రెటరీగారి స్టేట్‌మెంట్ రికార్డుకావడంతో ఎంక్వయిరీ పూర్తి అవుతుంది. వారికి అవకాశం ఇవ్వకుంటే ఎట్లా? ఇక బ్యాంకులో వున్న డబ్బును విత్‌డ్రా చేయవద్దని మాత్రం ఆదేశించడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— మంత్రిగారు చెప్పినట్టు మార్చినెలలో ఎంక్వయిరీ పూర్తి అయింది. వారు డబ్బులు తిన్నారని తేలింది. అలాంటప్పుడు వారిపై క్రిమినల్ కేసెస్ ఎందుకుపెట్టలేదు. గత సంవత్సరం ప్రారంభించిన ఎంక్వయిరీ ఎందుకు పూర్తి కాలేదు? 6 నెలల తరువాత, ఇంచుమించు ఈ ప్రశ్న వేసాక ఎంకయిరీ ప్రారంభించినట్టు తెలుస్తోంది. ఎంక్వయిరీ పూర్తి అయితే వారిపై క్రిమినల్ కేసెస్ ఎందుకుపెట్టడంలేదు.

శ్రీ యన్. యతిరాజారావు :— సెక్రటరీగారు డిపోజిషన్ తీసుకోగానే పెట్టడం జరుగుతుంది. సెక్రటరీగారి యొక్క స్టేట్‌మెంటును రికార్డు చేయాలి రికార్డు పూర్తి చేయడంతో పూర్తి అవుతుంది. అప్పార్చ్యునిటీ ఇవ్వకుండా 8-40 a. m. ఇండిపెనల్ ఎటాచ్‌మెంట్ ఎట్లా ఇస్తాము? మెడికల్ లీవులో ఉండడం వల్ల ఆ స్టేట్‌మెంటు చూడడం జరిగింది, దానిని ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. ఆయన చెప్పుకోవడానికి సెక్షన్ 62 క్రింద అవకాశం ఇవ్వాలి. అది నర్సిరెడ్డిగారికి తెలుసు. ఫార్మాలిటీజ్ పూర్తిచేయవలసిన అవసరం ఉంది. అందువల్ల ఆలస్యం జరిగింది. అంతేగాని....

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఎంక్వయిరీ పూర్తి అయిందని చెప్పారు.. ...

( ఇంటరప్షన్ )

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, ఇంతకు ముందు రెండు సంవత్సరాల క్రితం యీ సభలోనే కరీంనగర్‌లో రెండు కోట్ల రూపాయలకు సంబంధించిన కుంభకోణం కోపరేటివ్ సొసైటీలో ఉన్నదంటే, ముఖ్యమంత్రిగారు సమాధానంలో టరమ్స్ అండ్ రిఫరెన్స్‌లో ఆ సంబంధిత అధికారిని సస్పెండ్ చేస్తామని అన్నారు. ఇంతవరకూ ఏ విధమైన ఏక్షన్ తీసుకుంటున్నారో కన్‌సరన్డ్ డిపార్టుమెంటుకు కమ్యూనికేట్ కాలేదు. మన అసెంబ్లీలో జరిగిన చర్చల వల్ల ఫలితం లేదు. రికవరీ కాకపోతే ప్రభుత్వానికి డబ్బు ఏ విధంగా వస్తుంది?

(జవాబులేదు)

జరిగింది. అందులో మొదటి సందర్భంలో 68 మందిని అరెస్టు చేయడం, రెండవది హైదరాబాదు పట్నంలో 181 మందిని అరెస్టుచేయడం జరిగింది. విజయవాడలో ఇద్దరు స్త్రీలను రిగరస్ ఇంప్రిజన్‌మెంటుకు పంపడం జరిగింది, అలాగే ఒక పురుషుడు. నలుగురు స్త్రీలను విడుదల చేయడం జరిగింది. 62 మంది స్త్రీలు, ఒక పురుషుడు పై విచారణ కొనసాగుతున్నది. హైదరాబాదు పట్టణంలో జరిగిన దాడుల్లో 45 మందిని శిక్షించడం జరిగింది. ఒక వ్యక్తిని విడుదల చేయడం జరిగింది. మిగతా వారిపై విచారణ కొనసాగుతున్నది.

శ్రీ జి. నారాయణప్ప :— వ్యభిచార గృహాలలో దాడిచేసిన వారిని, అక్కడ అరెస్టు చేసిన వారికి తరువాత శిక్షపడినవారికి వృత్తి నుంచి మరల్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు, పునరావాసం కల్పిస్తుందా అది కాకుండా ఇంకో ప్రశ్న, నేషనల్ హైవేస్‌లలో, యాత్రా కేంద్రాలలో వ్యభిచార వృత్తి అనేక రకాలుగా జరుగుతోంది, వాటిని నివారించడానికి ఏమైనా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకరు :— మీరు అడిగేదేమో లీగలైజ్ చేయడానికి అని......

శ్రీ జి. నారాయణప్ప :— లీగలైజ్ చేయడానికి నేను అడగటం లేదు. లీగలైజ్ చేయడానికి ప్రభుత్వం అనుకుంటే.....

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, లీగలైజ్ చేసే ప్రతిపాదిన ఏమీ లేదు. అరెస్టు అయినవారిని కూడా విచారణ జరపడానికి అది అయిపోయిన తరువాత వీరందరిని రెస్క్యూ హోంకు పంపడం జరుగుతుంది. ఇలాంటి దానికి పాల్పడకుండా వారికి పునరావాసం కల్పించడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నాము

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం :— అధ్యక్షా, ఇది ఒక నెస్సెసరీ ఈవిల్ ప్రొడ్యూసింగ్ సొసైటీ అని చెప్పి బొంబాయిలో రెడ్‌లైట్ ఏరియాగా కొన్ని ఏరియాలలో రికగ్నైయిజ్ చేశారో అలాగే, మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఏ పట్టణంలో ఉన్నా కొన్ని రెడ్‌లైట్ ఏరియాస్‌గా రికగ్నైజు చేసేటటువంటి ఆలోచన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ? ఇంతవరకు సుమారుగా 57 దాడులు జరిగాయి అంటున్నారు. వీటిలో ప్రభుత్వ పోలీసు డిపార్టుమెంటు యొక్క కొల్యూషన్‌తో నడిచే కేసెస్ ఏమైనా బయటపడ్డాయా ?

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, లీగలైజ్ చేయడానికి మన సంప్రదాయం, సంస్కృతి ఒప్పదు. అందుకని దాని ఆలోచన మాత్రం లేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బొంబాయి అలాంటి ఏరియాస్‌లో రెడ్‌లైట్ ఏరియాస్‌లో ఉన్నది ప్రాస్టిట్యూషన్ కాదు అధ్యక్షా. అక్కడ ఇచ్చినటువంటి లైసెన్సు సిస్టమ్ అది కాదు అధ్యక్షా. అది డాన్సింగ్ గరల్స్ కోసం ఇచ్చిన పద్ధతిలో ఉంది కాని ప్రాస్టిట్యూషన్‌కు మాత్రం కాదు. పోలీసు డిపార్టుమెంటు వారు కొల్యూషన్ అయిన విషయం 1,2 విషయాల్లో జరిగింది. వారిని శిక్షించడం కూడా జరిగింది. గుంటూరులో జరిగింది., అక్కడి కానిస్టేబుల్‌ను పట్టుకోవడం జరిగింది. హైవేస్‌లో లారీస్‌లో వచ్చిన వారిని ఎంకరేజ్ చేసిన విషయంలో అతన్ని సస్పెండు కూడా చేయడం జరిగింది. (సత్తెనపల్లి పట్టణంలో)

జరిగింది. అందులో మొదటి సందర్భంలో 63 మందిని అరెస్టు చేయడం, రెండవది హైదరాబాదు పట్నంలో 131 మందిని అరెస్టుచేయడం జరిగింది. విజయవాడలో ఇద్దరు స్త్రీలను రిగరస్ ఇంప్రిజన్‌మెంటుకు పంపడం జరిగింది, అలాగే ఒక పురుషుడు. నలుగురు స్త్రీలను విడుదల చేయడం జరిగింది. 62 మంది స్త్రీలు, ఒక పురుషుడు పై విచారణ కొనసాగుతున్నది. హైదరాబాదు పట్టణంలో జరిగిన దాడుల్లో 45 మందిని శిక్షించడం జరిగింది. ఒక వ్యక్తిని విడుదల చేయడం జరిగింది. మిగతా వారిపై విచారణ కొనసాగుతున్నది.

శ్రీ జి. నారాయణప్ప :— వ్యభిచార గృహాలలో దాడిచేసిన వారిని, అక్కడ అరెస్టు చేసిన వారికి తరువాత శిక్షపడినవారికి వృత్తి నుంచి మరల్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు, పునరావాసం కల్పిస్తుందా అది కాకుండా ఇంకో ప్రశ్న, నేషనల్ హైవేస్‌లలో, యాత్రా కేంద్రాలలో వ్యభిచార వృత్తి అనేక రకాలుగా జరుగుతోంది, వాటిని నివారించడానికి ఏమైనా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకరు :— మీరు అడిగేదేమో లీగలైజ్ చేయడానికి అని......

శ్రీ జి. నారాయణప్ప :— లీగలైజ్ చేయడానికి నేను అడగటం లేదు. లీగలైజ్ చేయడానికి ప్రభుత్వం అనుకుంటే.....

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, లీగలైజ్ చేసే ప్రతిపాదన ఏమీ లేదు. అరెస్టు అయినవారిని కూడా విచారణ జరపడానికి అది అయిపోయిన తరువాత వీరందరిని రెస్క్యూ హోంకు పంపడం జరుగుతుంది. ఇలాంటి దానికి పాల్పడకుండా వారికి పునరావాసం కల్పించడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నాము

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం :— అధ్యక్షా, ఇది ఒక నెసెసరీ ఈవిల్ ప్రొడ్యూసింగ్ సొసైటీ అని చెప్పి బొంబాయిలో రెడ్ లైట్ ఏరియాగా కొన్ని ఏరియాలలో రికగ్నైజ్ చేశారో అలాగే, మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఏ పట్టణంలో ఉన్నా కొన్ని రెడ్‌లైట్ ఏరియాస్‌గా రికగ్నైజు చేసేటటువంటి ఆలోచన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ? ఇంతవరకు సుమారుగా 57 దాడులు జరిగాయి అంటున్నారు. వీటిలో ప్రభుత్వ పోలీసు డిపార్టుమెంటు యొక్క కొల్యూషన్‌తో నడిచే కేసెస్ ఏమైనా బయటపడ్డాయా ?

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, లీగలైజ్ చేయడానికి మన సంప్రదాయం, సంస్కృతి ఒప్పదు. అందుకని దాని ఆలోచన మాత్రం లేదు. గౌరవ సభ్యులు చెప్పినట్టుగా బొంబాయి అలాంటి ఏరియాస్‌లో రెడ్ లైట్ ఏరియాస్‌లో ఉన్నది ప్రాస్టిట్యూషన్ కాదు అధ్యక్షా. అక్కడ ఇచ్చినటువంటి లైసెన్సు సిస్టమ్ అది కాదు అధ్యక్షా. అది డాన్సింగ్ గరల్స్ కోసం ఇచ్చిన పద్ధతిలో ఉంది కాని ప్రాస్టిట్యూషన్‌కు మాత్రం కాదు. పోలీసు డిపార్టుమెంటు వారు కొల్యూషన్ అయిన విషయం 1,2 విషయాల్లో జరిగింది. వారిని శిక్షించడం కూడా జరిగింది. గుంటూరులో జరిగింది., అక్కడి కానిస్టేబుల్‌ను పట్టుకోవడం జరిగింది. హైవేస్‌లో లారీస్‌లో వచ్చిన వారిని ఎంకరేజ్ చేసిన విషయంలో అతన్ని సస్పెండు కూడా చేయడం జరిగింది. (సత్తెనపల్లి పట్టణంలో)

జరిగింది. అందులో మొదటి సందర్భంలో 63 మందిని అరెస్టు చేయడం, రెండవది హైదరాబాదు పట్నంలో 131 మందిని అరెస్టుచేయడం జరిగింది. విజయవాడలో ఇద్దరు స్త్రీలను రిగరస్ ఇంప్రిజన్‌మెంటుకు పంపడం జరిగింది, అలాగే ఒక పురుషుడు. నలుగురు స్త్రీలను విడుదల చేయడం జరిగింది. 62 మంది స్త్రీలు, ఒక పురుషుడు పై విచారణ కొనసాగుతున్నది. హైదరాబాదు పట్టణంలో జరిగిన దాడుల్లో 45 మందిని శిక్షించడం జరిగింది. ఒక వ్యక్తిని విడుదల చేయడం జరిగింది. మిగతా వారిపై విచారణ కొనసాగుతున్నది.

శ్రీ జి. నారాయణప్ప :— వ్యభిచార గృహాలలో దాడిచేసిన వారిని, అక్కడ అరెస్టు చేసిన వారికి తరువాత శిక్షపడినవారికి వృత్తి నుంచి మరల్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు, పునరావాసం కల్పిస్తుందా అది కాకుండా ఇంకో ప్రశ్న, నేషనల్ హైవేస్‌లలో, యాత్రా కేంద్రాలలో వ్యభిచార వృత్తి అనేక రకాలుగా జరుగుతోంది, వాటిని నివారించడానికి ఏమైనా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకరు :— మీరు అడిగేదేమో లీగలైజ్ చేయడానికి అని......

శ్రీ జి. నారాయణప్ప :— లీగలైజ్ చేయడానికి నేను అడగటం లేదు. లీగలైజ్ చేయడానికి ప్రభుత్వం అనుకుంటే.....

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, లీగలైజ్ చేసే ప్రతిపాదన ఏమీ లేదు. అరెస్టు అయినవారిని కూడా విచారణ జరపడానికి అది అయిపోయిన తరువాత వీరందరిని రెస్క్యూ హోంకు పంపడం జరుగుతుంది. ఇలాంటి దానికి పాల్పడకుండా వారికి పునరావాసం కల్పించడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నాము

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం :— అధ్యక్షా, ఇది ఒక నెస్సెసరీ ఈవిల్ ప్రొడ్యూసింగ్ సొసైటీ అని చెప్పి బొంబాయిలో రెడ్ లైట్ ఏరియాగా కొన్ని ఏరియాలలో రికగ్నైయిజ్ చేశారో అలాగే, మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఏ పట్టణంలో ఉన్నా కొన్ని రెడ్‌లైట్ ఏరియాస్‌గా రికగ్నైజు చేసేటటువంటి ఆలోచన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ? ఇంతవరకు సుమారుగా 57 దాడులు జరిగాయి అంటున్నారు. వీటిలో ప్రభుత్వ పోలీసు డిపార్టుమెంటు యొక్క కొల్యూషన్‌తో నడిచే కేసెస్ ఏమైనా బయటపడ్డాయా ?

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, లీగలైజ్ చేయడానికి మన సంప్రదాయం, సంస్కృతి ఒప్పదు. అందుకని దాని ఆలోచన మాత్రం లేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బొంబాయి అలాంటి ఏరియాస్‌లో రెడ్ లైట్ ఏరియాస్‌లో ఉన్నది ప్రాస్టిట్యూషన్ కాదు అధ్యక్షా. అక్కడ ఇచ్చినటువంటి లైసెన్సు సిస్టమ్ అది కాదు అధ్యక్షా. అది డాన్సింగ్ గరల్స్ కోసం ఇచ్చిన పద్ధతిలో ఉంది కాని ప్రాస్టిట్యూషన్‌కు మాత్రం కాదు. పోలీసు డిపార్టుమెంటు వారు కొల్యూషన్ అయిన విషయం 1,2 విషయాల్లో జరిగింది. వారిని శిక్షించడం కూడా జరిగింది. గుంటూరులో జరిగింది., అక్కడి కానిస్టేబుల్‌ను పట్టుకోవడం జరిగింది. హైవేస్‌లో లారీస్‌లో వచ్చిన వారిని ఎంకరేజ్ చేసిన విషయంలో అతన్ని సస్పెండు కూడా చేయడం జరిగింది. (సత్తెనపల్లి పట్టణంలో)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, ఈ ప్రాస్టిట్యూషన్‌లో కొంతమంది పట్టుబడ్డారని మంత్రిగారు చెప్పుతున్నారు. కొంతమంది స్త్రీలు తినడానికి తిండి లేక దీనిని చేస్తున్నారు. వారి గురించి ఏమైనా పునరావాసం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? హైదరాబాదు నగరంలో మెహిందీ' అను చోట కావలసిన సదుపాయాలు చేసి వారిని సంరక్షించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారా ? హైదరాబాదు నగరంలో — మెహిందీలో జరిగే ప్రాస్టిట్యూషన్ గురించి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? ఎవరిని అయినా అరెస్టు చేశారా ?

మిష్టర్ స్పీకరు :— అక్కడ జరిగేది సింగింగే కదా? ...

(నవ్వులు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మీకు ఎట్లా తెలుసు ?

మిస్టర్ స్పీకర్ :— మీద్వారానే తెలుస్తుంది. సప్లిమెంటరీస్ వేస్తేనే తెలుస్తుంది ... ...

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా రెస్క్యూహోంస్‌కు పంపడం జరుగుతుంది. వారికి కావలసిన పునరావాసం, ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ మెహిందీకి సంబంధించి కూడా ఫ్రీక్వెంట్‌గా దాడులు జరిపి ఇలాంటి వృత్తిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తాము.

8.50 శ్రీ వి. రాములు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, నేను గత రెండు సంవత్స
ఉదయం రాల కాలంలో మూడు, నాలుగు సార్లు శ్రీకాకుళం వెళ్ళడం జరిగింది. శ్రీకాకుళం టౌన్‌లో బుర్రవాని తోట, న్యూకాలనీ లోని పోష్ లొకాలిటీలో ఒక బిల్డింగ్‌లో ప్రాస్టిట్యూషన్ జరుగుతున్నది. అక్కడ జరుగుతున్నటువంటి వ్యభిచారం గురించి అనేక మంది లోకల్ పీపుల్ యస్.పి కి, పోలీస్‌లకు చెప్పడం జరిగింది. కానిస్టేబుల్స్ స్వయంగా అక్కడకు వెళ్లి తిని, తాగి బజారులో నిలబడి అటు వైపుగా వెళ్ళే వేరే ఆడువారిని సైతం అడగడం జరుగుతోంది. వీరితో అక్కడి రౌడీలు కూడా కలుస్తున్నారు. ఇలాంటి సంఘటనలు అనేకం వున్నాయి. గత రెండు సంవత్సరాలుగా యస్.పి. గారి దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఆ యొక్క యాక్టివిటీస్, బుర్రావానితోటలోని న్యూకాలనీ లోని ఏరియాలో, టౌన్ మధ్యలో జరుగుతున్నాయి. వాటిని అక్కడి నుండి ఎత్తివేయడం లేదు. ఇప్పటికయినా హోం మినిష్టరు గారు ఈ విషయంలో వెంటనే ఆర్డర్సు యిచ్చి ఆపు చేయగలుగుతారా ?

శ్రీ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, స్పెసిఫిక్ గా చెబితే తప్పకుండా అరికట్టడానికి చర్య తీసుకుంటాము.

మిష్టర్ స్పీకర్ :— వారు స్పెసిఫిక్ గానే చెప్పారు. చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. శివప్రసాదరావు :— తప్పక పరిశీలిస్తాను అధ్యక్షా.

శ్రీ ఎచ్. విద్యాసాగర్ రావు :— అధ్యక్షా ఈ యొక్క దురాచారాన్ని కేవలం చట్టాల ద్వారా, అరెస్టు చేయడం ద్వారా, జుర్మానా వేయడం ద్వారా అరికట్టజాలము. ఇది తరతరాలుగా వస్తున్నది. మంత్రిగారు వారిని రిహాబిలిటేట్ చేయడానికి ప్రయత్నిస్తామని అన్నారు. కరీంనగర్ లోని జగిత్యాలలో మంత్రిగారు ఆ వాడంతా తిరిగి వారిని అప్‌లిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేశారని పేపర్లలో వార్తలు వచ్చాయి. మీ ద్వారా నా సజెషన్ ఏమిటంటే మంత్రులందరూ కూడా తమకు దగ్గరలో వున్న వ్యభిచార గృహాలను తప్పక సందర్శించి వారి యొక్క అప్‌లిఫ్టుమెంట్ కొరకు ఒక పథకం తయారు చేస్తే బాగుంటుంది.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల) :— అధ్యక్షా, హోం మంత్రి గారు సందర్శిస్తారో, లేదో, మరెవరు సందర్శిస్తారో, అది వేరే విషయం, ముఖ్యమంత్రి గారిని సందర్శించమంటారా ? నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను చిరాల ఒడరేవులో there is a hotel called "Sip and Dip".

Mr. Speaker :—"Sip and Dip"?

Sri D. K. Samarasimha Reddy:—Yes, "Sip and Dip". There is an allegation that police people and some influential persons of the area have been running clandestinely only for the business, which we have been discussiug and the Government has not been taken any action, and there are many such incidents in that area. What does the Minister propose to do about that, because big bosses of the ruling party are involved. That is the allegation.

Chief Minister (Sri N. T. Rama Rao):—Sir, I am sorry to hear the statement of big bosses of the ruling party. We never encouraged such immoral things. If the Hon'ble Member brings to the notice of the Government, I shall enquire about it, but they should not blame the ruling party, as if it is taking sides like these things, 0-40 a. m. encouraging all the illegal and immoral methods. If they have brought to my notice I shall take care of it and get it enquired.

(Interruptions)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నాకేం అర్థం కావడం లేదు. నేను ఏమన్నా ముఖ్యమంత్రిగారిని అన్నానటండీ గుమ్మడికాయలదొంగ అంటే భుజాలు తడుముకుంటే ఎలా?

Sri N. T Rama Rao:—Sir, he has only accused. . . Don't accuse.

Sri D K. Samarasimha Reddy:—Sir, I am not accusing him. I am saying "Big bosses of the ruling party."

(Interruptions)

Sri T. Seetharam (Amadalavalasa ):—Sir, he has mentioned the Ruling party..

(Interruptions)

(Bell)

Mr. Speaker :—Mr. Samarasimha Reddy, you must listen to me please. Social evils are there since time immemorial. In every successive Government, it was there. Now, only the thing is to see how to curb it. Let us think about it, Why do you name it and unnecessarily say "Ruling party" or "Big Bosses".. all those things ? It will not help the problem.

(Interruptions) (Bell)

That is why, Now that you have particularly said about the partcular place. the Hon'ble Home Minister will look it and take necessary action. What is the use of naming them ?

శ్రీ బద్దంబాల్ రెడ్డి — అధ్యక్షా, XXXసభ్యులు నడుపుతూ వుండవచ్చు. ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :—గౌరవ సభ్యులు XXX నడుపుతున్నది అన్నారు. ఆ మాట ఎక్స్‌పంజ్ చేయండి. అధ్యక్షా.

Mr. Speaker :—I have asked for expunging.

Sri D. K. Samarasimha Reddy :—Sir. I have not accused the Chief Minister and I have not said anything. I said "Bosses in the Ruling Party"..

Mr. Speaker :—Even that reflects on the party.

Sri D. K. Samarasimha Reddy:—Sir, I said about that area which involved for it. Once again I reiterate my allegation. Why does the Chief Minister take everything for himself ?

(Interruptions) (Bell)

Sri N. T. Rama Rao :—Sir, I am very sorry. I am the Leader of the House as well as the President of the party. So, in both the capacities I am stating. He cannot accuse. He cannot accuse in the House.

(Interruptions)

Sri D. K. Samarasimha Reddy :—Sir, I have the right to accuse.

---

XXXexpunged as ordered by the Chair.

Sri N. T. Rama Rao :—We have got the right to deny also.

(Interruptions) (Bell)

Sri D. K. Samarasimha Reddy :—He cannot have any right to deter my right.

(Interruptions) (Bell)

Mr. Speaker :—I am here to decide. You are forgetting my presence. At the same time, Mr. Samarasimha Reddy, please don't address directly to the Treasury Benches You address me.

Sri N. T. Rama Rao :—Hon'ble Speaker Sir, they cannot name my party as Ruling Party.

Mr. Speaker :- Anyway, I will ask for expunging the same.

Sri N. T. Rama Rao :—Thank you, Sir.

Mr. Speaker :—Mr. Samarasimha Reddy, please ask the question.

Sri D. K. Samarasimha Reddy :—Sir, in the presence of the Hon'ble Speaker, the Chief Minister is saying that he has got the right to deter my right. Has he got that ? He may be Chief Minister – it does not matter. He has no right.

Sri N. T. Rama Rao :—Sir, this is again an accusation.

(Interruptions)

Sri D. K. Samarasimha Reddy:—Has he got a right to deter my right? If that is to do with, the Chief Minister.. రేపు ముఖ్యమంత్రి పదవి ఊడిపోయినా XXXపనులు చేస్తాము.

(Interruptions)

Sri N. T. Rama Rao:—Sir, this is nonsense. We protest it. Please expunge those remarks.

(Interruptions) (Bell)

Mr. Sepaker:—I have already said to remove them.

Sri D.K. Samarasimha Reddy:—Sir, I am raising a very fundamental question....

(Interruptions)

Mr. Speaker:—If the House comes in order and passions do not raise, I can answer you, I can give you my ruling and everything

*** Expunged as ordered by the Chair

but for every question at every time, if you are going on accusing and accusing may be what your intentions are - I cannot go into your minds - but let us conduct the House in a better fashion, not accusing anybody every time.

Sri D.K. Samarasimha Reddy:--Sir, we are not accusing the Chief Minister. We never said anything. I am raising a fundamental issue.

Mr. Speaker:–If I am not in a position to answer to the Members, I can only request all the Members to co-operate with me, because all the Members are responsible to maintain the dignity of the House and I will see that I get maximum co-operation in the House from every Member. I can certainly request anybody's help. Now, what is your objection?

Sri D. K. Samarasimha Reddy:—Sir, let me submit, which goes into the root of the matter. We have raised a question during the Question Hour as a supplementary. We never made any accusation against a particular individual. It was a general question of that area, we said. The Hon'ble Chief Minister took it personally. He said something. Then we gave a reply. We do not say anything. Then again the grand quorum come........that is alright....but, has the Chief Minister got a right to say that he has got a right to deter a Legislator from putting a question? He had said it.

(Interruptions) (Bell)

Sir, he had said it. Call for the records. He had said it. You can get the tapes. Out of emotion, if he has said it that is a different matter, but, he has said it.

Mr. Speker:–I will examine it. Now, there is no other subject except that particular question and if it is irrelevant supplementary I will not allow it. I have been telling and requesting all the Hon'ble Members of this House–"let us complete the business of the House". But the Members seem to be not serious about completing the business of the House and they are becoming touchy and levelling allegations and counter-allegations will not serve the purpose.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: — అధ్యక్షా నేను ముఖ్యమంత్రిగారికి వ్యతిరేకంగా ఏమి చెప్పలేదు. దయచేసి నేను చెప్పేది వినండి.

Mr. Speaker:—You are touchy.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: — అధ్యక్షా, అధికారంలో వున్న ప్రభుత్వం గురించి ఏమి మాట్లాడినా టచ్ అనుకుంటే ఎలా? నేను ఏమి అడగాలి? నాకు అర్థం కాలేదు. చెప్పిన దానికల్లా చేతులెత్తి వెళ్లాలా? ఇదంతా ఏమిటి!

శ్రీ సి నర్సిరెడ్డి :—ఇప్పుడు కాంగ్రెసు వారు ఫిష్ ఔట్ ఆఫ్ ది వాటర్ లాగ ఉన్నారు. వారు ఏమి మాట్లాడుతున్నారన్నదీ ఒక్కొక్కసారి వారికే తెలియదు. ఈ దశలో మీరు ఎందుకు ఉలికిపడతారు? కొంచెము శాంతత కావాలి హౌస్‌లో. మనము ఒక మంచి వాతావరణం నెలకొల్పుకోవాలి కాని ఈ విధమైన వాతావరణం మంచిదికాదు. ఈ పరిస్థితులలో మీరు దృష్టిలో ఉంచుకోవలసినది, మీరు అధికారములో ఉన్నారు, వారి అధికారం పోయింది, వారు బాధపడుతున్నారు. తెలిసో తెలియకో ఒక్కోసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మీరు గంభీరముగా ఉండాలి. ఈ సభయొక్క మర్యాదను మనమంతా కాపాడితే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. 9-00 a. m

డాక్టర్ ఎమ్ వి. మైసూరారెడ్డి (కమలాపురం) :—మేము తెలియకుండా ఏమీ మాట్లాడడం లేదు. మేము తెలిసే మాట్లాడుతున్నాము పిచ్చిగా మాట్లాడడం లేదు. మేము మాట్లాడిన దానికి నిలబడే దానికి సిద్ధముగా ఉన్నాము. పొగరుబోతు మాటలు మాట్లాడడం లేదు.

డాక్టర్ కె. వీరయ్య (వేమూరు) :—నరసింహారెడ్డిగారు మాట్లాడినది ఎక్స్‌పంజ్ చేయమని కోరుతున్నాను.

Sri A. Dharma Rao :–He has no business to say like that.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు–I) :—గుంటూరు జిల్లా గుంటూరు, నరసరావుపేట, చిలకలూరిపేట-ఈ మూడు పట్టణాలలో పోలీసులు వారితో కుమ్మక్కయి వ్యభిచార గృహాలను నడుపుతున్న సంగతి వాస్తవమా? అయితే ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పగలుగుతారా?

డాక్టర్ కె. శివప్రసాదరావు :—గౌరవ సభ్యులు చేసిన అభియోగం తప్పని చెప్పి చెపుతున్నాను. ఆ రెండు పట్టణాలలో పోలీసులు భాగస్వామ్యం కాని, ప్రమేయం కాని లేదని మనవి చేస్తున్నాను.

## Financial Assistance to Setwin

24—

*7300-Q.—Sri V. Ranga Rao:—Will the Minister for Small Scale Indnstries and Textiles be pleased to state :

(a) the financial assistance given by the State Government to the Setwin during 1986–87and also other sister organisations in the S ate ; and

(b) the purposes for which the funds are utilised ?

చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరాజు) :—

(ఎ) 1986–87లో ప్రత్యేక ఉపాధికల్పన పథకాల ప్రణాళికా కేటాయింపు క్రింద రాష్ట్రంలో జంటనగరాలలో ఉపాధి అవకాశాల మెరుగుదల, శిక్షణ సంఘానికి 60 లక్షల రూపాయలను ఇతర శిక్షణ ఉపాధి అవకాశాల మెరుగుదల సంఘాలకు (స్టెప్స్) 195.90 లక్షల రూపాయలు సమకూర్చడం జరిగింది. పరిశ్రమల శాఖకు చెందిన ప్రణాళికేతర బడ్జెటు క్రింద సెట్విన్ సంస్థలకు 22.86 లక్షల రూపాయలను కూడా విడుదల చేయడం జరిగింది.

(బి) ప్రణాళికా నిధులను, శిక్షణా కార్యక్రమాలకు విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు మార్జిను మనీ రుణాలను ఇవ్వడానికి ఉపయోగించడం జరుగుతున్నది. ప్రణాళికేతర నిధులను, పరిశ్రమల శాఖ కమీషనరు నుండి సెట్విన్‌కు (జంటనగరాలలో ఉపాధి అవకాశాల మెరుగుదల శిక్షణ సంఘం) బదలీ అయిన ఉపాధికల్పనా పథకాలను నిర్వహించేందుకు ఉపయోగించడం జరుగుతున్నది

శ్రీ టి. సీతారామ్: — జంటనగరాలలో ఉన్న ఈ సెట్విన్ సంస్థ మాదిరిగానే ఉపాధి శిక్షణ క్రింద అనెంప్లాయిడ్‌గా ఉన్న కుర్రవాళ్ళకి ఎట్లాగ సదుపాయాలు కల్పిస్తున్నారో అలాగే జిల్లాలలో కూడా కల్పిస్తున్నారా? లేకపోతే ఎన్ని జిల్లాలలో ఇటువంటి సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది? లేకపోతే ట్విన్‌సిటీస్ లాగ జిల్లాలలో ఈ సెట్విన్ సంస్థలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? వీటికి ఎంత డబ్బు కేటాయించారు?

శ్రీ కె. రామచంద్రరాజు :—24 జిల్లాలలో ఈ 'స్టెప్స్' అంటే వివిధ రకాల పేర్లతో ఏర్పాటు చేయడం జరిగింది. వీటికి రూ. 195.90 లక్షలు సమకూర్చడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :— 24 జిల్లాలలో వారు నడుపుతున్నామని అంటున్నారు. నాకు తెలిసినంతవరకు ఒక్క హైదరాబాదు సిటీలో తప్ప మిగతా చోట్ల ఎక్కడా కూడా సెట్విన్ సంస్థలు అనేవి ఉన్నాయన్న విషయం కూడా వినపడడంలేదు. కాబట్టి, ఇప్పటికైనా కేవలం హైదరాబాదులోనే కాకుండా రాష్ట్ర వ్యాపితంగా ఈ సంస్థలను ఏర్పాటు చేస్తారా? వీటిలో మీరు ఏ రకమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టారు? ఏ రకమైన ఉపాధి కల్పన చేస్తారో దయచేసి వివరిస్తారా? ఎంత ఖర్చు చేస్తున్నారు?

శ్రీ కె. రామచంద్రరాజు :—సెట్విన్ సంస్థ మాత్రం హైదరాబాదు సిటీలో ఉంది. ఈ 'స్టెప్స్' అనేటటువంటివి వివిధ పేర్లతో 24 జిలాలలో అమలు చేయడం జరుగుతూ ఉంది. ఓంకార్‌గారు అడిగిన దానికి జిల్లాలవారీగా కేటాయించినది చెపుతాను.

| | | రూపాయలు లక్షలలో |
|---|---|---|
| విశాఖపట్టణం జిల్లా | .. | 9.38 |
| కృష్ణా జిల్లా | .. | 9.83 |

| | | రూపాయలు లక్షలలో |
|---|---|---|
| వరంగల్లు జిల్లా | .. | 9.88 |
| చిత్తూరు జిల్లా | .. | 9.88 |
| కర్నూలు జిల్లా | .. | 9.88 |
| శ్రీకాకుళం జిల్లా | .. | 8.80 |
| విజయనగరం జిల్లా | .. | 8.80 |
| తూర్పుగోదావరి జిల్లా | .. | 8.80 |
| పశ్చిమగోదావరి జిల్లా | .. | 8.80 |
| గుంటూరు జిల్లా | .. | 8.80 |
| ప్రకాశం జిల్లా | .. | 8.80 |
| నెల్లూరు జిల్లా | .. | 8.80 |
| కడప జిల్లా | .. | 8.80 |
| అనంతపూర్ జిల్లా | .. | 8.80 |
| మహబూబ్‌నగర్ జిల్లా | .. | 8.80 |
| రంగారెడ్డి జిల్లా | .. | 8.80 |
| నల్లగొండ జిల్లా | .. | 8.80 |
| ఖమ్మం జిల్లా | .. | 8.80 |
| కరీంనగర్ జిల్లా | .. | 8.80 |
| నిజామాబాదు జిల్లా | .. | 8.80 |
| ఆదిలాబాదు జిల్లా | .. | 8.20 |
| మెదక్ జిల్లా | .. | 8.80 |

ఇలా ఖర్చు పెట్టడం జరుగుతోంది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— ఈ జంటనగరాలలో బస్సులకు సెట్విన్‌కు ఎంత డబ్బు ఇవ్వడం జరిగింది? ఇప్పుడు ఆ బస్సులు ఏ విధంగా పని చేస్తున్నాయి? ఎన్ని పనిచేస్తున్నాయి?

శ్రీ కె. రామచంద్రరాజు :—జంటనగరాలలో సెట్విన్ బస్సులు పెద్దవి సుమారు 50 బస్సులు ఆర్.టి.సి. వారికి హాండోవర్ చేయడం జరిగింది. చిన్న బస్సులు ఎంటర్‌ప్రెనియర్స్ నడుపుకుంటున్నారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— ఎన్ని నడుపుతున్నారు? ఏ విధంగా నడుస్తున్నాయి? ఎన్ని సరెండర్ చేశారు?

శ్రీ కె. రామచంద్రరాజు :— సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ క్రింద

ఇచ్చారు. ఈ బస్సులు నష్టముతో నడుస్తున్నాయనే ఉద్దేశం తోటి కొన్ని బస్సులను ఆర్.టి.సి.కి హాండోవర్ చేశారు.

శ్రీ కె. విద్యాధరరావు :— ఈ సెట్విన్ ప్రోగ్రామ్ క్రింద 'ఓన్‌యువర్ రిజా" స్కీముకు ఫండ్స్ కేటాయించిన మాట వాస్తవమేనా ? ఆ విధంగా ఎంత కేటాయించారు?

శ్రీ కె. రామచంద్రరాజు:— ఈ రిజా స్కీమ్ క్రింద సాంక్షన్ చేసిన మాట రైటే కాని ఏజిల్లాకు ఎంత అన్న వివరాలు నా దగ్గర లేవు.

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజెరి) :— ఈ సెట్విన్ సంస్థల కార్యాలయాలు జిల్లా కేంద్రాలలో లేనందువల్ల ఈ సెట్విన్ సంస్థలు రాష్ట్రములో పని చేస్తున్నాయా అన్న అనుమానం వస్తోంది. అందువల్ల సెట్విన్ సంస్థలు కార్యాలయాలను జిల్లా కేంద్రాలలోనే ఏర్పాటు చేయాలన్న నిబంధన ప్రభుత్వం పెడుతుందా? ఈ సెట్విన్ సంస్థలకు ఇచ్చే ఆర్థిక సహాయంలో కేంద్ర సహాయం వాటా ఎంత ?

శ్రీ కె. రామచంద్రరాజు :— సెట్విన్ సంస్థలు జిల్లాలలో లేవు. హైదరాబాదు సికిందరాబాదు జంట నగరాలలోనే ఉంది. ఈ 'స్టెప్స్' అనేటటువంటివి వివిధ రకాల పేర్లతో జిల్లాలలో ఉన్నాయి. జిల్లా కేంద్రాలలో పని చేస్తున్నాయి.

డా. జి.కుతూహలమ్మ :— కేంద్ర ప్రభుత్వ సహాయం ఏదైనా ఉందా?

శ్రీ కె.రామచంద్రరాజు :— లేదు.

10 a.m. శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :— ఈ 1986-87వ సంవత్సరంలో ఈ సెట్విన్ సంస్థ ద్వారా హైదరాబాదు నగరంలో ఎంత మందికి ఉపాధి కల్పించారు? ఎందరికి ట్రెయినింగ్ ఇచ్చారు ?

శ్రీ కె. రామచంద్రరాజు :— హైదరాబాదులో నాలుగు ట్రయినింగ్ సెంటర్స్ ద్వారా 2,500 మందికి ట్రెయినింగ్ ఇవ్వడమైనది. 32 ప్రొడక్షన్ సెంటర్స్‌లో 8,000 మందికి ఉపాధి కల్పించడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట) :— మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారి కాలంలో ఈ పథకానికి సంబంధించిన జి.వో. వచ్చింది. పాత నగరానికే దీనిని అప్పుడు పరిమితం చేశారు. సిటీ ఎం.ఎల్.ఎ. లతో ఎడ్వయిజరీ బోర్డు ఉండేది. దానిని ఎబాలిష్ చేశారా ? ఎందుకంటే మాకు ఇప్పుడు దాని నుండి ఏమీ ఉత్తరాలు రావటం లేదు.

శ్రీ కె. రామచంద్రరాజు :— 1979లో ప్రారంభించినప్పుడు జంట నగరాలకు ఇచ్చారు. జి.వో. గురించి వివరాలు నా వద్ద లేవు. తెలుసుకొని వారికి చెబుతాను. ఎడ్వయిజరీ బోర్డు గురించి కూడా తెలుసుకొని చెబుతాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— సభకు చెప్పాలి. తగిన సమాచారం లేకపోతే క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :—సమాచారం సభలో పెడతారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—అప్పుడు చిన్న బస్సులను నడిపేవారు. వాటి సంఖ్య ఎంత? ఇప్పుడెన్ని ఉన్నాయి? ఎన్ని చెడిపోయాయి? మీరాలం ట్యాంకులో చెడిపోయిన బస్సులున్న సంగతి తెలుసా? నిరుద్యోగ సమస్య తీర్చడానికి చెడిపోయిన బస్సులను బయటకు తీసి బాగుచేయించి పాత పట్టణంలోని అరుకు రోడ్లలో నడిపే నిర్ణయం తీసుకొంటారా? ఆ ట్యాంకులో లేకుండా బయటకు తీసే హామీ అయినా ఇవ్వండి. నీరు పొల్యూట్ అవుతుంది.

మిస్టర్ స్పీకర్ :—క్రొత్త బస్సులు పెట్టుకోవాలి ప్రస్తుతం ఈ ప్రశ్న పెట్వేన్ సంస్థ నిధులకు సంబంధించినది. దీనితో సంబంధం లేదు. తరువాత ప్రశ్నకు వెడుతున్నాను.

## Development of Tourist Centres

26—

*6386-Q.—Sarvasri Ch. Jayaram Babu (Guntur II), G.S.S. Shivaji (Sompet), K. Yerrannaidu (Harischandrapuram), G.A. Surayanarayana (Srikakulam), V. Kesanna (Gorantla) and G. Narayanappa :—Will the Minister for Backward Class Welfare and Tourism be pleased to state :

(a) whether Government have taken any steps so far for the development of Tourist Centres in State; and

(b) if so, the places at which such activities were taken up and the details thereof?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ (పర్యటనశాఖ మంత్రి):—(ఎ) తీసుకున్నదండి.

(బి) వివరణ శాసన సభా సమక్షంలో ఉంచడమయింది.

రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది ఉస్మాన్‌సాగర్, నాగార్జునసాగర్, వరంగల్లు, రామప్ప, పాకాల, భద్రాచలం, ధర్మపురి, శ్రీశైలం, మహానంది, అహోబిలం, లేపాక్షి, మైపాడు, సూపిల్లిపాలెం, ఎత్తిపోతల, సింహాచలం అరకు, తిరుపతి, హార్స్లీ కొండలు, మంత్రాలయం వంటి కేంద్రాలను సందర్శించే పర్యాటకుల సౌకర్యార్థం పర్యాటక విశ్రాంతి గృహాలను నిర్మించడం జరిగింది. కాకినాడ, కందిమల్లాయపల్లి, కైలాసనాథకోనల వద్ద పర్యాటకుల విశ్రాంతి గృహాలు నిర్మాణంలో వున్నాయి. పర్యాటకులు సముద్ర స్నానానంతరం మంచి నీటితో స్నానం చేసి దుస్తులు మార్చుకోడానికి వీలుగా మంగినపూడి ఓడరేవు, సూపిల్లిపాలెం వద్ద బట్టలు మార్చుకునే గదులను కూడా నిర్మించారు.

షామీర్‌పేట వద్ద గల జవహర్ సరస్సుకు కాటేజీలు, రెస్టారెంట్లు మున్నగు వాటిని నిర్మించి పర్యాటక సముదాయంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద ఒక జాతీయ వారసత్వ ప్రాజెక్టుగా గోల్కొండకోటను, కులీకుతుబ్ షా సమాధులను, అభివృద్ధి పరచాలని ప్రతిపాదించడమయింది. ఇందుకోసం, గోల్కొండ కోట వద్ద సౌండ్ అండ్ లైట్, లిమేరి ప్రదర్శన, కుతుబ్ షా సమాధుల ఆవరణలో సుందరమైన హరిత ఉద్యానవనాలు పెంచడం, కొత్తకోటలో కాటేజీలు, క్యాంటిన్‌లు, పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, వినోద యాత్ర స్థలాలు రూపొందించడం జరుగుతుంది. పర్యాటకుల సౌకర్యార్థం గోల్కొండ కోట, కుతుబ్‌షాహి సమాధుల వద్ద క్యాంటీన్లను ప్రారంభించారు. "డిన్నర్ విత్ ఫౌండర్ ఆఫ్ హైదరాబాదు" అనే పాత కాలపు వంటలను కుతుబ్ షాహి సమాధుల వద్ద మళ్ళీ వాడకంలోకి తెచ్చారు. దీన్ని 30–11–1986 తేదీన కేంద్ర పర్యటన శాఖ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద నాగార్జున సాగర్‌ను ప్రపంచ బౌద్ధ కేంద్రంగాను, జాతీయ వారసత్వ ప్రాజెక్టుగా అభివృద్ధిచేయాలని ప్రతిపాదించడమయింది. ఇక్కడ జింకల పార్కు, అడవుల పెంపకం, ఎత్తైన స్థూపాన్ని; నౌకా విహారం జల క్రీడలు, నీటి ఆటలు, అదనపు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

విజయవాడ, సీతానగరం వద్ద ఒక మోటలును ప్రారంభించారు. విజయవాడ సమీపంలోని భవానీపురం ద్వీపాన్ని ఆటలు, వినోద సముదాయంగా అభివృద్ధి పరుస్తున్నారు. విశాఖపట్టణం, భీమునిపట్టణం సముద్రతీరం రోడ్డుపైన గల రిషికొండ వద్ద కాటేజీలు, గదులు, రెస్టారెంట్లు, ఈత కొలనులు మున్నగు వాటిని నిర్మించి దాన్ని బీచ్ రిసార్ట్ కాంప్లెక్సుగా అభివృద్ధిపరచాలని ప్రతిపాదించడమయింది. నానాటికి పెరుగుతున్న పర్యాటకులకు వసతి కల్పించడానికి వీలుగా రామప్ప వద్ద కాటేజీలు, రెస్టారెంట్లు, పాకాల వద్ద మరి కొన్ని గదులను ఏర్పాటు చేయడమవుతోంది. నాగార్జునసాగరు కుడిగట్టున, తిరుపతి వద్ద యాత్రీనివాస్ నిర్మాణాన్ని అతి త్వరలో చేపడతారు. హైదరాబాదులో కూడా ఒక యాత్రీ నివాస్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది. ఇందుకుగాను రూ. 26,29 లక్షల అంచనా వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. పులికాట్ సరస్సు వద్ద కాటేజీలు నిర్మించే పథకం కూడా పరిశీలనలో వుంది. హిందూపురం (లేపాక్షి) జహీరాబాదు, సూర్యాపేట, పెనుకొండల వద్ద మోటలు సముదాయాన్ని చేపట్టడం జరుగుతుంది. మహబూబ్‌నగరులోని పిల్లలమర్రి, అనంతపురం జిల్లా తిమ్మమ్మ మర్రి మాను వద్ద పర్యాటక సౌకర్యాలు కల్పిస్తున్నారు. హుస్సేన్‌సాగరు, విజయవాడల వద్ద నౌకా యాత్రలు, జలక్రీడలు మొదలైన సౌకర్యాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఇలాంటి సౌకర్యాలను జలాశయాలు వున్న విశాఖపట్టణం, తదితర నగరాల, పట్టణాలలో కూడా ప్రవేశపెట్టాలని ఉద్దేశాలు వున్నాయి. జిల్లాలో ఎంపిక చేసిన విజ్ఞానయాత్రా కేంద్రాలను అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన కూడా వుంది.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— అధ్యక్షా, ఈ కార్పొరేషన్ చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రభుత్వం నోట్ ఇచ్చింది. కానీ కాగితాల మీదే కాకుండా కార్యక్రమాలు అమలులోకి రావడానికి ప్రభుత్వం ఏ కేంద్రానికి ఎంత మొత్తం ఎలాట్ చేసింది? అభివృద్ధి చేస్తున్న పథకాలను గురించి తెలుపలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కర్ణాటక నుంచి కూడా వస్తారు. దానిని డెవలప్ చేయాలి తద్వారా రాష్ట్రానికి ఎక్కువ రెవెన్యూ వస్తుంది రాష్ట్రప్రభుత్వానికి ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న యాత్రికుల ద్వారా వచ్చే ఆదాయం ఎంత? కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా టూరిజం డెవలప్‌మెంట్ కోసం ఎంత ఇవ్వడానికి కేటాయింపు జరిగింది?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :— తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ డెవలప్‌మెంట్ కోసం చాలా చర్యలు తీసుకోబడి, సంస్థ అభివృద్ధి చెందినది. చాలా చోట్ల టూరిస్టు సెంటర్స్‌ని అభివృద్ధి పరచడం జరిగింది. 6వ పంచవర్ష ప్రణాళికలో రూ. 12.72 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం రూ 2.86 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం రూ. 3.53 కోట్ల కేటాయింపు జరిగింది. నాగార్జునసాగర్ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— కేంద్రం నుంచి నిధులు వచ్చాయా?

డా. అల్లాడి పి. రాజకుమార్ :— కేంద్రం నిధులు కేటాయించినది. గోల్కొండలో లైట్ ఎండ్ సౌండ్ మ్యూజిక్ క్రింద రూ 25 లక్షలు కేంద్రం కేటాయించింది. ఆ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లోగా పూర్తి కాగలదు.

శ్రీ జి. శ్యామసుందర శివాజీ :— శ్రీకాకుళం జిల్లాలో బౌద్ధస్తూపాలకు విదేశాలనుంచి యాత్రికులు వస్తారనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? గతంలో ఉన్న టూరిజం శాఖ మంత్రి ప్రతిభా భారతి గారు శ్రీకాకుళంకు సంబంధించి త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని చెప్పారు ఆ విషయంలో సమాధానం చెబుతారా?

డా. అల్లాడి పి. రాజకుమార్ :— శ్రీకాకుళం జిల్లాలో అమలు కావడం లేదన్నారు. ఆ ప్రశ్నే లేదు. అక్కడ కూడా అవసరమయితే కేంద్రం పెట్టడం జరుగుతుంది. పరిశీలనలో ఉంది.

శ్రీ జి. నారాయణప్ప :— అనంతపూర్‌లో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

డా. అల్లాడి పి. రాజకుమార్ :— అనంతపూర్‌లో హిందుపూర్, పెనుగొండలలో చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :— మంత్రిగారు చెబుతూ రూ. 2.81 కోట్లు, 1.5 కోట్లు ఈ టూరిజమ్ డెవలప్‌మెంటు కోసం కేటాయించామని అన్నారు. ఎవరిచేతులలోనుంచి పోతున్నదో తెలియదు. 9–20 a.m.

అభివృద్ధి మాత్రం సున్న. ఆంధ్రప్రదేశ్ కి వచ్చే యాత్రికులను ప్రైవేటు హోటల్సు వారు దోచుకోకుండా టూరిజమ్ డెవలప్ మెంటు కార్పొరేషన్ ద్వారా హోటల్సు కట్టించి మార్జినల్ ప్రైస్ తో బోర్డింగు, లాడ్జింగ్ యిచ్చే ప్రతిపాదన ఉందా ?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :—యాత్రిక్ నివాస కేంద్రాలు యేర్పాటు చేయడం జరుగుతోంది. హైదరాబాదు–సికిందరాబాదులోనే హోటల్సు క్లబు దగ్గర 25 29 లక్షలతో డెవలప్ చేసే యాత్రిక కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం పది లక్షలు మంజూరు చేసింది. పని ప్రారంభించడము జరిగింది.

శ్రీ బి జనార్థన్ :—అదిలాబాదు జిల్లాలోని కుంటాల జలపాతం దగ్గర యాత్రిక కేంద్రాన్ని ఏర్పాటుచేసే ఆలోచన ఉందా ? ఎంత డబ్బు కేటాయించారు.

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :—ప్రస్తుతం అటువంటిది ఏమీ పరిశీలనలో లేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— అతి సుందరమైన గోదావరి ప్రాంతాల్లో టూరిజమ్ డెవలప్ మెంటు గురించి మంత్రిగారు ఏమీచెప్పలేదు. ధవళేశ్వరం దగ్గర పిచుకల లంక ప్రాంతంలో యాత్రిక కేంద్రంగా నిర్మించే ప్రతిపాదన ఉందా ? లేకపోతే పరిశీలన చేస్తారా ? నాగార్జునసాగర్ శ్రీశైలం మధ్య నడుస్తున్న బోటు సరిగా నడవడం లేదు. ఫిలిమ్ డెవలప్ మెంటుకు వీలుగా గోదావరి నదిలో బోటు నడపడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :– గౌరవసభ్యులు చెప్పిన పిచుకల లంక ప్రాంతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. నిర్ణయం తీసుకొని అక్కడ టూరిస్టు సెంటర్ గా డెవలప్ చేస్తాం. నాగార్జునసాగర్ శ్రీశైలం మధ్య లాంచి నీటిలెవల్ ను బట్టి నడవడం జరుగుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—లాంచి నడుపుటలో నష్టం వస్తున్నది అంటున్నారు. అట్లా నడుపుటవల్ల ఫిల్మ్ డెవలప్ మెంటుకు ఎక్కువ అవకాశం ఉంది, అందువల్ల గోదావరి నదిలో కూడ బోటు నడపడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :— అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు.

శ్రీ బి. సీతారాం :—శ్రీకాకుళం జిల్లాలోని బారువా పర్యాటక కేంద్రాన్ని త్వరగా పూర్తిచేసే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :—బారువా పర్యాటక కేంద్రానికి 80 సెంట్ల భూమిని ప్రభుత్వం తీసుకోనడం జరిగింది. ఆర్థిక పరిస్థితిని బట్టి టేకప్ చేస్తాం.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :—టూరిజం డెవలప్ మెంటు కార్పొరేషన్ దగ్గర ఎన్ని కార్లు ఉన్నాయి. వాటికి కిలో మీటరుకు ఎంత ఛార్జి

చేస్తున్నారు. రెండు రెట్లు మూడు రెట్లు కలెక్టు చేస్తున్నారని అంటున్నారు. ఈ కార్లు నెలకు ఎంత దూరం తిరుగుతున్నాయి. ఆదాయం ఎంత వస్తోంది.

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :—ప్రత్యేకప్రశ్న వేయాలి.

శ్రీ జి. మల్లేష్ (అఫ్ఘాబాద్) :—వరంగల్ పట్టణంలోని వెయ్యి స్థంభాల మంటపం శిథిలావస్థలో ఉంది అన్న మాట నిజమా? దానిని బాగుచేసే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా?

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :—వెయ్యి స్థంబాల మంటపం రెనోవేషనుకు ఈ సంవత్సరం 20 లక్షలు కేటాయించాము. పని చురుకుగా జరుగుతోంది. పిక్‌నిక్ కేంద్రానికి వీలుగా కాటేజెస్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తాము.

American Help for Development of Mineral Industry

27—

*5663-Q.—Sri G Nagi Reddy (Dharmavaram) :—Will the Minister for Law and Mines be pleased to state :

(a) whether the Government have sought technical assistance from America for the development of mineral wealth; and

(b) if so, the details thereof ?

న్యాయ, గనుల శాఖ మంత్రి (శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్) :—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. శ్రీరాములు :— అమెరికానుంచి సాంకేతిక సహకారం కోరడం లేదు అన్నారు. 50 రూపాయలు 100 రూపాయలు టాక్సు కట్టి కొన్ని ఖనిజాలు బిల్డింగు మెటీరియల్ పేరుమీద వరంగల్ జిల్లానుంచి జైటకు ఎక్సుపోర్టు అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :—వరంగల్ జిల్లానుంచి బ్లాకు గ్రానైటు ఎక్సుపోర్టు అవుతోంది అని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. బిల్డింగ్ మెటీరియల్ పేరుమీద ఎక్సుపోర్టు అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. నిర్దిష్టమైన సమాచారం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే పరిశీలిస్తాం.

శ్రీ వి. శ్రీరాములు :—ప్రభుత్వ దృష్టికి వచ్చింది చర్య తీసుకొన్నారు. వారి లైసెన్సు సస్పెండు చేశారు. వెరిఫై చేయండి.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—నదినుంచి తీసుకుపోయే ఇసుకపైన ఇటుకలు తయారుచేసే మానుఫ్యాక్టర్సు పైన మైనింగుగా ట్రీట్ చేసి పన్ను వేయడం జరుగుతోంది. ఇటువంటి చిన్నవాటిని మైనింగు పన్ను నుంచి మినహాయిస్తారా?

శ్రీ హెచ్. బి. నర్సాగౌడ్ :—ఈ టాక్స్ రేట్లను ఈ మధ్యనే రివైజ్ చేయడం జరిగింది. ఇతర రాష్ట్రములతో పోలిస్తే మన టాక్సు చాల తక్కువగా ఉంది. ప్రభుత్వానికి ఆదాయం రావలనే ఉద్దేశంతో ఈ మధ్యనే కొన్ని మార్పులు చేశాము. దానికి ఈ మధ్యనే పన్నును ప్రవేశపెట్టాము.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి :—ఇటుకలు తయారుచేసే మట్టిపైన కూడా పన్ను వేస్తున్నారా లేదా అనేది చెప్పాలి.

శ్రీ హెచ్. బి. నర్సాగౌడ్ :—పన్ను వేశామని ఒప్పుకొంటున్నాను దానికి పెంచామని చెబుతున్నాను.

## Power House at Balimela Project

28—

*6581-Q.-Sri K. Nageswara Rao (Kothagudem) :— Will the Minister for Power be pleased to state:

(a) whether there is any proposal to construct a Power House at Balimela Project in Orissa State ;

(b) whether the land and material required for the said Power House has already been acquired; and

(c) if so, the amount paid by the Board for the said material ?

విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ ఎన్. రాజిరెడ్డి) : — (ఎ) అవునండి.

(బి) పవర్ హౌజ్‌కు కావలసిన భూమిని 25–6–1982 తేదీన సేకరించడమయింది. ఆర్డరు చేసిన పరికరాలలో చాలభాగం ప్రాజెక్టు స్థలం వద్ద అందుకోవడం జరిగింది.

(సి) రూ. 1578.28 లక్షల మొత్తం చెల్లించడమయింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :—ఈ మధ్య మేము బలిమెల ప్రాజెక్టును చూసివచ్చాము, అక్కడఉన్న ప్రజలు విద్యుత్ ఉత్పాదనా కేంద్రాన్ని కట్టడానికి ఒప్పుకోవడంలేదని తెలిసింది. 1982లో స్థలం సేకరించామని అన్నారు. 15 కోట్ల ఖరీదు చేసే మెషినరి తీసుకువచ్చాము అన్నారు. 1982 నుంచి 1987 వరకు ఆ మెషినరీవల్ల ఎలక్ట్రిసిటి బోర్డుకు ఎంత నష్టంవచ్చింది.

శ్రీ ఎన్. రాజిరెడ్డి :—ఒరిస్సా గవర్నమెంటు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు 1967 సెప్టెంబరు ఎగ్రిమెంటు అయినది. ప్లానింగ్ కమీషన్ దీనికి 1977లో క్లియరెన్సు యిచ్చింది. ఒరిస్సా గవర్నమెంటు తాత్సారంవల్ల భూమిని సేకరించటం ఆలస్యము అయినది. 1979లో ఏరియాను ఫిక్సుచేయడం జరిగింది. 1981లో భూమిని మనకు హ్యాండ్‌ఓవర్ చేశారు. కంట్రాక్టర్సు 1984లో పని ప్రారంభిస్తే అక్కడ లోకల్ అథారిటీసు పనిని నిలుపుచేశారు.

9-30 a.m. అయితే ఎక్స్‌ప్లోజివ్స్‌ను స్టోర్ చేయటానికి, ఆపరేట్ చేయటానికి కలెక్టరు పర్మిషన్ ఇవ్వలేదు. ఆయనకు వ్రాసినప్పుడు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్

ఇవ్వటానికి నిరాకరించారు. కోరాపుట్ కలెక్టరు అబ్జెక్షన్ తెలుపుతూ పని ఆపుచేశారు. మన ముఖ్యమంత్రి ఒరిస్సా ముఖ్యమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, మనచీఫ్ సెక్రటరికి ఒరిస్సా చీఫ్ సెక్రటరికి లెటర్స్ వ్రాయడం జరిగింది. అయినా ఇప్పటివరకూ వారి నుండి సమాధానం రాలేదు. రిమైండర్స్ కూడా ఇవ్వడం జరిగింది. పని మొదలు పెడతామంటే లోకల్‌గా వున్న ప్రజలు, ఉద్యోగులు మనకు సహకారం ఇవ్వకుండా పని ఆపుతున్నారు. కోరాపుట్ కలెక్టరుకు, పోలీసు సూపరెంటెండెంట్‌కు చెప్పినా వారు ఈ విషయం ముఖ్యమంత్రుల లెవెల్‌లో పరిష్కరించుకోవాలి తప్ప మేమేమీ చేయలేము అని సహాయనిరాకరణ చేస్తున్నారు. ఈ నెల 7, 8 తేదీలలో ఒక మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది కాని దానికి హాజరు కావడానికి వీలు లేదని ఆ రాష్ట్రి అధికారులు వ్రాయడం జరిగింది. తిరిగి మరో తేది నిర్ణయించి చర్చలు జరుపుతాము. అప్పుడు ఒక ఒప్పందం కుదురుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—Qn. No. 29 was postponed.

Irregularities in Sri Venkateswara Univeesity

30—

*6909 Q–Savasri N. Raghava Reddy (Nakrekal), A.Chittaranjan (Achanta), J. Venkaiah (Allur) and B. Venkateswara Rao (Madhira):– Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that several irregularities were committed in awarding Ph. D. degrees by Sri Venkateswara University, contrary to the provisions of the Education Act during 1985 ; and

(b) if so, the action taken in the matter?

విద్యా శాఖా మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి) :–(ఎ) 24–3–86 తేదీన పి. హెచ్.డి. థీసీస్ సమర్పించిన స్టాటిస్టిక్సు శాఖ లెక్చరర్ శ్రీ రాజశేఖర రెడ్డిపై గ్రంథ చౌర్యం, కాపీ చేయడం వంటి ఆరోపణలు చేయడం జరిగింది.

(బి) ఈ విషయంలో విచారణ జరిగింది. గైడు, రీసెర్చి స్కాలరు నుండి సంజాయిషీ కోరాలని నిర్ణయించడమయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—కాపి కొడితే సంజాయిషీ కోరడం పనిష్‌మెంటా అధ్యక్షా, అది ఒక చర్య తీసుకోవడమా ? దీనికి బాధ్యులైన వారందరిపై చర్య తీసుకోవలసిలేదా ? వారికి ఇచ్చిన డిగ్రిని రద్దు చేయాలి కదా ?

మిస్టర్ స్పీకర్ :—ఏ చర్యతీసుకోవాలన్నా యూనివర్శిటి తీసుకోవాలి. డిగ్రి రద్దు చేయాలన్నా యూనివర్శిటివారే చేయాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—ప్రాథమిక విచారణలో దోషులు అని తేలింది. గైడ్, రిసెర్చిస్కాలర్, థిసిస్ సబ్‌మిట్ చేసిన వారిపై సమగ్ర విచారణ జరిగిన పిదప దోషులపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకోబడుతుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

30—A

### AIR POLLUTION IN VIZAG

S. N. Q.No. 7958-T:–Sarvasri A. Ramachandra Rao (Pendurthi), K. Yerrannaidu and G.S.S. Sivaji:—Will the Chief Minister be pleased to State :

(a) whether it is a fact that the Public of Visakhapatnam City are facing a lost of difficulties due to the emission of gas from the Hindusthan Zinc Factory and Hindustan Petroleum Refinery ; and

(b) if so, the steps taken to prevent the Pollution ?

అటవీ శాఖ మంత్రి (శ్రీ ముద్దుకృష్ణమనాయుడు) :—(ఎ) విశాఖపట్నం లోని మెసర్సు హిందుస్థాన్ జింక్ ఫ్యాక్టరీ, మెసర్సు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషను పరిశ్రమల నుండి వెలువడే వాయు కాలుష్యం మూలంగా విశాఖ పట్నం ప్రజలు ఏడాదిలో కొద్ది రోజులపాటు మాత్రమే ఇబ్బందులకు గురి అవుతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించు కాలాల్లోను లేదా విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం ఏర్పడిన కాలాల్లోను కొద్ది రోజులు మాత్రమే ఇబ్బందులకు గురి అవుతుంటారు.

(బి) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ మండలి కోర్కె మేరకు ఈ రెండు పరిశ్రమల వారు కాలుష్య నివారణకు అనేక చర్యలు తీసుకున్నారు. ఆ చర్యలు ఏవంటే:—

<u>మెసర్సు హిందుస్థాన్ జింక్ లిమిటెడు :</u>

(1) రూ. 280 లక్షల ఖర్చుతో 70 టన్నుల సామర్థ్యం గల యాసిడ్ ప్లాంటును 1984లో నిర్మించారు.

(2) రూ. 225 లక్షల ఖర్చుతో మెర్క్యూరీ రికవరీ ప్లాంటును (Mercury recovery plant) 1985లో నిర్మించారు.

(3) రూ. 130 లక్షల ఖర్చుతో కాలుష్య శుద్ధి యంత్రాన్ని 1986లో ఏర్పాటు చేశారు.

(4) రూ. 1.6 లక్షల ఖర్చుతో లెడ్ సర్క్యూటు ఎఫ్లూయెంట్ సెటిలింగ్ ట్యాంకును (Settling tank for lead circuite effluent) 1986లో ఏర్పాటు చేశారు.

(5) భూగర్భ జలాలు కాలుష్యానికి గురి అయినందువల్ల మిండి, చుక్కవాని పాలెం గ్రామాలలోని ప్రజలకు మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

ఆ పరిశ్రమ వారు ప్రతిపాదించిన తదుపరి చర్యలు ఏవంటే :—

(1) యాసిడ్ ప్లాంటుకు సంబంధించిన టెయిల్ గ్యాసు స్క్రబ్బర్ (tailgas scrubber) కోసం కొటేషన్లను కోరడమయింది. వాటిని ఖరారు చేసే పని 1987 సెప్టెంబరులో పూర్తి కావచ్చు.

మెసర్సు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషను లిమిటెడు :—

ఈ పరిశ్రమ వారు 1985లో తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచారు.

1. రూ. 5.00 లక్షల ఖర్చుతో పొగ గొట్టం ఎత్తును 100 మీటర్లకు పెంచారు.

2. రూ 85.00 లక్షల ఖర్చుతో ఫ్లేర్ సిస్టమ్‌ను (Flare system) 200 అడుగుల ఎత్తు వుండే విధంగా ఆధునీకరించారు.

3. రూ. 30 లక్షల ఖర్చుతో హై ఎఫిషియన్సీ సైక్లోను (High efficiency cyclones) ఏర్పాటు చేశారు.

4. విశుణ ప్రాజెక్టు కోసం రూ. 1.5 కోట్ల ఖర్చుతో కాలుష్య శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు.

5. రూ. 40.00 లక్షల ఖర్చుతో "సోర్" వాటర్ స్ట్రిప్పర్‌ను (Sour water stripper) ఏర్పాటు చేశారు.

6. రూ. 15.00 లక్షల ఖర్చుతో న్యూట్రలైజేషన్ పిట్లను (Neutralisation pits) ఏర్పాటు చేశారు.

7. రూ. 10.00 లక్షల ఖర్చుతో బ్లోడౌన్ డ్రమ్‌ను (Blow down drum) ఏర్పాటు చేశారు.

రూ. 6 కోట్ల ఖర్చుతో "మినాస్" కు (MINAS) తగివుండే విధంగా మార్పులను చేపట్టాలని కూడా సంకల్పిస్తున్నారు.

వాతావరణ పరిస్థితులలో మార్పులు సంభవించినపుడు వాయు కాలుష్య సమస్య ఏర్పడకుండా చూసేందుకు వీలుగా, అట్టి ఇబ్బందికర కాలాల్లో ఏదో ఒక పరిశ్రమ మాత్రమే పనిచేసేవిధంగా తమ పరిశ్రమలను ఏడాదిలో కొంత కాలం మూసివేసేందుకు లేదా కాలుష్య నివారణకు మరింత ఖచ్చితమైన ప్రమాణాలను పాటించేందుకు ఆయా పరిశ్రమల వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ ప్రమాణాలను అమలు పరచే తీరును గమనిస్తూ వుండడం జరుగుతున్నది.

విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకునేందుకు "కాప్టివ్ పవరు" (captive power) ను ఏర్పాటు చేసుకోవలసిందని ఈ పరిశ్రమల వారిని కోరడం జరిగింది.

శ్రీ జి. ఎస్. ఎస్. శివాజీ :—అధ్యక్షా, వాయు కాలుష్యం వల్ల విశాఖపట్నం ప్రజలు కొంత కాలము యిబ్బందులను గురి అవుతున్నారని మంత్రిగారు అన్నారు. ఆ గురి అవుతున్న యిబ్బందులలో ప్రధానమైనటు వంటిది వాయు కాలుష్యం వల్ల అక్యూపేషనల్ లంగ్ డిసీజెస్ అని వస్తున్నవి. లంగ్ క్యాన్సర్ కేసులు కూడ 1986–87 లో ఎక్కువగా నమోదు అయినవి. ప్లాంటేషన్‌ గురించి తీసుకున్న చర్యల గురించి మంత్రిగారు చెప్పారు. లంగ్ డిసీజెస్‌కు గురి అయిన ప్రజల గురించి యీ మంత్రిగారు సమాధానం 9-40 a.m

యిస్తారో ఆరోగ్య శాఖ మంత్రిగారు యిస్తారో తెలియదు. వాటి విషయములో అక్కడ డయగ్నాస్టిక్ సెంటర్సు కూడ ఏర్పాటు చేయలేదు. ఈ విషయములో ఏమి చర్యలు తీసుకుంటారు అని అడుగుతున్నాను.

శ్రీ జి ముద్దుకృష్ణమ నాయుడు :—ఈ విషయము మెడికల్ డిపార్టుమెంటు వారికి నివేదించడం జరుగుతుంది. వారికి మెడికల్ ట్రీట్‌మెంటు తప్పకుండా యివ్వడం జరుగుతుంది.

## APPOINTMENTS AND TRANSFERS IN A. D. BANKS

30-B

S. N. Q No. 7956-T-Sarvasri G. Madhusudhana Reddy (Balakonda), C. Narsi Reddy, M. Krishna Reddy (Jedcherla), N. Janardhan Reddy (Nagarkurnool) and B. Babu Khan Bodhan :—Will the Minister for Co-operation be pleased to state :-

(a) whether it is a fact that large scale appointments and transfers were made in A. D. Banks contrary to Ordinance No. 4 of 1985 and G. O. Ms. No. 354 (Coop. IV) Dated 2-7-1985; and

(b) if so, whether any enquiry has been ordered into the matter and the result thereon ?

సహకార శాఖమంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు):—(ఎ) కాదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ జి మధుసూదనరెడ్డి :—ఎ. కు సమాధానం చెబుతూ కాదన్నారు మంత్రిగారు. అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకులలో సిబ్బంది కొరత వుంటే డేలీ వేజెస్ మీద పెట్టుకోడానికి ఆదేశాలు వున్నప్పుడు, రీజినల్ మేనేజర్సు, జోనల్ మేనేజర్సు, వారి బంధువులను డేలీ వేజెస్ మీద పెట్టుకొని రెగ్యులర్ స్కేల్స్ యిస్తూ యింతవరకు కొనసాగిస్తున్నారు. ఆ విషయం చెప్పాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు :—ఎక్కడైనా సిబ్బంది కొరత వుంటే తాత్కాలికంగా వుద్యోగులను తీసుకుంటామని కోరితే, ఆ కోరిన దానికి అనుమతి యివ్వడం జరిగింది. ఎపాయింటుమెంట్సు మాత్రము జరుగలేదు. ఈ విషయమై స్పెసిఫిక్‌గా వారు తెలియజేస్తే విచారించి యీ సభ ముందు వుంచుతాను.

శ్రీ జి. మధుసూదనరెడ్డి :—డేలీ వేజెస్ మీద అని చెప్పి రెగ్యులర్ స్కేల్ ఇచ్చారు.

శ్రీ ఎన్. యతిరాజారావు :—వారు అలాంటి స్పెసిఫిక్ కేసెస్ ఏవైనా వుంటే చెబితే తప్పనిసరిగా పరిశీలించి సభ ముందు వుంచుతాను.

శ్రీ జి మధుసూదనరెడ్డి :—తప్పకుండా సమర్పిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ప్రభుత్వ వుత్తర్వులు వున్నప్పటికీ, వాటికి వ్యతిరేకంగా ఎన్నో ఎపాయింటుమెంట్సు జరిగినవి. ఎంతో భోగట్టా వుంది మా వద్ద. ఎపాయింటుమెంట్సు జరగడమే గాకుండా ట్రాన్స్‌ఫర్సు కూడ జరిగినవి. ట్రాన్స్‌ఫరు అంటే బాగుండదని డెప్యూటేషను పేరుతో ఒక చోట నుండి మరొక చోటకు బదిలీ చేశారు. 56 మంది వున్నారు. ఎపాయింటు చేసినవారు 17 మంది వున్నారు. అందులో టైపిస్టు, సూపర్వయిజర్సు, ఎటెండర్సు, యిట్లా రకరకాలవారు వున్నారు. ఇదంతా ప్రభుత్వానికి తెలియక పోవడం చాలా విచారకరము. వారు సమాచారం యిస్తే పరిశీలించి సభముందు పెడుతామన్నారు. తమద్వారా యీ సమాచారాన్ని వారికి అందిస్తున్నాను. ఏమి చేసిన సంగతి యీ సమావేశాలు ముగిసే లోపల చెబుతారా?

శ్రీ యస్. యతిరాజారావు :- వారము రోజుల్లో నేను విచారించి తమ ముందు వుంచుతాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :—ఈ విషయమై ముఖ్యమంత్రిగారికి తెలియ జేసినప్పుడు వారు ఎంక్వయిరీని వేయడం జరిగింది. దాని నివేదిక అందిందా లేదా ?

శ్రీ ఎస్. యతిరాజారావు :— ఇంకా ఆ నివేదిక ప్రభుత్వానికి అందలేదు.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :—పెద్ద లిస్టు యిస్తే అట్లా జరిగితే విచారణ చేస్తామన్నారు మంత్రిగారు దానితోపాటు నేను చెప్పేది కూడ విచారణ చేయాలని కోరుతున్నాను. కరీంనగరం రీజినల్ మేనేజరుగారి అబ్బాయిని రూల్సుకు వ్యతిరేకంగా సుల్తానాబాదులో సూపర్వయిజర్ పోస్టులో ఎపాయింటు చేశారు. రెండు సంవత్సరాలనాడు యీ రూల్సును చేశామంటున్నారు. అదేవిధంగా ఎ. డి. బి. లకు సంబంధించిన ఆఫీసర్సు రిలేటివ్స్‌ను, మిగతా వారిని తీసివేసి, వారి పోస్టులలో, పర్మనెంటుగా ఎపాయింటు చేశారు యీ జి. ఓ. ను వర్తింపచేయకుండా — అది వాస్తవమా మీ నోటీసుకు వచ్చిందా ? దాని మీద చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎస్. యతిరాజారావు :—వివరాలు పంపిస్తే తప్పనిసరిగా చర్య తీసుకుంటాము.

శ్రీ డి. శ్రీపాదరావు:—స్పెసిఫిక్‌గా యిప్పుడే చెప్పాను. కరీంనగరం రీజినల్ మేనేజరుగారి అబ్బాయిని సుల్తానాబాదులో ఎపాయింటు చేశారు.

శ్రీ ఎస్. యతిరాజారావు :—తప్పనిసరిగా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మధుసూదనరెడ్డి:—ఈ యిర్రెగ్యులారిటీస్ మీద ఒక కమిటీని వేస్తే బాగుంటుంది. డెప్యూటేషను పేరు మీద 70, 80 మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. 20 మందిని ఎపాయింటు చేశారు. అందుకని కమిటీని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

( [illegible] )

Business of the House

Sri A. Dharma Rao :--I have given a notice of Adjournment regarding the atrocities committed in the co-opeeative elections and the callous attitude adopted by the Government in the Co-operative elections. It may kindly be taken up.

Mr. Speaker :—I will see to it.

శ్రీ యం. బాగారెడ్డి:—నీరుకొండ సంఘటన గురించి ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. దాని మీద మాకు అవకాశం యిస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్: —రేపటికి పోస్టు చేశాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మొన్న శనివారమునాడు ఎం.తో ఆవేదనతో తమ ముందు ఒక సబ్జక్టు 804 క్రింద రేజ్ చేయడం జరిగింది. మహబూబ్‌నగర్‌కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శత్రుఘ్నరాజు అనే అతను......

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారు, మీరు స్టేటుమెంటు యివ్వడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ కె. శివప్రసాదురావు:— స్టేటుమెంటు చేస్తాను.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:—ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ సమ్మె గురించి 804 ఇచ్చాము. అది రాలేదు.

మిస్టర్ స్పీకర్:—ఉందిగదా.

శ్రీ బి. బాల్‌రెడ్డి:—అధ్యక్షా, మేము ఒక......

మిస్టర్ స్పీకర్:— జీరో అవరు లేదు, ఎజండాలో వున్నదే మాట్లాడాలి, మిగతా విషయాలు ఎలా చేయను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీవారు మార్కెటింగ్ సొసైటీకి గడ్డి అన్నారంలో 22 ఎకరాల స్థలాన్ని అమ్మారు. ప్రభుత్వములో వున్న కొంత మంది అందులో యిన్‌వాల్వ అయినారు, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు హుడాకు మార్కెటింగు సొసైటీ తరఫున చెక్ యిచ్చారు. గడ్డి అన్నారం విషయములో ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకున్నారు. దాని గురించి 804 యిచ్చాను.

మిస్టర్ స్పీకర్:—ఇంటువంటి దానికి 804 ఉత్పన్నం కాదు. రెగ్యులర్‌గా క్వశ్చన్ వేయండి, అడ్మిట్ చేస్తాను. 804 క్రింద రాదు.

( ఇంటరప్షన్స్ )

Statement made by the Minister for Home

re : the death of Sri Satrugnaraju of Mahboobnagar district

శ్రీ కె. శివప్రసాదరావు:—అధ్యక్షా, 18 వ తేదీనాడు గౌరవ సభ్యులు, శత్రుఘ్నరాజు అనే వ్యక్తిని కిడ్నాప్ చేశారని, అతని ప్రాణానికి ముప్పు వాటిల్లిందని నా దృష్టికి తెచ్చారు. నేను వెంటనే కమీషనరు ఆఫ్ పోలీసును, దాని గురించి విచారణ జరుపవలసిందిగా ఆదేశించడం జరిగింది. అయితే అప్పటికే అనుకోకుండా దుర్ఘటన జరిగిపోయింది. ఆ వివరాలు ఇలా వున్నవి:

On 17-7-1987 at about 2'0' Clock Sri Govardhan, s/o 9-50 a. m.
Laxminarayana, resident of H. No. 2-2-56/57, Kidwaipet, Mahboobnagar came to Saifabad Police Station and preferred a complaint to the effect that on 16-7-1987 at about 6 p. m. in Chintalbasthi, the accused Erra Satyam, native of Mahboobnagar and his associate Ujwal, resident of Laldarwaza, Hyderabad kidnpped his friend Shatragnu Raju on the Scooter No. AAR-4468 at the point of knife.

The A. S. I. of Police, Saifabad Police Station registered a case in Crime No. 304/87 under 365 I.P. C. and Inspector of Police, Saifabad took up investigationinto the case. Investigation disclosed that the accused Efra Satyam is a rowdy-sheeter of Mahboobnagar Town and his involved in criminal cases. He was Presently on condeitional pail with condition to report daily at Kachiguda Polict Station Proviously the accused Erra Satyam and the Kidnapped person Shatragnu Raju were close friends in Mahboobnagar Town. Ill feelings developed between them since about 4 years. On 16-7-1987 the complainant Govardhan, the Kidnapped person Shatragnu Raju and their associates M. A, Saleem and Vijayakumar came to Hyderabad on Motor cycle and Scooter and were going to Premnagar via. Chintalabasthi to get the motor cycle repaired. On the way at border between Chintalbasthi and Premnagar, the accused Erra Satyam and his associate Ujwal came on the Scooter A. A. R. 4468 and kidnapped Shatragnu Raju from there on the Scooter. The three associates of kidnapped person Shatrngnn Raju searched for them till about 2 a. m. and went to Mahboobnagar and informed some of their friends. On their advice they came back to Hyderabad on17-7-1987 and Goverdhan yreferred the complaint in the Police Station, Saifabad. Immediatly after registering the case, search parties were sent to all the places of the likely stay of the accused but they were not traced. Radio message was also flashed to the Dy. Superintendent of Police, Mahboobnagar for causing enquiries for them. Room No. 59 of New M. L. A. Quarters, where the accused was reported to be staying for some time was also sesrched. Subsequently, main accused Erra Satyam surrendered before A. C. P.,

Saifabad on 19-7-1987 at 3 p. m. He confessed of kidnapping Shatragnu Raju from Chintalabasthi on 16-7-1987 and later killing him and abandoning his deadbody the same day on Road No. 12, Banjara Hills in an isolated place. He was arrested and is being sent for remand. He also led the Police Party to Road No. 12 Banjara Hills and showed the deadbody of deceased. Deadbody after inquest is being sent for Post-mortem. Efforts are being made to arrest the other accused. The case is under investigation.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, దీనిమీద మాట్లాడడానికి ఇప్పుడు అవకాశం కలుగజేయాలి

M. Speaker:—It is not in the regular agenda.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— మహబూబ్‌నగర్ జిల్లాలోని తెలుగు యువత ఈ విధంగా మర్డర్సు చేస్తున్నారు. దౌర్జన్యాలు చేస్తున్నారు. ఈ విషయం పేపర్లలో వచ్చింది. ఇంత ముఖ్యమైన సంఘటన గురించి ఈనాడు కాకుండా రేపు అంటే ఎలాగ ?

మిస్టర్ స్పీకర్:— ఇప్పుడు తీసుకుంటే దీనికి టైము పడుతుంది. ఎజెండాలోని కార్యక్రమం అంతా పూర్తి కాదు. అందువల్ల రేపు తీసుకుందాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఈ సంఘటన మా జిల్లాలో చాలా సంచలనం కలిగించింది. మీరు నాలుగు ముక్కలు వినండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:— రేపు దీనిని పోస్టు చేస్తున్నాను. మినిష్టరుగారు స్టేట్‌మెంటు చేసారు. Minister has made a statement and on the statement made by the Minister no question shall be asked. I am posting it for tomorrow. Already evil has been done and the person has been murdered.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— కిడ్నాప్ చేసి మర్డరు చేయడం జరిగింది. ఇటువంటి సంఘటన గురించి ఈనాడు డిస్కస్ చేయకుండా రేపు అంటే ఎలాగ ? ఇంతకు ముందు నాంపల్లిలో ఇద్దరు పిల్లలను కిడ్నాప్ చేసి ఓల్డు సిటీలో చంపారు. ఆ సంఘటన గురించి 304 నోటీసు ఇస్తే దానిమీద మాట్లాడడానికి కూడా అవకాశం దక్కలేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఇటువంటి సంఘటన జరిగినప్పుడు ఈ వేళ కాకుండా రేపు అంటే ఎలాగ ? సిటీలో సామాన్యులకు రక్షణ లేకుండా పోయింది.

Sri D. K. Samarasimha Reddy:– If the Minister is ready we can complete it right now.

Mr. Speaker :–No. Not now.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఇదంతా ప్రీప్లాన్డుగా జరిగింది. మంత్రిగారు పోలీసులకు ఫోనుచేసి చెప్పడం జరిగింది. బైటకన్నా పోలీసు స్టేషనులోనే అతనికి సేఫ్టీ ఉంటుందని పోలీసులకు ఫోనుచేసి చెప్పడం జరిగింది. ఈవిధంగా హోం మినిస్టరు ఉంటే రేపు ఇంకొక రెండు మర్డర్సు జరుగుతాయి.

మిస్టర్ స్పీకర్ :— ఈ కేసులో నిందితుడు అరెస్టు అయినాడు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— బైట ఉంటే రక్షణ ఉండదని అతనిని తెలుగు దేశం పార్టీ వారు పోలీసు స్టేషనుకు పంపించారు. పోలీసువారు వారికి రక్షణ కల్పిస్తున్నారు. మర్డరు అయిన తరువాత ఎల్లుండి మాట్లాడేదానికన్నా ఈ రోజునే మాట్లాడితే బాగుంటుంది. ప్రభుత్వం వారికి రక్షణ కల్పించింది. కాంగ్రెస్ కార్యకర్తలను మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మర్డరు చేయిస్తున్నారు.

Mr. Speaker:– You want justice. For that purpose, what I have to do, I have done it. Unfortunately some murder has taken place. It is a very serious one. That is why I posted it to day-after-tomorrow.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— ఇది ఇప్పుడు రెయిజ్ చేసింది కాదు. శనివారం నాడు క్వశ్చన్ అవర్ అయిన తరువాత దీనిని రెయిజ్ చేశాము

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు హోం మినిస్టరుగారు స్టేట్‌మెంటు చేశారు. ఎల్లుండికి పోస్టు చేస్తున్నాను.

Sri D. K. Samarasimha Reddy:—Enough latitude has been shown to them.

Mr. Speaker :– I immediately asked him to make a statement. I have done enough. I have to follow the rules. My hands are tied up.

Sri D. K. Samarasimha Reddy :—Already, the delay has resulted in a murder. Further delay in this we do not know where it is going to.

Mr. Speaker :—I am helpless.

Sri D. K. Samarasimha Reddy :—I do not think, Assembly is so helpless.

Mr. Speaker:—Assembly does not act. There is the Government which will go into action.

Sri D. K. Samarasimha Reddy:—That is what we are going to do now. To-day Mahaboobnagar town is excited with tension. If somebody is kidnapped, nobody is able to give him shelter.

Mr. Speaker:—Please understand me. I am understanding your anxiety. It is a very serious offence. I am condemning it. I have posted it to tomorrow only.

Sri D. K. Samarasimha Reddy:—Already it is posted today-after-tomorrow.

Mr. Speaker :—All right.

## Matters Under Rule 304

re: Ban on posting of teachers of Panchayati Raj Bodies within their native Revenue Districts.

-00 a.m. శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, ఈ 304 మోషన్ ఫ్రేమింగ్‌లో కొంత లోపం జరిగింది. రెవిన్యూ జిల్లా అన్నారు–పోస్టింగ్ అన్నారు. మా ఉద్దేశం బదిలీలు చేస్తున్నారు–పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులు అందర్నీ తాము ఇప్పుడు ఉన్న ప్రాంతాల నుంచి బదిలీ చేసి ఆ రెవిన్యూ డివిజన్ నుంచి బయటికి పంపించాలి. ఆ రెవిన్యూ డివిజన్ లోపల మాత్రం వారి పోస్టింగ్ ఉండకూడదు అని జి.ఓ. ఇచ్చారు. దీనివల్ల లక్షలాది ఉపాధ్యాయులు తీవ్రమైన ఆందోళనకు గురౌతున్నారు. వారి ఆందోళన ఎంతవరకు సమంజసమైనది, దాని పర్యవసానాలు ఎలా ఉంటాయి అనేది ఆలోచించాలి. లక్షలాది మంది ఉపాధ్యాయులను తమ డివిజను నుంచి బయటకు బదిలీ చేయడంవల్ల లక్షలాది రూపాయలు వారి టి.ఎ. లకు ఖర్చు అవడమే కాకుండా వారు దూరంగా వెళ్లవలసి వచ్చినందువల్ల అనేక కష్టాలకు గురౌతున్నారు. ఉపాధ్యాయులు ఎవరి గ్రామంలో వారు ఉంటే పాఠాలు సరిగా చెప్పడం లేదు, స్వంత పనులు చూసుకుంటున్నారు అని, వారికి తగిన సమయం లేక, అశ్రద్ధ వల్ల తమ విధులు నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది కాబట్టి దూరం పంపించి, డివిజన్ బయటకు పంపిస్తే బాగా పనిచేస్తారు అనే అభిప్రాయం ఉన్నట్లు కనిపిస్తున్నది. ఏ దేశంలో అయినా విద్యా విధానం సరిగ్గా ఉండాలంటే, విద్యా ప్రమాణాలను సాధించాలంటే ఇలాంటి చర్యల వల్ల వచ్చే ఉపయోగం ఏమీ ఉండదు. ఎవరో కొంతమంది ఉపాధ్యాయులు తమ విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించడం లేదని, వారిని బదిలీ చేస్తే పాఠాలు బాగా చెప్తారని, మొత్తం అందర్నీ మోక ఉమ్మడిగా వారి కష్టాలు చూడకుండా, భార్యా భర్తలను విడదీస్తున్నామని గానీ, ముసలి వారని గానీ చూడకుండా డివిజను బయటికి బదిలీ చేస్తే విద్యా ప్రమాణాలు బాగు పడతాయి అనుకునే విధానాన్ని శాస్త్రీయంగా పరిశీలించి చూడాలి. అసలు ఈనాడు విద్యాలయాలలో అవసరాలకు తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. 5 క్లాసులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటారు. పెరుగుతున్న విద్యార్థుల అదుపులో పెట్టడానికి సరిపోను ఉపాధ్యాయులు లేని పరిస్థితిలో, ప్రభుత్వానికి ఎన్నో లోపాలు ఉన్నందువల్ల ఎక్కడైనా కొంత మంది

ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడం విషయంలో అశ్రద్ధ చూపించడం, బాధ్యతా రహితంగా పనిచేయడం జరిగియుండవచ్చు. నేను ఒప్పుకుంటున్నాను. కానీ ఉపాధ్యాయులను మూకుమ్మడిగా డివిజన్ బయటికి బదిలీ చేయడంవల్ల వారు అక్కడ పని చేయకుండా చేతులు ముడుచుకుని కూర్చుంటే ఏమి చేస్తారు ? ఏ పద్ధతుల ద్వారా, ఎలాంటి ఇన్‌స్పెక్షన్స్ ద్వారా ఉపాధ్యాయుల సేవలను ఎక్కువగా ఉపయోగించుకోవాలి ఆలోచించి చేయాలి గానీ – ఒక అధికారి తన గుమాస్తా పై చర్య తీసుకున్నట్లుగా . ఈ విద్యా విధానం అభివృద్ధి చేయవలసిన సందర్భంలో ఉపాధ్యాయుల సహాయ సహకారాల ద్వారా భావి పౌరులను తయారుచేసే ప్రయత్నం సక్రమంగా జరగాలంటే ఇలాంటి బదిలీలు సక్రమమైన చర్య కాదని మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయ నాయకత్వాన్ని నమ్మకంలోకి తీసుకుని, విద్యావేత్తలనందర్నీ కూర్చోపెట్టుకుని, ఏ పద్ధతుల ద్వారా విద్యా విధానం సంస్కరించాలి అనే ఆలోచన ప్రభుత్వం చేస్తే మేమందరం సహకరిస్తాం, ఉపాధ్యాయులు కూడా సహకరిస్తారు అప్పుడు సమస్య పరిష్కారం అవుతుంది గానీ ఇలా బదిలీలు చేయడం వల్ల సమస్య ఏమాత్రం పరిష్కారం కాదు. ఒక వేళ ఈ ట్రాన్స్‌ఫర్ల వల్ల కూడా మీరు ఆశించినవి జరగకపోతే అప్పుడు ఏమి చేస్తారు ? ఈ దండనవల్ల ఈ సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం సరైన అవగాహన కాదు. ప్రభుత్వంయొక్క ఈ ఆలోచన అశాస్త్రీయమైనది, కనుక వెంటనే ఈ జి. ఓ. ను వెనక్కు తీసుకుని మరొక జి. ఓ. తీసుకు రావడం లాంటిది చేయాలని, ఆ విధానం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :— అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని అడగదలచుకున్నది ఒక్కటే – దీని వల్ల ఏమి సాధించదలచుకున్నారు మాకు అర్థం కావడం లేదు. మీరు విద్యను బాగు చేయాలనుకుంటే ఈ విధానమేనా మీకు దొరికింది. స్వంత రెవిన్యూ డివిజనులో పని చేస్తుంటే ఉపాధ్యాయులకు స్వంత ప్రయోజనాలు ఏర్పడుతూ ఉంటాయి, అందువల్ల స్వంత డివిజను బయటికి వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము అని అంటున్నారు. ఒక డివిజను నుంచి ఇంకొక డివిజనుకు పంపితే స్వంత ప్రయోజనం చూసుకోవడం సాధ్యం కాదా? ఒకరు ఒక డివిజనులో పని చేస్తున్నారు – ఏవో ఉపవృత్తులు చేస్తున్నారు. వారు ఎక్కడ ఉన్నా ఆ పనులు చేసుకోవచ్చు కదా ? ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలపెట్టుకున్నట్లు ఉంది ఇది. ఎవరు తప్పు చేస్తున్నారో వారిని శిక్షించలేకపోతున్నారు – అది చేయలేక అందర్నీ బదిలీ చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో చక్కగా పాఠాలు చెపుతున్న వారు ఉన్నారు. ఎవరైతే మ్యూచువల్ బదిలీలు పెట్టుకోగలరో వారే ఇవన్నీ చేస్తున్నారు. "ఎ" – అనే ఊరు ఇవతలి గట్టు మీద ఉంది – "బి". అనే ఊరు అవతలి గట్టు మీద ఉంది. వారు, వీరు బదిలీలు మ్యూచువల్‌గా పెట్టుకుని చేసుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో 5000 మంది

ఉపాధ్యాయులు ఉంటే 1500 మందికి మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్ వచ్చేశాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ నాయకులను పట్టుకోగల శక్తి వారికి ఉంది. మీరు నిజంగా దీనిని పరిష్కారం చేయదలచుకుంటే ఈ రూపంలో పెట్టకుండా - ఏ పాఠశాలల్లో తప్పు జరిగితే అక్కడ చర్య తీసుకోండి. మేము చదువుకున్న రోజుల్లో – నైజాం ప్రభుత్వ కాలంలో సంవత్సరానికి రెండు సార్లు ఇన్స్‌పెక్షను జరిగేది. ప్రతి ఇన్స్‌పెక్షనుకు ముందు పది రోజులు ప్రిపరేషను జరిగేది. ఈ రోజుల్లో ఇన్స్‌పెక్షనుకు ఎవరూ రావడం లేదు. ఒకవేళ ఎప్పుడైనా వస్తే, ఆయన రాసిన దానికి మీరు విలువ ఇవ్వనే ఇవ్వరు.

10-10 a.m. ఆ విధంగా దీనిని మంచిగా చేయండి. అసలు యీ విధంగా యెందుకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు డబ్బు నష్టం. స్కూల్స్ జూన్ 12వ తెరిస్తే యిప్పుడు జూలై వచ్చింది, యిప్పటికీ పాఠాలు లేవు. టీచర్స్ జిల్లాపరిషత్తు చుట్టూ తిరుగుతున్నారు తప్ప యింతవరకు ఒక పాఠం కూడా చెప్పడం లేదు. రేపు క్రొత్త టీచర్స్ వస్తే యింకొక నెల పడుతుంది; పాఠాలు చెప్పడానికి, ఈ టీచర్స్‌ను బదిలీ చేస్తే యింతమంది తమ భార్యా బిడ్డలు యెక్కడ ఉంచుకోవాలి అనేది ఆలోచించాలి. ఒకటిన్నర కుటుంబాలకం యెక్కడ ఇళ్ళు దొరకక యేమి అవుతారు? ఈ 260 జి.ఓ.ను మీరు అమలుజరిపితే బాగానే ఉంటుంది. దీనిలో నిబంధనలు అమలుపరిస్తే చాలా వరకు పరిష్కారం అవుతుంది. ఇంకా యేమైనా కఠినంగా చర్యలు తీసుకోదలచుకుంటే దానిని వదలివేసి దీనిని పెట్టడం మంచిది కాదు. ఈ విద్యా సంవత్సరం వారు సమ్మె చేసి కొంతకాలం పోయింది, యెన్నికలు వచ్చి కొంతకాలం పోయింది దీనివల్ల యీ సంవత్సరం కూడా ఇటువంటి పరిస్థితే వస్తుంది. కనుక యీ 870 జీ.ఓ.ను ఉపసంహరించుకొని, యీ జీ.ఓ. 262 ను స్ట్రెన్‌దెన్ చేయండి. సంవత్సరానికి రెండు మూడు సార్లు స్కూల్స్ యిన్స్‌పెక్ట్ చేయండి. ఇదివరకు జిల్లాకు ఒక ఇన్స్‌పెక్టర్లు ఉండేవారు. ఇప్పుడు మండలాలు వచ్చినాయి. అక్కడ స్కూల్స్‌ను ఇన్స్‌పెక్ట్ చేసి దీని మీద చర్య తీసుకోదలచుకుంటే ఒకే డిపార్టుమెంటు క్రిందనే చర్య తీసుకోండి. దీనిని బాగుచేస్తామంటే మేము సంపూర్ణంగా సహకరిస్తాము. మీ జి.ఓ. వల్ల టీచర్స్‌కు నష్టమే. ప్రభుత్వానికి నష్టమే, పిల్లలు చదువులేక నష్టపడతారు. కనుక యీ జీ.ఓ.ను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :—అధ్యక్షా, ఈ టీచర్స్‌కు సంబంధించి యిష్యూ చేసిన జి.ఓ. అదర్ దేన్ రెవెన్యూ నేటివ్ డివిజన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం చాలా దురదృష్టం. ఇది పిచ్చితుగ్లక్ పరిపాలనను గుర్తు చేస్తోంది పిచ్చుక పైన బ్రహ్మాస్త్రం వదిలిన విధంగా ఈ చర్య ఉంది. ఎందుచేతనంటే టీచర్స్ గెజిటుడ్ ఆఫీసర్స్ కాదు. టీచర్సు గురువులాంటివారు. అటువంటి వారి పైన ఇటువంటి చర్య తీసుకోవడం మంచి పద్ధతి కాదు. టీచర్స్‌కు కొంతవరకు రాజకీయాలలో ప్రమేయం ఉండవచ్చును. టీచర్స్ రాజకీయాలలో ఉన్నారని, మీ పార్టీకి అనుకూలంగా లేదు కాబట్టి వారిని ఈ విధంగా వేరే చోటకు

ట్రాన్స్‌ఫర్ చేస్తే వారు రాజకీయాలకు దూరం అవుతారనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే అది కేవలం భ్రమ అవుతుంది. ఈ ఉద్దేశ్యం మంచిది కాదు. ఈ నాడు రాష్ట్రంలో 30,000 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు కలిపి దాదాపు ఒకటిన్నర లక్షల మంది గోడు ఈ ప్రభుత్వానికి తగులుతుంది. ప్రభుత్వం యీ విధంగా తీసుకొనే చర్య వల్ల రాష్ట్ర ఖజానాకు రూ. 2 కోట్ల నష్టం వస్తుంది. వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే వారికి టి.ఎ.,డి.ఎ.లకు రెండున్నర కోట్ల రూపాయలు అవుతుంది. దీనిని యీ బడ్జెట్‌లో యెక్కడయినా పొందు పరచినారా? ఇది అప్రజాస్వామికము: అయిన చర్య. కనుక ఈ జి.ఓ.ను వెంటనే ఉపసంహరించుకొని ముఖ్యంగా ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనే అవకాశం కల్గించకుండా ప్రశాంతంగా సమస్యలు పరిష్కరించాలని అవసరం అయితే అన్ని అపోజిషన్ పార్టీ నాయకుల సలహాలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను,

శ్రీ సి.హెచ్., విద్యాసాగర రావు :— దురదృష్టవశాత్తు ఇప్పుడు ఇచ్చిన జి.ఓ.కి ఇదివరకు బదిలీకి ఇచ్చిన జి.ఓ. పూర్తిగా వ్యతిరేకంగా ఉంది. ఈ జి.ఓ.ను ఇచ్చిన తర్వాత ఆ ప్రాంతాల నుంచి చాలామంది టీచర్స్ అనుకున్నది ఏమిటంటే టీచర్స్ ప్రభుత్వానికి మొన్న ఎన్నికలలో సపోర్టు చేయలేదనే ఉద్దేశ్యంతో మొత్తం ఈ టీచర్ కమ్యూనిటీని ఒక చోట నుంచి ఇంకొక చోటకు ట్రాన్స్‌ఫర్ చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చిందని అపోహలు ఉన్నాయి, దానిని మేము కూడా నమ్మవలసి వచ్చింది, ఇటువంటి కారణాలు రెండు సంవత్సరాలు నుంచి చూస్తున్నాము, ఏదో కారణం మీద విద్యార్థులు క్లాసులు బహిష్కరించి యెన్నో ఉద్యమాలల్లో పాల్గొంటున్నారు, ఉపాధ్యాయులు సమ్మె చేసి అసెంబ్లీకి వచ్చిన సందర్భాలు కూడా చూసినాము. ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు యినిస్టిట్యూషన్‌లో లేకపోతే పాఠాలు చెప్పే వారు యెవరు, చదువు నేర్చుకొనే వారు యెవరు. ఇటువంటి జి.ఓ. యివ్వడం వల్ల టీచర్స్‌కు టి.ఎ., డి.ఎ.ల వల్ల యెన్ని లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందో చూసినారా? ప్రతి జిల్లాపరిషత్తులో యింత డబ్బు టీచర్స్ మీద ఖర్చు పెట్టాలని అంటున్నారు. ఈ టీచర్స్ ఎం.ఎల్.ఏ.ల చుట్టూ, జిల్లా పరిషత్తుల చుట్టూ తిరుగుతున్నారు. ఏ మాత్రం పాఠాలు చెప్పడం లేదు. మరియు యీ రాష్ట్రంలో స్కూల్సు చాలా దీనాతి పరిస్థితిలో ఉన్నాయి. సరియైన వసతులు లేవు. అందువల్ల టీచర్స్ సరిగా పాఠాలు చెప్పలేకపోతున్నారు. కొన్ని స్కూల్స్‌లో హెచ్.ఎస్.సి. 7 వ క్లాస్‌లో కూడా విద్యార్థులు చాలా మంది ఫెయిల్ అవుతున్నారు పరిస్థితులు బాగా లేవు, ఇటువంటి పరిస్థితులు మరల రాకుండా టీచర్స్, విద్యార్థులు, ప్రభుత్వం సమన్వయంగా ముందుకు పోతే యీ నాడు విద్యార్థులకు చదువు నేర్పే పరిస్థితి యేర్పడుతుందని తెలియజేస్తూ మంత్రిగారు యీ జి.ఓ. ను ఉపసంహరించుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్):— నేను ఒక సూచన మాత్రమే చేస్తాను. మా జిల్లాలో యీ జిల్లాపరిషత్తు లేని కాలంలో కలక్టరుకు పవర్స్

యిచ్చినారు. టీచర్స్ ట్రాన్స్‌ఫర్ విషయం వచ్చి, కొంతమంది టీచర్స్ చాలా బీద పరిస్థితిలో ఉన్నవారు విడోస్ కాని మేరేజ్ కాని గరల్స్ కాని ఆ కలక్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయవద్దు అని రిక్వెస్టు చేస్తే ఆ కలక్టరుగారు యేమన్నారంటే ఇండియా మేప్ బయటపెట్టి చూపించి "నేను అరుణాచల ప్రదేశ్ నుంచి యిక్కడకు వచ్చినాను మీరు ఒక తాలూకా నుంచి యింకొక తాలూకాకు పోలేరా" అని అన్నారుట. అట్లాగే ఒక టీచర్ ఒక రోజు వచ్చి ఆయనను రిక్వెస్టు చేస్తూ "నన్ను చాలా దూరం ట్రాన్స్‌ఫర్ చేసినారు, దీనిని కేన్సిల్ చేయమని" అన్నారుట. ఆయన వీరికి కూడా ఇండియా మేప్ చూపించి "నేను అరుణాచల ప్రదేశ్ నుంచి మెదక్ జిల్లాకు వచ్చినాను, మీరు ఒక తాలూకా నుంచి యింకొక తాలూకాకు వెళ్ళరా" అని అన్నారుట. ఆ విధంగా అంటే ఆ టీచర్ "with folded hands and bent knees, I request you sir to appoint me as a Collector. I am prepared to go to Africa." అని అన్నారు. ఎందుచేతనంటే కలక్టరు బి.ఎ. పాస్ అయితే టీచరు బి.ఇడి. పాస్ అవుతారు. కలక్టరుకు కొన్ని సౌకర్యాలు కల్పించి ట్రాన్స్‌ఫర్ చేస్తారు, ఆ సౌకర్యాలే టీచర్స్‌కు కల్పిస్తారా ? అని అడుగుతున్నాను.

10.20 a.m, శ్రీ సి. నర్సిరెడ్డి :—ఉపాధ్యాయులు ఎవరి గ్రామాలలో ఉండేవారు అక్కడనే ఉండడము వలన చదువులు సరిగా చెప్పడం లేదనే ఉద్దేశ్యంతో ట్రాన్స్‌ఫరు చేస్తే పిల్లలకు చదువు సక్రమంగా చెబుతారనే ఉద్దేశ్యంతో వారిని వేరే గ్రామాలకు ట్రాన్స్‌ఫరు చేస్తున్నట్లుగా ఈ జి. ఓ. ఉద్దేశ్యముగా కనపడుతున్నది. కొంతవరకు వారి వారి గ్రామాలలో ఉండే టీచర్సు సక్రమంగా చదువు చెప్పడం లేదనే విషయం నిజమే కొంతమంది టీచర్సు సక్రమంగా చెప్పేవారు లేరు. ఆ విధంగా వారిని వేరే రెవిన్యూ మండలానికి ట్రాన్స్‌ఫరు చేస్తే చదువు సక్రమంగా చెబుతారని మీరు ఆశిస్తున్నారా? చెప్పని ఉపాధ్యాయుడు ఎక్కడకు మార్చినా చదువు చెప్పడు చదువు చెప్పే ఉపాధ్యాయుడు ఏ గ్రామములో ఉన్నా సక్రమంగా చదువు చెబుతాడు. స్కూల్సును ఇనెస్పెక్ట్ చేసే సూపర్వైజరీ స్టాఫ్ సక్రమంగా పని చేస్తున్నదా? ప్రభుత్వము ముందు సూపర్వైజరీ స్టాఫ్ సక్రమంగా పని చేసేటట్లు చూడండి. అప్పుడు ఉపాధ్యాయులు కూడా సక్రమంగా పని చేస్తారు. కాబట్టి సూపర్వైజరీ స్టాఫ్ సక్రమంగా పని చేసేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె రామచంద్రరావు :—అధ్యక్షా, 21-4-1987వ తేది పంచాయతీ రాజ్, గ్రామ అభివృద్ధి (మండల-1) శాఖ జి.ఓ.యం.యస్. నెం. 262లో ఉపాధ్యాయుల బదిలీ క్రమబద్ధం చేస్తూ నియమావళి రూపొందించారు. 18-6-1987వ తేదీన జారీ చేసిన జి.ఓ.యం యస్. నెం. 670లో కొన్ని సవరణలు చేయడం జరిగింది. అన్ని తరగతులకు చెందిన ఉపాధ్యాయులను తమ స్వంత ప్రయోజనాలు పెంపొందించుకొనడానికి వీలు లేకుండా స్వంత రెవిన్యూ డివిజను వెలుపల నియమించాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. (అధ్యక్షా, మీ అనుమతితో) ఈ సంవత్సరముతో అయిదు సంవత్సరములకు పైబడి ఒకే

స్థానములో ఉన్న వారిని మాత్రమే బదిలీ చేయడానికి నియమము నిర్ణయించడమైనది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అయిదు సంవత్సరములు మించి ఒక గ్రామంలో ఉపాధ్యాయుడు ఉన్నట్లయితే ఆయనను మార్చమని మీరు చెబుతున్నారు. యిదివరకు 262 జి. ఓ. భార్యాభర్తలు గురించి ఉంది. వారిని ట్రాన్సుఫరు చేయకూడదు, యిద్దరు ఒకే చోట ఉండాలని యిదివరకు జి.ఓ. ఉంది. అటువంటప్పుడు భర్త అయిదు సంవత్సరములు పూర్తి చేసి, భార్య మూడు సంవత్సరములు పూర్తి చేసినట్లయితే మీ జి. ఓ. ప్రకారం భర్తను ట్రాన్సుఫరు చేసి భార్యను అక్కడనే ఉంచుతారా? 262 జి.ఓ. ప్రకారం అంగ వైకల్యము కలిగిన వారు, హరిజనలు, భార్యాభర్తల గురించి ఎగ్జంప్షను యిచ్చారు. ఆ జి. ఓ. ప్రకారం ఈ జి. ఓ. లో పైనుదహరించిన వారికి ఎగ్జంప్షను యిస్తున్నారా? కొద్ది సంవత్సరాలు ముందు రిటైరు అయ్యే వారికి ఎగ్జంప్షను యిస్తున్నారా? నేను యిందాక చేసిన సూచన గురించి మినిష్టరుగారు ఏమీ చెప్పలేదు. ఇనెస్పెక్షను స్ట్రిక్టుగా చేయించినట్లయితే చాలా వరకు బాగు పడుతుందనే విషయం చెప్పాను. అయిదు సంవత్సరములు దాటిన వారినే ఎందుకు మార్చుతారు. ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడనే ఉంటూ స్కూలులో పాఠాలు బాగా చెప్పే టీచర్సు ఎంతో మంది ఉన్నారు. నాకుడా రండి. చూపించుతాను. బాగా చెప్పే టీచర్సు లేరు అనుకోవడం తప్పు. 100 పర్సెంటు అట్లాగ ఉండకపోవచ్చు. ఈ జి. ఓ. ఇస్యూ చేయడం వలన ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. ఎక్కడైనా ఒకటి రెండు చోట్ల సరిగా చెప్పకపోతే చెప్పకపోవచ్చు. మీరు ఒక పద్ధతి ప్రవేశపెట్టండి. ఏ స్కూలులో రిజల్ట్సు సక్రమంగా రావో వాటి మీద గట్టిగా నిఘా వేసి వారిని మార్చండి. అటువంటి స్కూల్సును బాగు చేయడానికి ప్రయత్నం చేయండి. యిందాక ఎవరో చెప్పారు ఓట్లు రాలేదని ఎవరో చెప్పారు. అది కరెక్టు కాదు. మీ పార్టీ వారు ఉన్నారు. వారు కూడా రికమెండేషన్లు తీసుకుని వచ్చి పనులు తీసుకోవడం జరుగుతున్నది. మొత్తం టీచర్సు అందరికీ ఈ జి. ఓ. వర్తింప చేయడం అనేది కరెక్టు కాదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—......ఆయన ఏదో అన్నారు. అందులో ఔచిత్యం కలుగచేసుకోవడం లేదు. ఉపాధ్యాయులు కూడా కొంత మంది రాజకీయాలలో వ్యవహరిస్తున్నారు. యిప్పుడు ప్రభుత్వము యొక్క నిర్ణయము వివక్షత లేకుండా అయిదు సంవత్సరములు దాటిన వారిని ట్రాన్సుఫరు చేస్తామని చెప్పడం ఏమీ బాగా లేదు. అయిదు సంవత్సరములని ఉండకూడదు. యోగ్యత కలిగిన టీచర్సు ఉన్నారు. కొంతమంది టీచర్సు గ్రామాలలో ప్రజల యొక్క సహకారము తీసుకుని ప్రజల వద్ద చందాలు తీసుకుని క్రొత్తగా స్కూలు బిల్డింగ్సు నిర్మాణము చేసి ఆ విధముగా గ్రామ సేవ దేశ సేవ చేసిన వారున్నారు. అయిదు సంవత్సరములని నిబంధన పెట్టడం మంచిది కాదు. వారిని ఒక రెవిన్యూ మండలంనుంచి మరొక

రెవిన్యూ మండలానికి ట్రాన్స్‌ఫరు చేయడం అనేదికూడా మంచి పద్ధతికాదు. గ్రామాలలో టీచర్సు సక్రమంగా పని చేయకపోతే ఆ గ్రామ పంచాయితీ బోర్డో లేక మండల రెవిన్యూ కమిటీలో వారు తప్పు చేసినట్లయితే వారిని శిక్షించండి. లేకపోతే తీసివేయండి. వారిని యింకొక మండలానికి ట్రాన్స్‌ఫరు చేయకండి. వారు డ్యూటీ చేసే విషయంలో గట్టి నిఘా పెట్టండి. వారికి హార్డుషిప్ లేకుండా వారి మండలంలోనే ఉండనివ్వండి. అయిదు సంవత్సరాల జి.ఓ. తీసుకుని వచ్చి వారిని భీతావహం చేయకండి. అయిదు సంవత్సరాల జి.ఓ. సడలించి రద్దు చేయండి.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాదు) :— యింతకు ముందు కొన్ని జి.ఓ.లు ఇస్యూ చేయడం జరిగింది. వారికి కొన్ని ఎగ్జంప్షన్సు యివ్వడం జరిగింది. వివాహం కాని స్త్రీలకు, వితంతువులకు, భార్యభర్తలకు వారిని ఎక్కడకు ట్రాన్స్‌ఫరు చేయకుండా ఎక్కడ ఉంటే అక్కడనే పని చేసే లాగున వారికి ఎగ్జంప్షన్సు యిచ్చారు. రాజేశ్వరరావుగారు, రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా వారికి ఈ జి.ఓ. రద్దు చేయాలని కోరుతున్నాను. వీరికి ఎగ్జంప్షను కలిగించారా? లేదా ?......

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఇస్యూ చేశారా ?

శ్రీ కె. రామచంద్రరావు :— చేస్తున్నాము.

శ్రీ యం. మల్లేష్ (మైదారం) :— అధ్యక్షా, విద్యాసంస్థలో మంచి మార్పులు తేవాలనే ఉద్దేశ్యంతో ఈ జి.ఓ.ని తీసుకుని వచ్చినట్లు ఉంది. అసలు జబ్బు ఒక్కటి అయితే మందు మరొకటి. తలకాయనొప్పి వస్తే కడుపు నొప్పికి మందు యిచ్చినట్లుగా ఉంది. యిప్పుడు ఇస్యూ చేసిన జి.ఓ.లో ఈ రకమైన ప్రమాదం ఉంది. ఇర్రెస్పాన్సిబుల్‌గా పని చేసే ఉపాధ్యాయులుంటే వారి మీద చర్యలు తీసుకునేందుకు యిదివరకు జి.ఓ.లు ఉన్నాయి. టీచర్సు మీద కంప్లయింట్సు యిస్తే మీరు చర్యలు తీసుకున్నది లేదు. ఈ జి.ఓ. ఇస్యూ చేయడం వలన అసెంబ్లీ వరకు వేలాది సంఖ్యలో టీచర్సు రావడానికి ఈ రోజున సమాయత్తం అవుతున్నారు. సుమారు 20,000 మంది ఉపాధ్యాయులు ఊరేగింపుగా బయలుదేరుతున్నారు. యిదివరకే టీచర్సు సక్రమంగా పని చేయకపోతే శిక్షించడానికి జి.ఓ.లున్నాయి. ఆ విధంగా ఏమైనా ఉంటే చర్యలు తీసుకోమని కూడా ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. కాబట్టి ఈ జి.ఓ.ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

10-30 p.m. శ్రీ జె. చిత్తరంజన్ దాస్ (కల్వకుర్తి) :— డివిజన్‌వైజ్ మాస్‌గా టీచర్లను బదిలీ చేయడంవల్ల యిబ్బంది కలిగినపుడు, మా ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడేది ఒకటి వుంది. 80 శాతం టీచర్లు విరివిగా గ్రామాల్లో వుంటూ, విద్యార్థులనే రాజకీయాల్లో ఇన్వాల్వు చేసే విధానము మా ప్రాంతములో జరుగుచున్నది. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఆ బాపతుకు చెందిన

టీచర్లపై వెంటనే చర్య తీసుకోవలెనని కోరుకున్నాను, లేకపోతే విద్యార్థులు బాగుపడే అవకాశము లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— టీచర్లు స్వంత ప్రయోజనాలు చూసుకుంటున్నారు కాబట్టి అందుకు స్థానికేతరంగా జి.ఓ. ఇష్యూ చేశామని అన్నారు, స్వంత ప్రయోజనాలకు వాళ్ళను వాడుకొంటున్నారని అంటూ, కేవలం వాళ్ళపై ఎలిగేషన్ చేసి, మాస్‌గా బదిలీ చేయడం బాగులేదు. ఈ బదిలీల వల్ల ప్రభుత్వము లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది. ఇదివరకు ఎన్నో కంప్లయింట్స్ చేసినా బదిలీలు చేయలేదు. ఇప్పుడు వారు బాధ్యతా రహితంగా వుంటున్నట్లు వారిపై ఎలిగేషన్ చేసి అభాండం వేయడం మంచి పద్ధతి కాదు. జి.ఓ. ను విత్‌డ్రా చేయండి. లేకపోతే లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వుంటుంది.

Mr Speaker :-- I will get the answers from the Minister.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— జి. ఓ. 808లో వున్న మార్పులకు సంబంధించి మంత్రి గారు స్టేట్‌మెంట్ యిచ్చారు. జి. ఓ.లో మార్పులు తీసుకొని వచ్చారు కదా? అదేవిదంగా మరికొన్ని మార్పులు తీసికొని వస్తే అప్పుడు సమగ్రమైన జి. ఓ. అవుతుంది విచక్షణా రహితంగా బదిలీ చేస్తున్నారు. 5 సంవత్సరాల తేడా మాత్రం చూస్తున్నారు అని అన్నారు. అక్కడ స్థానికంగా వుండి, అభివృద్ధిచేసి, ఎన్నో వున్నతమైన హైస్కూళ్ళ వరకు కూడా చేసిన టీచర్లు 70-80 శాతం ఫలితాలను సంపాదించిన టీచర్లు కూడా····

మిస్టర్ స్పీకర్ :— వేరేచోట కూడా అభివృద్ధి చేయవచ్చు కదా?

(నవ్వులు)

శ్రీ సి.హెచ్ విఠల్ రెడ్డి :— గ్రామాల్లో ఏవిధంగా బదిలీ చేయాలంటే, టీచర్ల యొక్క సర్వీసు, వారి యొక్క పరిస్థితి చూచి, ఎట్లా వారు చెబుతున్నారో చూడాలి. కొన్నిచోట్ల 80 శాతం విద్యార్థులు పాసయ్యారు. అక్కడి టీచర్లను బదిలీ చేస్తే అక్కడి ప్రజలకు పెద్ద నష్టము వస్తుంది. ఎక్కడయితే సరిగ్గా విద్య చెప్పకుండా టీచర్లున్నారో, అక్కడ 5 సంవత్సరాల తరువాత బదిలీ చేస్తే బాగుంటుంది. కనీసం అదయినా పరిశీలన చెయమని కోరుతున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు) :— మంత్రి గారు 5 సంవత్సరాలు వున్నవారిని బదిలీ చేస్తున్నామని అన్నారు. ఐదు సంవత్సరాలు అంటే నేటివ్ డివిజన్‌లో వున్నవారా? పది సంవత్సరాలు పూర్తి అయిన వారిని బదిలీ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా మార్పు చేస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఐదు సంవత్సరాలలో పాఠశాలలను చెడగొట్టి ......బెల్

మిస్టర్ స్పీకర్ :— డిమాండ్స్ ఇంకా చాలా వున్నాయి. టైంలేదు.

శ్రీ కె. రామచంద్రరావు :— ప్రభుత్వానికి ఏ ప్రభుత్వోద్యోగిపైనా కక్షలేనేలేదు. మేము అనుకొన్న లక్ష్యాలకు నెరవేర్చుటకే జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. అంతేగాని కక్షసాధింపు కానేకాదని; ప్రప్రథమంగా సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. మా లక్ష్యము ఏమంటే—విద్యార్థులకు విద్య నేర్పి వాళ్ల భవిష్యత్తును తీర్చి దిద్దడం, విద్యా ప్రమాణాలను, పెంచడం, దీన్ని దృష్టిలో పెట్టుకొని, టీచర్ల పవర్స్, జీత భత్యాలను పెంచడం, సర్వీసెస్ ప్రొవిన్షియలైజేషన్ చేయడం ఎల్.టి.సి. ఫెసిలిటి కలుగజేయడం మొట్టమొదట ఈ సౌకర్యాలన్ని కల్గించినది మా ప్రభుత్వమే. గతములో జరగని సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టింది. ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వము ఎప్పటికి సానుభూతిని చూపుతూనే వుంది. వారి స్థితి గతులను ఆర్థిక పరంగా మెరుగు పరచడం కోసం అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఉదాహరణకు, సింగల్ టీచర్ స్కూళ్లున్నచోట డబుల్ టీచర్లను వేయడం దాని ఫలితంగా ఒకేసారి 15 వేల టీచర్లను ఎపాయింట్ చేయడం జరిగింది. ఈ ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. గ్రామ ప్రాంతాల్లో వెనుకబడిన విద్యార్థులకు సరియైన విద్యా సౌకర్యాలు కల్పించాలని అక్కడ బిల్డింగులు కట్టె కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇవన్నీ విద్యా ప్రమాణాలు పెంచడం కోసము, అందువల్లనే బదిలీ చేయడం జరిగింది గాని, వారి మీద కక్షతో చేయడం జరుగుచున్నదనేది సరియైనది కాదు. సమాజములో వారి స్థాయి పెరగాలనే ఉద్దేశముతో ఈ చర్య తీసుకోవడం జరిగింది. వారు ఒకే స్థానములో ఏండ్ల తరబడిఉండడం సరియైనది కాదు. వారికి మంచి భావాలుండవచ్చు. చదువు చెప్పేవారుండవచ్చు. చెప్పని వారుండవచ్చు. వారినే· · · · ·

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్ :— ఎక్స్‌పెండిచర్ ఏపెట్టు చెప్పండి. ప్రభుత్వంపై అదనంగా ఎంత భారము పడుతుంది ?

శ్రీ కె. రామచంద్రరావు:— ఎంతమంది ఐదు సంవత్సరాలు పైబడిన వారు ఉంచారు అనేది తేలితే తప్ప ఇది సరిగా చెప్పలేము.

మిస్టర్ స్పీకర్ :— విడోస్ అన్‌మారిడ్ గరల్సు గురించి కూడా చెప్పండి.

శ్రీ కె. రామచంద్రరావు:— గౌరవ ప్రతిపక్ష నాయకులు సూచించినట్లు కొన్ని ఎగ్జమ్షన్సు విషయంలో ప్రభుత్వం సానుభూతితో ఉంది విడోస్ అన్‌మారిడ్ గరల్సు అటువంటి వారు ప్రభుత్వానికి అప్పీలు చేస్తున్నట్లయితే సానుభూతితో పరిశీలించి చేయడానికి సిద్ధముగా ఉంది.

శ్రీ ఎం. బాగారెడ్డి:— అది జి. ఓ. లోనే పెట్టండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—మంచివాళ్లను చెడ్డవాళ్లను ఒకచే గాటకు గట్టడం బాగా లేదు. ఐదేళ్లకుపైన బడ్డగాని ఎగ్జంప్షన్సు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :— మంచివాడిని ఒకచే చోట ఉంచి మంచిగా చేయమని చెప్పడం కూడా బాగాలేదు. వేరే చోటకూడా మంచి చేయనివ్వండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మంచివాడికి ఏదైనా ఇన్‌సెంటివ్ పెట్టి దాని ద్వారా చదువులు బాగు చేయండి. చెడ్డవాడిని శిక్షించడం ద్వారా చేయండి గాని మూకుమ్మడిగా ఒక ఖండ సూత్రము వద్దు.

శ్రీ ఎం. బాగారెడ్డి:— అధ్యక్షా, తమరు సూచించిన ప్రకారం కొన్ని ఎగ్జంప్షన్సుకి మంత్రిగారు ఒప్పుకోవడం మంచిదే. కాని దానిని జి. ఓ. లో పెట్టి ఇంప్లిమెంటు చేయమనండి. తరువాత రాజేశ్వరరావుగారు చెప్పినట్లు రెండు ఏళ్లలో రిటైర్ అయ్యేవాళ్లకు కూడా ఇది ఇంప్లిమెంటు కాకుండా చేయడం మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. శాంబూపాల్ చౌదరి :— ఐదు సంవత్సరాలు ఒకే ప్లేసులో ఉన్న వారినా లేక నేటివ్ రెవెన్యూ డివిజనులో ఐదు సంవత్సరాలు ఉన్నవారినా ?

శ్రీ కె. రామచంద్రరావు :— ఒకే స్థలములో ఐదు సంవత్సరాలు పైబడి ఉన్నవారిని మాత్రమే ట్రాన్సఫర్ చేస్తున్నాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :— రెండు సంవత్సరాలలో రిటైర్ అయ్యేవారిని గురించి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— అది వారు కన్సిడర్ చేస్తారు.

re: Strike by The Andhra Pradesh State Electricity Board Employees

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రాజిరెడ్డి) :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి సిబ్బందిలో ఒక వర్గము వారు 1-7-87 వ తేదీ నుండి వేతన స్కేళ్ల సవరణ ముఖ్యాంశంగా సమ్మె ప్రారంభించినారు. ఏ పి.ఎస్.ఇ.బి. బోర్డునుండి మూడు గుర్తింపబడిన కార్మిక సంఘాలు ఉన్నవి. వీటిలో ఒకటి అయిన పెద్ద యూనియన్ ఎ. పి. ఇ. ఇ. యూనియన్లు రిజిష్టర్ నంబర్లు 1104 తో ఒప్పందము కుదుర్చుకుని వేతన స్కేళ్లను యాజమాన్యము సవరించగా 1-6-87 వ తేదీన మరి ఒక కార్మిక వర్గము తెలుగునాడు విద్యుచ్ఛక్తి కార్మిక సంఘము, జారీ చేసిన విద్యుత్ స్కేళ్లలో కొన్ని మార్పులు కోరగా వారితో సంప్రదించి కొన్ని స్కేళ్లను సవరించడానికి 30-6-1987 వ తేదీన ఒప్పందం కుదుర్చుకని తదుపరి ఉత్తర్వులు జారీ చేయడం అయినది. కాని మూడవ గుర్తింపబడిన యూనియన్ అయిన ఎ. పి. ఎస్. ఇ.బి. ఎంప్లాయీస్ యూనియన్ రిజిష్టర్ నం 327 మరియొక చిన్న వర్గంతో కలిసి మరికొన్ని వేతన స్కేళ్లను సవరించవలెనియు దిగువ సిబ్బంది మిగుల సిబ్బంది వేతన నిర్ణయం మొదలైన అంశాలు మీద 1-7-1987 వ తేదీనుంచి సమ్మె ప్రారంభించినారు. తదుపరి వివిధ స్థాయిలలో సమావేశములో

ఎ.పి.ఎస్.ఇ.బి. బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ రిజిష్టర్ నం.827 చర్చలు జరిపిన మీదట 19-7-1987వ తేదీన ఒప్పందం కుదుర్చుకుని సమ్మె విరమించినారు.—

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సమ్మె విరమించినవారు ఎవరు? సమ్మెలో ఉన్నవారు ఎవరు? సంఖ్య ఏమైనా చెప్పగలిగితే చెప్పమనండి.

శ్రీ ఎన్. రాజిరెడ్డి :— రికగ్నైజుడు యూనియన్సు మూడు కూడా సమ్మె విరమించుకున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మాకు తెలుసును. కొంతమంది ఇంకా సమ్మెలో ఉన్నారు.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— అధ్యక్షా, ఇది 1104 యూనియన్, 827, యూనియన్ రెండూ కలిసి చేస్తున్న సమ్మె. జి. సంజీవరెడ్డిగారిని ఒకరినే పిలిచి మాట్లాడారు. అసలు వారు యాక్షన్ కమిటీలో లేరు. వారు కమిటి సభ్యులు కారు. యాక్షన్ కమిటీని కాదని జి. సంజీవరెడ్డిగారిని పిలిచి వారితో మాట్లాడి తాతారావుగారు అంగీకారానికి వచ్చినట్లు పేపరులో వచ్చినది 1104 మెజారిటీ యూనియన్‌కి సంబంధించినవారు ఇంకా సమ్మెలో ఉన్నారు. ఆ యూనియన్ ప్రెసిడెంటును కన్సల్టు చేయకుండా సెక్రటరీని కన్సల్టు చేయకుండా సంజీవరెడ్డిగారు ఒకరే పోయి సమ్మెను పరిష్కారం చేసినట్లు వచ్చింది. కాని వారి ఏన్యువల్ ఇన్‌క్రిమెంటును గురించి ఒప్పందంలో ఏమీ లేదు. ఏ విధంగాను అండర్ స్టాండింగుకి రాలేదు, దాదాపు 20 వేల మంది వర్కర్సుకి ఇంక్రిమెంటు రావడంలేదు. స్కేల్సుని పెంచకుండా ఉంచడంవల్ల స్టాగ్నేషన్ వల్ల వారికి ఇంక్రిమెంటు రావడంలేదు. అటువంటి వారు 20 వేల మంది ఉన్నారు. అట్లా స్టాగ్నేషన్‌లో ఉన్నవారికి స్కేలు పెంచాలని డిమాండ్సులో ఒక డిమాండు. దాదాపు 24 మంది డిస్‌మిస్‌డ్ లీడర్సు ఉన్నారు. వారిని ఇప్పుడు తీసుకుంటాము అని చెప్పి ఒప్పందంతో సంజీవరెడ్డిగారు వచ్చారు, 24 మందిలో ఎవరిని తీసుకుంటారు. ఏ గ్రూపు వారిని తీసుకుంటారు? లేకపోతే అందరిని సంజీవరెడ్డిగారి గ్రూపువారినే తీసుకుంటారా? ఈ తెలుగుదేశం ప్రభుత్వం కూడా కాంగ్రెస్ వారు చేసినట్లు టాక్టిక్స్ చేస్తున్నారు. డివైడు చేసే పద్ధతిలో చేస్తున్నారు. మేము కాంగ్రెస్ వారి కన్న మంచిగా చేస్తాము అని చెప్పి పెట్టుకుని చెప్పిన తెలుగు దేశం ఇప్పుడు ఈ డివైడు చేసే పద్ధతి మానాలని కోరుతున్నాను. తరువాత పే స్కేల్సు రివైజు చేసిన దాంట్లో ఎన్. ఎం. ఆర్. కి రివైజు చేయలేదు. డెయిలీ వేజ్డ్ ఎంప్లాయీస్‌కి కూడా చేయాలి. పెర్మనెంటువారికన్న వీరు ఎక్కువ పని చేస్తారు. పెర్మనెంటువారికి మాత్రమే చేశారు. ఎన్. ఎం. ఆర్. కి న్యాయం చేయకుండా కేవలం పెర్మనెంటువారికి మాత్రమే చేశారు. వీరికి కూడా ఎరియర్సు విషయంలో డిస్ప్యూట్ ఉన్నది. పరిష్కారం చేసిన దాంట్లో కూడా కొంతవరకే కన్సిడర్ చేశారు.

అందులో పూర్తిగా కన్సిడర్ చేయలేదు. పజిల్సు ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ పని చేస్తున్నారు. వారికి గవర్నమెంటు ఎంప్లాయీస్‌కివచ్చే ఫెసిలిటీస్ కూడా ఇవ్వడంలేదు. వారికి ఇబ్బంది జరుగుతూ ఉంది 1104 యూనియన్‌లో ఇంకా ఒక గ్రూప్‌వారు సమ్మె చేస్తూనే ఉన్నారు. దయచేసి మంత్రిగారు వారికి కూడా పిలిపించి మాట్లాడి సమ్మె పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలి ఈ సమ్మె సందర్భంగా నాకు ఎంప్లాయీస్ వచ్చి చెప్పారు. తాతారావు రు ఏక్షన్ కమిటీని ఎవాయిడ్ చేసి సంజీవరెడ్డిగారిని పిలిపించి మాట్లాడుతున్నారు. మమ్మల్ని ముంచేస్తున్నారు అని చెబితే నేను మంత్రిగారికి మూడు సార్లు కలిసి చెప్పాను. ఏక్షన్ కమిటీ లీడర్సుని మీ దగ్గరకు పిలిపించుకుని తాము ఇనీషియేటివ్ తీసుకోండి అని అంటే చైర్మన్‌గారు మాట్లాడుతున్నారు, ఒకవేళ ఆ మాటలు విఫలమైతే నేను తీసుకుంటాను అన్నారు. మంత్రిగారు ఇంటర్‌ఫియర్ కాకపోవడంవల్ల వీరికి అన్యాయం జరిగింది. వీరికి న్యాయం చేయమని చెప్పి నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఇపుడు యీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్‌తో 10-50 a.m.
స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేయడంలో ఎగ్రిమెంటు కుదిరినపుడు ఎంప్లాయీస్ యూనియన్‌లో ఎంతమంది ఉన్నారో చెప్పలేదు. అది చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే మంత్రిగారు చెప్పిన ప్రకారంగా అందరూ సమ్మె విరమణ చేసారు అనేది కరక్టు కాదు రెండవది యిటువంటి విద్యుచ్ఛక్తి అత్యవసర సర్వీసులలో సమ్మె జరగకుండా మంచి వాతావరణం క్రియేట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఎప్పుడైనా రెండు చేతులు కలిసినపుడే చప్పుడవుతుంది. సమ్మె చేస్తామన్నపుడు యూనియన్ వారితో మాట్లాడకుండా సమ్మె అయ్యేదాకా ప్రభుత్వం కూర్చోవడం మంచిది కాదు. దానివల్ల ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. ఇపుడు విద్యుచ్ఛక్తి శాఖలో పని భారం చాలా పెరిగింది. వేకెన్సీలు ఉన్నా ప్రభుత్వం వాటిని ఫిలప్ చేయడంలేదు. సంవత్సర సంవత్సరానికి పెరిగే యీ సర్వీసు కనక్షన్సు కొరకు హెల్పర్సు, లైన్‌మెన్, వైర్‌మెన్సు విద్యుచ్ఛక్తి శాఖలో లేదు. కొన్ని మండలాలలో అసిస్టెంటు ఇంజనీర్సు అనేవారు లేరు. ఇపుడు వర్కులోడ్ పెంచి ఎంప్లాయీస్‌కు జీతాలు తగ్గించే కార్యక్రమం జరుగుతున్నది. ఇటువంటివన్నీ పవర్ మినిస్టరుగారు పరిశీలించాలి. తరువాత విద్యుచ్ఛక్తి బోర్డుకు గ్రామాలలో లైన్సు వేయడానికి యితర పనులకు వెహికిల్సు ఉండడంలేదు. కాంట్రాక్టర్లకు మాత్రం లక్షల రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ మెటీరియల్సు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్సుకు అప్పగించే బదులు స్వయంగా బోర్డువారే చూసుకునే విధంగా ఉండాలి. ఇప్పటికైనా యీ ప్రభుత్వం సమ్మెలో పాల్గొన్న యూనియన్సు వారినందరినీ పిలిచి అందరిచేత సమ్మె విరమణ చేయించాలి. ఎంప్లాయీస్‌ను విడదీసి శిక్షించే పద్ధతి యీ ప్రభుత్వం అవలంభించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):— అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ స్ట్రయిక్ ప్రారంభించినప్పటినుంచి గ్రామసీమలలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు

హెల్పర్స్‌గా, వైర్ మెన్‌గా పనిచేస్తున్నారు. విద్యుచ్ఛక్తి సిబ్బంది యీ పే స్కేల్స్ రివిజన్ కొరకు అడుగుతున్నారు. 1969 సంవత్సరంలో ఎలక్ట్రిసిటీ బోర్డుతో యూనియన్స్ వారు ఎగ్రిమెంటు చేసుకున్నారు. ఆ సెటిల్ మెంటు 31-3-1985 తేదీనాటికి ఎక్స్‌పైర్ అయినది. 1-4-1985 నుంచి పే రివిజన్ చేయాలి. ఎన్నో రోజులనుంచి దానిని తిరస్కారం చేసి 1-7-1987 వరకూ పే స్కేల్సు రివైజ్ చేయకుండా ఉన్నందువల్ల ఎంప్లాయీస్ స్ట్రయిక్‌లో దిగినారు. అటువంటి పరిస్థితులలో స్ట్రయిక్ కొంతకాలం జరిగిన తరువాత యూనియన్స్‌లో మైనారిటీ వర్కర్స్‌తో ఉన్న యూనియన్‌ను పిలిచి సెటిల్ మెంటు చేసికొని స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేయించారు. ఇపుడు జరిగిన ఎగ్రిమెంటు ద్వారా రివిజన్ ఆఫ్ పే స్కేల్సు 1-4-1985 నుంచి రావలసినవి 1-7-1987 నుంచి ఒప్పుకోవడం జరిగింది. అందువల్ల యీ రెండు సంవత్సరాల లాస్ వర్కర్సు, ఉద్యోగస్థులు ఒప్పుకోవడంలేదు. ఒకరిద్దరు యూనియన్స్‌తో కలిసి చేసుకున్న లాలోచీ ఎగ్రిమెంటు అనేది ఎగ్రిమెంటు కానేకాదు. కాబట్టి 1-4-1987 నుంచి యిస్తున్న రివిజన్‌ను 1-4-1985 సంవత్సరంనుంచి యివ్వాలి. ఆ విధంగా పెంషన్ బెనిఫిట్స్ కూడా యివ్వాలి. వారు ఇంక్రిమెంట్సు లూజ్ కాకుండా కూడా చూడాలి. ఇంతకు ముందు జంగారెడ్డిగారు కార్మిక మంత్రిగా ఉన్నపుడు ఎంప్లాయీస్‌తో, బోర్డు వారితో కొన్ని మీటింగ్స్ పెట్టుకున్నారు. కాని వారు ఒక ఎగ్రిమెంటుకు రాలేకపోయారు. ఇపుడు ఎంప్లాయీస్‌కు 1-7-1987 నుంచి పేస్కేల్సు యిస్తామనడం మంచిదికాదు. అన్ని యూనియన్స్‌ను కలుపుకొని మంచిగా ప్రభుత్వం ఒక ఎగ్రిమెంటు ఎంప్లాయీస్‌తో రావాలని కోరుతున్నాను.

شری ابراهیم بن عبدالله مسقطی :- جناب اسپیکر صاحب ابھی منسٹر صاحب نے فرمایا کہ ہڑتال ختم کردی گئی ہے اور سب لوگ ڈیوٹی پر رجوع ہوچکے ہیں۔ مگر ہڑتال کے تمام لوگ ڈیوٹی پر رجوع نہیں ہوئے ہیں بلکہ ابھی ۲۰ ہزار لوگ ہڑتال پر ہیں۔ دوسری بات یہ ہے کہ منسٹر صاحب نے فرمایا کہ پانچ ملازمین کو جو معطل کردیئے گئے تھے انہیں بحال کردیا گیا ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ ۲۳ ملازمین کو جو معطل کیا گیا تھا انہیں بھی بحال کردیا جانا چاہئیے۔ منسٹر صاحب نے کہا کہ جو ملازمین ہڑتال پر تھے ان دنوں کو رخصت میں شامل کرلیا جائیگا۔ میں آپ سے گذارش کرتا ہوں جو این جی اوز جتنے دن ہڑتال پر تھے ان ہڑتال کے دنوں کو رخصت میں شمار کرکے انہیں بھی تنخواہ دیدی جائے۔

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, యీ విద్యుచ్ఛక్తి ఎంప్లాయీస్ సమ్మె విషయంలో ప్రభుత్వం ఒక ప్రధానమైన అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ఇది మేనేజిమెంటుకు, కార్మికులకు, ఉద్యోగస్థులకు మధ్య ఉన్న సమస్య. విద్యుచ్ఛక్తి బోర్డు ప్రభుత్వరంగ సంస్థ. కాబట్టి ప్రయివేటు రంగానికన్నా ప్రభుత్వరంగ మేనేజిమెంట్లు తగుశ్రద్ధ తీసుకొని తమయొక్క సిబ్బందికి కావలసిన సౌకర్యాలు

యిచ్చి వారితో సత్ సంబంధాలు నెలకొల్పుకోవాలి. ఆ విధంగా ప్రయివేటు రంగ సంస్థలకు ఆదర్శంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉండాలి. కాని యీ విద్యుచ్ఛక్తి బోర్డువారు వ్యవహరిస్తున్న తీరువల్ల చాలా నష్టం వస్తున్నది. ఇపుడు యూనియన్స్‌తో చేసుకున్న ఒప్పందం స్ట్రయిక్ ప్రారంభం కాకముందే చేసుకుని ఉంటే బాగుండేది. ఇపుడు రికగ్నైజ్డ్, అన్ రికగ్నైజ్డ్ యూనియన్స్ ఉన్నందు వల్ల అన్ని యూనియన్స్‌తో ప్రభుత్వం సంప్రదింపులు జరిపే విధంగా చూడాలి. ఇపుడు యీ సమ్మె విరమణకు కొందరు అంగీకరించారు. కొందరు అంగీకరించ లేదు. సమ్మెలో బాధపడేవారు ఎన్. ఎం. ఆర్. వర్క్ చార్జ్ ఎంప్లాయిస్ అయితే వారికి ఏమీ యీ సెటిల్‌మెంటు వల్ల పరిష్కారం కావడం లేదు. పై స్కేలుస్‌లో ఉన్న పెర్మనెంటు ఎంప్లాయీస్‌కు లాభం కలుగుతోంది. కాబట్టి మిగతా ఎంప్లాయీస్‌తోపాటు యీ ఎన్. ఎం. ఆర్., వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయీస్‌కు తగు ప్రాముఖ్యము యివ్వాలని కోరుతూ సెలవుతీసు కుంటున్నాను.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :—అధ్యక్షా, విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికులు ఫస్ట్ జూలై నుంచి సమ్మెలో ఉన్నారు. 40 వేల మంది దాకా సమ్మె చేస్తున్నారు. అయినా వారిని గురించి ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉంది. డాక్టర్లు సమ్మె చేసారు. ఎన్.జి.ఓ.లు సమ్మె చేసారు. ఇప్పుడు కార్మికులు ఇన్ని రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం ఒక ప్రైవేటు మేనేజ్‌మెంట్ మాదిరిగా వారి సమస్యల పరిష్కారానికి ఆలోచించకపోవడం శోచనీయం. ఎలక్ట్రిసిటీ బోర్డు మంచి లాభాలు గడించినా కార్మికుల కోర్కెలను తీర్చడంలో ఎందుకు వెనుకాడు తుందో అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—కొంతవరకు సాల్వ్ అయిపోయింది. సంజీవరెడ్డి గారితో చర్చలు జరిపాక కార్మికులు సమ్మె విరమించుకొన్నట్టు ప్రభుత్వం ప్రకటనచేసింది. మీకు అభ్యంతరం ఎందుకుండాలి?

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :—ఇన్ని రోజులపాటు స్ట్రయిక్‌ను ప్రొలాంగ్ చేసి నందున ప్రజలకు, కార్మికులకు ఇబ్బంది కలిగింది. ప్రవేటు మేనేజ్‌మెంట్ మాదిరిగా వ్యవహరిస్తోంది ప్రభుత్వం.

మిస్టర్ స్పీకర్ :—మీకు మంత్రిగా కూడా అనుభవం ఉంది. మీ హయాములో ఎన్ని యూనియన్స్ డిమాండ్స్‌ను పుల్‌ఫిల్ చేశారు ?

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :—స్ట్రయిక్ చేస్తే మా ప్రభుత్వం ఊరుకోలేదు, పిలిచి మాట్లాడాము.

మిస్టర్ స్పీకర్ :—మీ యూనియన్ ఒకటి ఉంది, మీ యూనియన్ డిమాండ్స్ ప్రకారం ఎలక్ట్రిసిటీ బోర్డు ఒక కంక్లూజన్‌కు వచ్చి ఎగ్రిమెంట్ చేసు కొంటే మీకు అభ్యంతరం ఏమి ఉందో చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—మా యూనియన్, మీ యూనియన్ అని కాదు, కార్మికుల సమస్యగురించి మాట్లాడుతున్నాను, రెండు నిముషాలు వినండి.

మిస్టర్ స్పీకర్ :—జనార్ధన్ రెడ్డిగారూ, కొన్ని విషయాలలో వాస్తవంగా పోవాలి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—మూడు యూనియన్స్‌తో అయిన ఎగ్రిమెంట్ వివరాలు టేబుల్‌పై పెడతారా ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి :—పెడతాను. అధ్యక్షా, విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల సర్వీసులను అత్యవసర సర్వీసులుగా గుర్తించి కార్మిక సంఘాలవారు సమ్మె నోటీసు ఇవ్వకపూర్వమే మూడు రికగ్నైజ్డ్ యూనియన్స్ వుండగా, వారితోచర్చించి అందులో రెండు యూనియన్ల వారితో సమ్మెకు పూర్వమే చర్చించి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. 26–5–87 న 1104 యూనియన్‌తో ఒప్పందం జరిగింది 30–6–87 న తెలుగునాడు కార్మిక సంఘంతో ఒప్పందం జరిగింది. కేవలం 327 యూనియన్‌వారు మాత్రమె సమ్మెలో పాల్గొన్నారు. ఈ 1104 యూనియన్‌లో స్ప్లిట్ అయిన చిన్న వర్గంమాత్రం వారితో కలిపి సమ్మెలో పాల్గొనడం జరిగింది. అయినప్పటికీ లాయల్ ఎంప్లాయీస్, అధికారులతో రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసి ప్రజానీకానికి ఏవిధమైన అసౌకర్యం కలగకుండా సాధ్యమైనంతమేరకు అంతరాయంలేకుండా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగింది. అయినా తిరిగి నిన్న మేజర్ యూనియన్‌గా వున్న 327 యూనియన్‌తో కూడా సంప్రదించి వారితో కుదిరిన ఒప్పదం ప్రకారం కొన్ని రాయితీలు కల్పించడం జరిగింది. ఈ విధంగా మూడు రికగ్నైజ్డ్ యూనియన్స్ వారితోనూ ఒప్పందం కుదిరింది కాబట్టి ఇప్పుడు ఏ విధమైన అటంకంలేకుండా ఉంటుంది. ఇక నామినల్‌గా వున్నవారు కొందరు ఈ మధ్యన చేరడానికి ప్రయత్నం చేస్తార. వారికి ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే సంప్రదించడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తానని సభాముఖంగా హామీ ఇస్తున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—చనిపోయిన, రిటైర్ అయినవారి స్థానాలను భర్తీ చేయాలనేది వారి డిమాండ్స్‌లో ఒక అంశం. అది కన్సిడర్ చేసారా ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి :—అది ఇదివరకు ఉండవచ్చుగాని ఈ ఒప్పందంలో మాత్రంలేదు. తీసివేయబడిన 24 మందిలో 6 మందినీ తీసుకోవడం జరిగింది. విద్రోహ చర్యలకు పాల్పడని వారందరనీ తీసుకోవాలని ఉంది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—చనిపోయిన, రిటైర్ అయిపోయినవారి స్థానాలను భర్తీ చేయడం లేదు. దీనివల్ల చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేయవలసి వస్తోంది. అందువల్ల ఆ ఖాళీలను భర్తీ చేస్తారా?

శ్రీ ఎన్. రాజిరెడ్డి :—దీనిలో ఆ వివరాలు లేవు, నేను తెలుకొని రేపు చెపుతాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :—వేకెన్సీలు ఫిలప్ చేస్తే ప్రాబ్లం సాల్వ్ అవుతుంది.

శ్రీ ఎన్. రాజిరెడ్డి :—వేకెన్సీలు ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాం.

Mr. Speaker :—All the Papers to be laid on the Tabie are deemed to have been laid on the Tablc of the House.

Audit Report of the Andhra Pradesh State Financial Corporation for the year 1985-86. 11-00 a.m.

"A Copy of the Audit Report on the working of the Andhra Pradesh State Financial Corporation for the year 1985–86, in compliance with Section 37 (7) of the State Financial Corporation Act, 1951.".

Notifications of ru'es under sub-section (2) of sec. 92. of the A. P. Mandal Praja Parishads, Zilla Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986.

"Copies of the following notifications with which certain rules have been made as required under sub-section (2) of section 92 of the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986."

| Sl. No. (1) | G. O. Ms. No. (2) | Date of Publication in the Gazette. (3) |
|---|---|---|
| 1. | G.O. Ms. No. 210, PR & RD (Mandal-I) Department Dt. 18-3-1987. | 20-3-1987 |
| 2. | G.O. Ms. No. 211, PR & RD (Mandal-I) Department Dt. 18-3-1987 | 20-3-1987 |
| 3. | G.O. Ms. No. 218, PR & RD (Mandal-I) Department Dt. 24-3-1987. | 26-3-1987 |
| 4. | G. O. Ms. No. 315, PR & RD (Mandal-III) Department Dt. 14-5-1987. | 18-5-1987 |
| 5 | G.O. Ms. No. 345, PR & RD (Mandal-I) Department Dt. 26-5-1987. | 27-5-1987 |

Amendments to the A. P. Probation of Offenders Rules, 1963.

"A copy of the amendments to the Andhra Pradesh Probation of offenders Rales, 1963 issued in G. O. Ms. No. 35 Home (Pri-B Desk) Department Dated 3-2-1987 as required under sub-section (3) of Section 17 of the Probation of Offenders Act, 1958."

G. O. Ms. No. 286, F. A. H. & F. (Dairy-II) Department Dated 18-7-1986.

"A copy of the order issued in G. O. Ms. No. 286, F.A.H.&F. (Dairy-II) Department Dated 18-7-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required Clause (6) of Article 371-D of the Constitution of India."

Mr. Speaker:—All the Calling Attention matters posted for to-day will be taken up to-morrow i. e., on 21st July, 1987.

I adjourn the House for tea for 10 minutes.

The House at 11-05 a. m. adjourned for tea.

The House reassembled at 11.15 a. m.

(Mr. Deputy Speaker in the Chair)

## Annual Financial Statement (Budget) for 1987-88 (General Discussion)

11-15 a.m. శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు (వినుకొండ):—అధ్యక్షా, ఈ మధ్య కోఆపరేటివ్ సొసైటీస్ యొక్క ఎలక్షన్స్ జరిగాయి. దాని గురించి కూడా ఫైనాన్స్ మినిస్టరుగారు వారి స్పీచ్‌లో ఇలా చెప్పారు—"To eliminate bogus membership in co-operative societies, for the first time, photo identity cards were given to all members of co-operative societies. This will eventually facilitate elimination of non-bonafide members from co-operatives."

Further he said, "The Co-operative elections are a reaffirmation of our faith in democratic processes and establishment of institutions which are genuinely owned, controlled and maintained by the people and for the people ఇవన్నీ కూడా వాస్తవ విరుద్ధంగా ఉన్నటువంటివాటిని వీరు చెప్తున్నారు. వాటిని ముంచుకు చడం జరిగింది. ప్రధానంగా, ఈ సొసైటీల్లో అంతకుముందు ఉన్నటువంటి వాటిని కూడా తీసేసి ఏమి చేశారు? ఇంతకు ముందు ఉన్నటువంటి సొసైటీ మెంబర్సు ఎవరుండేవారంటే, దానిలో లోను తీసుకున్నారు, వ్యవసాయదారుడు, కాస్తో కూస్తో పొలం ఉన్నవారు మెంబర్లుగా ఉండేవారు అలాగే ల్యాండు మార్టిగేజ్ బ్యాంకులో మెంబర్లుగా ఉండేవారు. ఇవన్నీ కలిపామని చెప్పారు. ఒక్క గుంటూరు జిల్లాలో తీసుకుంటే, దాదాపుగా 337 సొసైటీలు ఉంటే, ఇవాళ వాటిని 275కు దించారు. ఈ సొసైటీస్‌ను ఫారమ్ చేసేటప్పుడు కూడా పక్షపాతంతో చేయడం జరిగింది. ఇప్పుడు మెంబరుషిప్ ఎంత అయ్యారంటే, 81 లక్షల 80 వేలు. ఒక్క గుంటూరు జిల్లాలో ఈ 275 సొసైటీలలో ఉన్నారు. మా జిల్లాలో మొత్తం 19 మంది ఎం. ఎల్. ఏ.లు ఉన్నారు. 19 లక్షలు మాత్రమే ఓటర్సు ఉన్నారు. అలాంటిది, 81 లక్షల 80 వేల మందిని ఓటర్సు చేశారు, ఇది ఎలా జరిగింది? డబ్బు కూడా ఎంత వసూలు చేయడం

జరిగింది. 88 లక్షల మంది దగ్గర మెంబర్‌షిప్ ఫీజు వసూలు చేయడం జరిగింది, అంతకు ముందు 2 లక్షలు ఉండేది, ఇప్పుడు 88 లక్షలకు వచ్చింది. షేర్ క్యాపిటల్ పేరుతో, ఇది ఏ పద్ధతిలో జరిగిందంటే ఊళ్లో ఎంత మంది ఉన్నా వారికి పొలం ఉందా లేదా అనేది సంబంధం లేదు. వీరందరిని కూడా ఓటర్స్ లిస్టులో చేర్చుకోవచ్చని గవర్నమెంటు వారు చెప్పారు. దాని ప్రకారంగా అనేక ఊర్లలో లేని ఓటర్సును కూడా పరాయి వారిని, పరాయి ఊరు వారిని పలు ఫోటో ఓటర్సుగా చేశారు. ఫోటో కార్డ్సు కూడా ఎలా తీశారంటే, ఒక ప్రక్క ఒక నాయకుడు, ఇంకొక ఫోటోలు తీస్తున్నారు. కార్డ్సు ఓటర్సుకు ఇవ్వలేదు. అక్కడ పేడ్ సెక్రటరీ ఉంటారు, పర్సన్ ఇంఛార్జిని పెట్టుకుని నాలుగు రోజులు ఒక నాయకుడు, నాలుగు రోజులు ఇంకో నాయకుడి చేతిలో పెట్టుకుంటారు. ఈ విధంగా ధారుణాతిధారుణాలు ఈ సొసైటీ మెంబరు షిప్‌లో జరిగాయి. ఈ కార్డులన్నీ చేతిలో ఉంచుకుని ఓటర్ల చేతికి ఇవ్వకుండా ఉండడం ఈ విధంగా జరిగింది. కాబట్టి, ఇలాంటి ఓటర్స్ లిస్టును నిజమైన ఓటర్సు లిస్టుగా మీరు భావిస్తున్నారా? న్యాయమైన ఎలక్షన్స్ అనడానికి వీలు ఉందా? రాష్ట్ర ప్రభుత్వపాలసీకి ఇది గౌరవం తెచ్చే ఎలక్షన్స్ అని భావిస్తున్నారా? అని ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. 369 సొసైటీల్లో 90 సొసైటీలు కూడా నష్టాలలో నడుస్తున్నాయి. ఇది న్యాయంగా లేదని జూలై నుంచి 45 రిట్ పిటిషన్లు హైకోర్టుకు వెళ్ళాయి. ఓటర్సును చేర్చుకునే దానిలో పొరపాటు జరిగింది చేర్చుకోవడం కోసం టైమ్ ఇవ్వలేదనే అభిప్రాయం ఉంది సొసైటీలో ఉన్న మెంబర్సు కూడా వందకు 95 మంది జెన్యూయన్ మెంబర్సు కాదు. అలాగే, పంచాయతీరాజ్ గురించి ఒక్క మాట కూడా ఇంతవరకు లేదు. జూన్ రెండవ తేదీకి సర్పంచ్‌ల టైమ్ అయిపోయింది. 1986 జూన్ వరకు అయిపోయింది, అప్పటి నుంచి ప్రభుత్వం వారు అదే కేటగిరిగా ఉపయోగించుకుని మెంబర్సుగా కొనసాగిస్తున్నారు. దీనికి ప్రభుత్వం వారు సూచిస్తుంది ఏమిటంటే, Gram Panchayat....is the viable size of the best unit of the administrative structure at the village level. ఇది కూడా గవర్నమెంటు వారి పాలసీకి, ప్రభుత్వ పార్టీ పాలసీకి పూర్తి విరుద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మండలాలు పని చేస్తున్నాయి. ఈ ప్రజా మండల పరిషత్తులో ప్రెసిడెంటు అయ్యారు. అక్కడ ఉన్న సభ్యులు ఎవరంటే, ఇంతకు ముందు పాత చట్టం క్రింద ఉన్న సర్పంచులు మెంబర్లుగా ఉన్నారు అక్కడ ప్రెసిడెంటుగా ఎలెక్టు అయిన మండల పరిషత్తుకు మెజారిటీ ఉండడం లేదు వరుసగా అన్ని వీగిపోతున్నాయి. 5 మండలాలలో వరుసగా వీగిపోతున్నాయి. ఆ మండల ప్రెసిడెంటు ఏమీ చేయలేరు. సర్పంచ్ టైమ్‌కు వచ్చేవారు కాదు. దీని విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ప్రజల తరఫున ఎన్నుకున్న మండల ప్రెసిడెంటుకు వాస్తవంగా అక్కడి బాడీలో మెజారిటీ ఉంటుందనే గ్యారంటీ లేదు. చెప్పలేని పరిస్థితి ఉంది. రెండవది—ఇవాళ ఉన్న సర్పంచులు అందరు కూడా, ఏ కాస్త పని జరగకుండా అవుతూ ఉన్నారు. ఇలాగే కొనసాగించే పక్షంలో మండలాల గతి ఏమిటి?

వారికి ఇచ్చింది కూడా ఏమిటంటే—25 వేలు, 50 వేలు మందివుంటే. ద్యూ. టీ చెప్పిన ఇస్తే వారి కార్యక్రమాలు ముందుకు పోయేటటువంటివి లేదు. ప్రభుత్వం వారి యొక్క పంచాయతీ రాజ్ పాలసీ ఏమిటంటే-ప్రజల దగ్గరకు ప్రభుత్వాన్ని తీసుకుపోవాలని చెప్పుతున్నారు. Our Government are committed to democratic decentralisation of administration. అని చెప్పుతున్నారు. డీసెంట్రలైజేషన్ అనే పేరుతో ఇంతకు ముందు ఉన్న సమితులను మండలాలుగా చేయడం జరిగింది. ఈ మండలాలు వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ వ్యవస్థ రూపురేఖలను మార్చాలనే ఉద్దేశ్యం ఉంది. ఇవ్వాళ పంచాయతీలు ఏ స్థితిలో ఉన్నాయి? 400, 500, 2000 5000 జనాభా ఉన్న పంచాయతీలు ఉన్నాయి. వయబుల్‌గా ఉండే యూనిట్‌ను చేస్తామని అన్నారు. దానికి చాలా కాంట్రాడిక్షన్ ఉంది. ఈ పంచాయతీలను ఉంచి, ఆ పంచాయతీలను చిన్న పంచాతీలు అయినప్పుడే ప్రజలకు దగ్గరగా అవుతుంది వారు బాధలు చెప్పుకోవడానికి వీలుగా వుంటుంది. వయబుల్ అంటే, వారిని పోషించడానికి సెల్ఫ్ సఫిసియెంట్‌గా ఉండాలి. ఏ పంచాయతీ కూడా సెల్ఫ్ సఫిసియెంట్‌గా లేదు. నిధులు ఇచ్చేట్లుగా చూడాలి. ఈ పంచాయతీలను మీ పాలసీ పేరుతోగాని, మరొక పేరుతో కలపడం భావ్యం కాదు.

11-25 a.m. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి యిప్పటికే ఒక అపప్రథ వుంది, ఉన్న యిన్‌స్టిట్యూషన్స్ అన్నింటినీ పూర్తిగా తీసివేసి, క్రొత్త పేర్లు పెట్టాలి, క్రొత్త వాటిని చేయాలనే సదుద్దేశం, తాపత్రయం వుంటే వుండవచ్చును. ఈ విధంగా చిన్న పంచాయతీలను, పెద్ద పంచాయతీలను, ఉపమండలాలకు కలిపినందువల్ల ప్రజలకు చాలానష్టం కలుగుతుంది. పెద్ద ఊరి వారు వారి ఊరు గురించే ఆలోచిస్తారు, చిన్న ఊరిని గురించి ఆలోచించి పట్టించుకోరనే విషయం మనం చూస్తూనేవున్నాము. ఇప్పటివరకు అనేకసార్లు సమితులలో అదేవిధంగా జరిగింది. మేజర్ పంచాయతీలలో అదే జరుగుతుంది. చిన్న ఊర్లను ఎవరూ పట్టించుకోను. పంచాయతీలకు ఎన్నికలు జరుపుతామని హైకోర్టులో వాగ్దానం కూడా చేశారు. తక్షణమే పంచాతీలకు ఎన్నికలు జరుపవలసిందిగా మనవి చేస్తున్నాను. గత ఏప్రిల్ 18వ తేది నాడు ముఖ్యమంత్రిగారు తమ నివాసగృహం దగ్గరకు కరస్పాండెంట్స్‌ను, ప్రెస్‌ను పిలిపించుకొని, గ్రామాలన్నింటిలోను ఉచితంగా వీధి దీపాలకొరకు కరెంట్ యివ్వబడుతుందని, పబ్లిక్ వాటర్ సిస్టం గ్రామాలలో కూడా ఉచితంగా యివ్వడం కొరకు ప్రవేశపెడదామనీ చెప్పారు. చెప్పిన మరునాడే, 14వ తారీకు నాడు 60 శాతం కరెంట్ కోత విధిస్తున్నట్లుగా పేపర్లలో వచ్చింది. దానికి, దీనికి ఎంత తేడా వుందో చూడండి. మూడు, నాలుగు నెలలుగా ఎక్కడ కరెంట్ లేదు. చిన్న యూనిట్స్ నుండి పెద్ద యూనిట్స్ దాకా యిబ్బందులకు గురి కావలసి వస్తున్నది. ఎక్కడయితే హరిజనవాడలు, గిరిజన వాడలు వున్నాయో, అక్కడంతా కూడా ఉచితంగా కరెంట్ యిచ్చే విధంగా యిప్పటికయినా చూడవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఎక్కడయితే హౌసింగ్ కాలనీలు వస్తాయో అక్కడంతా ఉచితంగా కరెంట్

యివ్వండి. బి. సి. కాలనీలకు కరెంట్ యిస్తామన్నారు. కానీ అమలు జరుగ లేదు. బి.సి., యస్.సి., యస్. టి. కాలనీలు, క్రొత్తగా వచ్చిన వాటికి యిప్ప టికే వచ్చిన వాటికి కరెంట్ యివ్వాలని, గ్రామాలలో వున్న వాటర్ సిస్టంకు, పంప్ సెట్లకు కరెంట్ యివ్వాలనీ కోరుతున్నాను. గ్రామాలలోని వారు కరెంట్ ఛార్జెస్ కట్టుకోలేరు. మా తాలూకాలలో ఉప్పలపాడు మొదలగు గ్రామాలు, 20 సంవత్సరాలుగా కరెంట్ వుండి కూడా వీధి లైట్లు లేకుండా వున్నాయి. వీధి లైట్లకు కరెంట్ యిచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే చేయాలి. ఆర్.టి.సి. బస్‌లు లాభాలలో నడుస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికి కూడా ఆర్.టి.సి. రూట్లలో విపరీతంగా ప్రయివేట్ వెహికిల్స్, ప్రయివేట్ బస్‌లు నడుస్తున్నాయి. నల్లగొండ జిల్లాకు సంబంధించి లెక్కలు సేకరించడం జరిగింది. అక్కడ 74 టాక్సీలు, 123 ప్రయివేట్ బస్‌లు నడుస్తున్నాయి. వీటి వల్ల ఆర్.టి.సి. ఆదాయం రూ. 30 లక్షలపైగా తగ్గుతున్నట్లు తెలుస్తున్నది. టాక్సీ లలో 7 గురు ప్యాసింజర్స్‌ను తీసుకు వెళ్లడానికి వీలు వుండగా 20 నుండి 30 మందిని తీసుకువెడుతున్నారు. మహబూబ్‌నగరం, మెదక్, కరీంనగర్, రంగా రెడ్డి జిల్లాలలో చాలా దారుణంగా, ఆర్.టి.సి. రూట్లలో ప్రయివేట్ బస్‌లు, టాక్సీలు తిరుగుతూ వుండడం వల్ల నెలకు ప్రభుత్వానికి రూ. 30 నుండి రూ. 40 లక్షల దాకా ఆదాయం రాకుండా పోతున్నది. 123 ప్రయివేట్ బస్‌లు ప్రభుత్వ రూట్లలో నడుస్తున్నాయి. ఆ విధంగా ఆర్.టి.సి. రూట్స్ వున్న ప్రతి చోటా ప్రయివేట్ బస్‌లు విచక్షణారహితంగా తిరగడం వల్ల ఆర్.టి.సి. బస్‌లు నష్టాలతో నడుస్తున్నాయి. ఆర్.టి.సి. బస్‌లు వివిధ టౌన్స్‌ను కలుపుతూ నడుస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమంలో భాగంగా గ్రామాలను కలుపుతూ ఆర్.టి.సి బస్‌లను వేయాలి.

స్త్రీల విషయంలో మనం అనేక చర్యలను తీసుకున్నాము. ప్రభుత్వం ఈ నగరంలో మహిళా కోర్టును కూడా ఏర్పాటు చేసింది. కానీ ఆ కోర్టు దేని మీద ఆధారపడి నడుస్తున్నది? ఈనాడు అనేక ఆత్మహత్యలు, వరకట్నాల పేరుతో అనేక మంది ఆడవారు చనిపోవడం జరుగుతున్నది ఒక్కరి మీద కూడా చర్య తీసుకోవడానికి వీలు కలుగడం లేదు. ఐ.పి.సి. 498 క్రింద 3 నుండి 10 సంవత్సరాల దాకా శిక్ష వేయడానికి వీలు వుంది. కానీ ఇన్‌వెస్టిగేషన్ ప్రోపర్‌గా వుండాలి ఢిల్లీ, బొంబేలలో డి.యస్.పి. క్రింద ఇన్‌వెస్టిగేషన్ కొరకు శాఖను ఏర్పాటు చేశారు మహిళా కోర్టులలో కూడా ఛార్జ్‌షీట్ ఫైల్ చేయడానికి ఆ విధంగా చేయాలి. ఇక్కడ కూడా ప్రత్యేకంగా ఒక యస్.పి. క్రిందనో, డి యస్.పి. క్రిందనో ఇన్‌వెస్టిగేషన్ ఏజన్సీని ఉపయోగించే పక్షంలో మాత్రమే మహిళలకు ఎక్కువగా ఉపయోగపడుతుందని ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాను. ఆస్తిలో స్త్రీలకు హక్కు ఇచ్చినప్పటికీ, అనేక రకాలుగా చేసి నప్పటికి, కోర్టులలో వారికి న్యాయం జరగాలంటే, వెంటనే వారి మీద జరిగిన అత్యాచారాలకు తగిన విచారణ జరిపే ప్రోపర్ ప్రయివేట్ ఏజన్సీ వుండాలి. ఆ ఏజన్సీలో మహిళా అధికారి వుండాలి. లేని పక్షంలో న్యాయం జరుగదు. 11–30 a.m.

ఇప్పుడున్న ప్రకారం ఇష్టం అయితే కేస్ పెట్టవచ్చు, లేదంటె లేదు. సెక్షన్ 307, సెక్షన్, 498, ఆఖరుకి సెక్షన్ 302 క్రింద మర్డర్ కేస్‌ల విషయంలో అయినా, కావాలంటే కేస్ పెట్టవచ్చు, లేదంటే కేస్ పోయేలా కూడా చేయవచ్చు. ఇండియన్ పీనల్ కోడ్ ఆ విధంగా వుంది. కనుక ప్రత్యేకంగా మహిళా అధికారికి యిన్‌వెస్టిగేషన్ శాఖను అప్పగించాలి. హైదరాబాదులో మాత్రమే మహిళా కోర్టును పెడితే మహిళలకు ఎక్కువ ఉపయోగ పడదు. ప్రతి జిల్లాలోను మహిళా కోర్టు వుండవలసిన అవసరం వుంది. కావాలంటే కొంత తతిమా కోర్టుల వర్క్ కూడా వారికి అప్పగించవచ్చు. బొంబాయిలో కూడా యిందుకొరకు ప్రత్యేకమైన విభాగం వుంది. 1986లో ఏర్పాటు చేశారు. ఢిల్లీలో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ క్రింద నలుగురు లేడీ ఆఫీసర్స్‌తో ఒక శాఖను ఏర్పాటు చేశారు.

అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ విషయంలో గత ఏప్రిల్‌లోనే ప్రభుత్వంవారు దాన్ని రద్దు చేయాలంటూ నిర్ణయం తీసుకోవడం చాలా అన్యాయం. హైకోర్టు స్థాయిలో వున్న అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను తీసివేయాలని అనుకోవడం దారుణం. అది పట్ సూత్ర పథకంలో ఒక భాగంగా వుంది. దాన్ని తీసివేయడం వల్ల విపరీతమైన నష్టాలు జరుగుతాయి. అనేకరకాలుగా ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టడానికి అవకాశం వుంటుందని కనుక రద్దు చేయకూడదని మనవి చేస్తున్నాను.

ఎ సి బి. దాడుల విషయం తీసుకుందాము. ఆ యొక్క దాడులు అవసరమే. న్యాయానికి అవి చాలా, చాలా అవసరం. కానీ ఆ దాడులు పెద్దవారి విషయంలో చేస్తే బాగుంటుంది. సూర్యప్రకాశరావు గారనే డి.ఎ.జి. గారి మీద ఈ మధ్య దాడి చేయడం న్యాయమే. ఇంతకుముందు ప్రొహిబిషన్ కేసులను సంవత్సరానికి యింత నంబర్ చూపించాలంటూ దాడులు చేసే వారు. అలాంటి దాడులు జరుగుతున్నాయి. ఉద్యోగస్థులలో ఆత్మస్థైర్యం తగ్గిపోతుంది. పని చేయడం తగ్గి ఏ రోజు ఏమి జరుగుతుందో అనే పరిస్థితి ఏర్పడింది. కనుక పూర్తిగా విచారించి దాడులు చేయవలసి వుంటుంది. రాజకీయ అండ లేనిదే ఏ అధికారిపైకి వెళ్లడు. సూర్యప్రకాశరావు గురించి పత్రికలలో రావడం జరిగింది. 1980 నుండి అతను రాజకీయమైన అండదండలతో తన అవినీతి కార్యకలాపాలను నిరాపాయంగా విస్తృతంగా కొనసాగించాడు. డి.ఎ.జి. కావడానికి వీలు లేకపోయినప్పటికి, అనేక రకాలుగా ప్రమోషన్స్ పొందాడు. హౌస్ సైట్స్ ఇంకా అనేక రకాలైన ఆస్తులను సంపాదించాడు. ఇంకా యిలాంటి వారు అనేకమంది వుండవచ్చు. ఇలాంటి వారి మీద దాడులు చేయవచ్చు. అంతేకానీ రూ. 40, రూ. 50, రూ. 100 ఇలాంటి గురించి చూడకూడదు.

11.35 a.m. ఈవేళ 'తెలుగు సమాచారం' అనేది ఉంది. ఇది ప్రభుత్వానికి గౌరవం తీసుకు రాదు. ప్రత్యేకంగా రామారావుగారికి గౌరవాన్ని తీసుకురాదని నేను మనవి చేస్తున్నాను. ఎన్నడూ లేనంతగా 2.80 లక్షల ప్రింటు ఆర్డర్ ఇచ్చారని మాకు ధాఖలాలు ఉన్నాయి. ఇంతకుముందు కాంగ్రెస్ వారు రు. 80 లక్షలు

రు. 90 లక్షలు ఖర్చు పెడుతూ ఉంటే వీరు రు. 2 కోట్లు, రు. 3 కోట్లు ఖర్చు పెట్టడమే కాకుండా 2,70 లక్షల ప్రింటు ఆర్డర్ ఇచ్చి దీనిని ఉచితముగా పంచి పెడుతున్నారు. కేవలం రామారావు గారిని, ప్రభుత్వాన్ని నిత్యం ప్రజలకు తెలిసేటట్లు చేయడానికి, ప్రచారం కోసం చేస్తున్నారని, ఈ సైదులు అనే ఆయన 'హి ఈజ్ సెల్లింగ్ రామారావు' ఇలాంటి వాదనలు ఉన్నాయి. ఇది మంచి పద్ధతి కాదు. ఈ విధంగా ప్రభుత్వం తరపున కాకుండా కొద్ది స్థాయిలో ఆర్ట్ పేపర్ లో అచ్చుకం అయేంత వరకు, అలాగే ప్రభుత్వ లైబ్రరీలు వగైరాలు కొనడానికి వీలైనంత వరకు తీసుకుంటే బాగుంటుంది. కాని ఇంత భారీ స్థాయిలో ఉండడం వల్ల ఇది వేస్టు పేపర్ మార్కెట్లోకి పోతూ ఉందని మీకు మనవి చేస్తున్నాను. దీని వల్ల ప్రభుత్వానికి కూడా చాలా అప్రతిష్ట వస్తూ ఉంది.

జైళ్ల విషయములో ఎలాంటి సంస్కరణలు తీసుకువచ్చినట్లు కనపడడం లేదు. జైలులో ఉన్న ప్రతి వాడు–He is the child of this society. This society has made him a criminal, therefore, it is the duty of this society to help and reform him. ఈవేళ కాకపోతే రేపు మళ్లీ బయటకు వస్తున్నాడు. అటువంటి వాడిని సంస్కరించడం కోసం ప్రతి రాష్ట్రం కొన్ని సంస్కరణలు తీసుకువచ్చింది. జుడిషియరీలో కూడా సంస్కరణలు తీసుకు రావాలి. ముఖ్యంగా గవర్నమెంటు ప్లీడరులు కాంగ్రెస్ వారి హయాములో ఏ విధంగా రాజకీయంగా గవర్నమెంటు ప్లీడరులు అయ్యేవారో ఇప్పుడు కూడా అదే విధంగా రాజకీయ అండదండలు ఉన్న వారు, అనర్హులైనా కూడా అవుతూ ఉన్నారు. దీని వల్ల అనేక రకాలైన గవర్నమెంట్ కేసులు పోవడానికి కారణం అవుతూ ఉంది.

ఇప్పుడు ఇరిగేషన్ చూస్తే ఇంతకు ముందు రు. 282 కోట్ల చిల్లర ఉంటే ఇప్పుడు రు. 4.78 కోట్ల చిల్లర దాకా పెంచారు. ఈ మైనర్ ఇరిగేషన్‌కు రు. 21 కోట్ల చిల్లర పైనే పెంచారు. ఇది చాలదని మనవి చేస్తున్నాను. ఈ వేళ కమ్యూనిటి వెల్స్ పేరుతో సెంట్రల్ గవర్నమెంటు ఎయిడ్‌తో ఆవ్ ల్యాండ్ ఏరియాస్‌లో వస్తున్నాయి. ఇవి నూటికి 90 జౌట్ అండ్ ఔట్ ఫెయిల్యూర్‌గా కనిపిస్తున్నాయి. ఎ.సి. రూమ్స్‌లో కూర్చొని వారు ప్లాన్స్ వేస్తున్నారు. ఉద్దేశం మంచిదే కావచ్చు. కాని ఒక్కొక్క దాని మీద ఖర్చు పెడుతున్న రు. 60 వేలు, రు. 70 వేలు, ఒకటి రెండు లక్షలు శుద్ధ దండగ. ముఖ్యముగా ఈ వేళ నీరు చాలా తక్కువగా ఉన్న ప్రాంతాలలో కొండ భూములలో మా అయిదు మండలాలలో త్రివ్వుతూ వున్నారు. అతనికి ఇచ్చిన భూమే కొండలు, గుట్టలతో ఉన్న పనికిరాని భూమి. అటువంటి చోట ఒక వేళ నీరు పడ్డా, గింజలు వేసినా రాళ్లు తప్ప రెండోవి పండవు. అనవసరముగా కమ్యూనిటీ వెల్స్ పేరుతో గవర్నమెంట్ నిధులను ఖర్చు పెడుతున్నారు. ఆ డబ్బుతో ప్రక్కన ఉన్నటువంటి చెరువుల నుంచి, కాలువల నుంచి అనేక వాగు వంకల నుంచి నీరు ఇవ్వవచ్చు. మా ఏరియాలో గుళ్లకమ్మ, కల్లేరుల నుంచి నీరు ఇవ్వవచ్చు. దీని వల్ల చిన్న రైతులు ఉపయోగించుకోవచ్చు. కమ్యూనిటీ

వెల్స్ పేరుతో చాలా నష్టం జరుగుతూ ఉంది. అది ప్రధానంగా చూడవలసి వుంది.

హౌసింగ్ కాలనీస్ పేరుతో ఎక్కువగా ఇళ్లు కట్టిన చోట్లలోనే కడుతున్నారు. ఇప్పుడు క్రొత్తవి తీసుకోడానికి వీలులేకుండా ఉంది. ఇప్పటికి ఎక్వయిర్ చేసిన లాండ్ కే ప్రభుత్వం డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రతి సంవత్సరం కొంత లాండ్ తీసుకోవాలి. కాని తీసుకోవడం లేదు. ఇప్పుడు ఎక్కడయినా గవర్నమెంట్ లాండ్ ఉంటే దానినే ఎసైన్ చేస్తున్నారు తప్ప క్రొత్తవి తీసుకోవడం లేదు. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం లాండ్ తీసుకోవాలంటే ముందు భూకామందుకు 80 శాతం మొత్తం పే చేయాలని ఉంది కనుక ప్రభుత్వం తీసుకోవడం లేదు. ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి డబ్బు అడ్వర్ టైజ్ మెంట్లకే సరిపోవడం లేదు. లాండ్ ఎక్వయిర్ చేసి ఎక్కడయితే ఇళ్లు లేవో అన్నది చూసి వాటిని అన్నిటిని వేజెడ్ ప్రోగ్రాముగా పెట్టి చేయాలని మనవి చేస్తున్నాను. ఈ హౌసింగ్ సొసైటీస్ ఇవ్వడం కూడా ఎవరి ఇష్టప్రకారంగా వారు చేస్తున్నారు. అది న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సమరసింహారెడ్డిగారు......

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. శ్రీరాములు :— మాకు సమయం ఇస్తామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— అన్ని పార్టీల నుంచి మాట్లాడారు.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :— ఒక గంట కూర్చుందాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సమరసింహారెడ్డిగారి వైండింగ్ అప్ కి 30, 40 నిముషాలు, ఆ తరువాత ఫైనాన్స్ మినిస్టర్ గారి రిప్లయి ఉంది. దయచేసి కోపరేట్ చేయమని కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— మాకు సమయం ఇస్తామని చెప్పారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు — బడ్జెట్ మీద రిప్లయి ఈ రోజు అయిపోవాలి. మొత్తం బడ్జెట్ కార్యక్రమం వచ్చే నెల 14 లోగా కంప్లీట్ కావాలి. స్పీకర్ గారు వారి కార్యక్రమాలు ఉండి వెళ్లడం జరుగుతోంది. అప్పటికి పూర్తి బిజినెస్ అయిపోవాలి. దయచేసి కార్యక్రమానికి బద్ధులమై నడవాలి. కార్యక్రమం సక్రమంగా జరగనివ్వండని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఏమైనా ఉంటే మళ్లీ డిమాండ్స్ వస్తాయి. అప్పుడు పార్టీకి ఒకరు చొప్పున మెంబర్స్ నుంచి పాయింట్స్ తీసుకొని మాట్లాడవచ్చు.

శ్రీ డి. శ్రీపాదరావు :—డిమాండ్స్ మీద వేరు ఇవ్వడం జరిగింది. రెండు రోజులు టైమ్ ఎందుకు వేస్టయిందో తెలుసు. అది ఎడ్జెస్ట్ చేసుకోవాలి. ఎడ్జెస్ట్ చేస్తామని పోస్ట్‌పోన్ చేశారు. ఇప్పుడు. మాట్లాడవలసిన వారు ఐదారుగురు మెంబర్స్ మాత్రం ఉన్నారు. అరగంట చాలు.

శ్రీ కె.వి. నారాయణరావు :—కాంగ్రెస్ తరపున ఇద్దరు మాట్లాడారు, సి.పి.ఐ. తరపున ఇద్దరు మాట్లాడారు. అయితే రెండు వందల మంది ఉన్న మా పార్టీ వారికి కూడా ఇంకో పది మందికి ఛాన్స్ ఇస్తే ఇంకా నాలుగు రోజులు పడుతుంది. కనుక బి.ఏ.సి. లో తీర్మానించిన ప్రకారం కార్యక్రమం సాగించాలి.

శ్రీ డి. శ్రీపాదరావు :—ముఖ్యమంత్రిగారికి పని ఉంటే ఫైనాన్స్ మినిస్టర్ గారు ఉన్నారు.

శ్రీ వి. శ్రీరాములు :—అమరనాధరెడ్డిగారి మరణం వల్ల సమయం పోయింది. మా పేరు నిన్న లాస్టున ఉంది: ఈవేళ మొదట వస్తుందని అనుకున్నాము. మధ్యాహ్నం రెండేసి గంటలు కూర్చున్న సంఘటనలు ఉన్నాయి. వేరే ప్రోగ్రామ్స్ ఉన్నాయంటే అసెంబ్లి కన్నా ఎక్కువా ఏమిటి ఆ ప్రోగ్రామ్స్ ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అజెండాలో రిప్లయి కూడ ఈవేళ ఉంది.

శ్రీ వి. శ్రీరాములు :—రిప్లయి మధ్యాహ్నము ఇవ్వమనండి.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు—I) :—బడ్జెట్‌కి కేటాయించిన సమయం కొంత వేస్టయింది. ఒక రోజు హాలిడేగా డిక్లెర్ చేశారు. ఆ ఒక్క రోజును కాంపెన్సేట్ చేయవలసి ఉంది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—మెయిన్ అపోజిషన్ పార్టీలో ఇద్దరికి బడ్జెట్ మీద అవకాశం ఇస్తే సరిపోతుందా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—జానీ గారు, శ్రీరాములు గారు దయచేసి కోపరేట్ చేయమని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—మా రిక్వెస్ట్ ఏమిటంటే ప్రజా సమస్యల మీద 11-45 a.m.
ప్రజాప్రతినిధులు మాట్లాడే దానికి తమరు అవకాశం కల్పించాలి. మా పేర్లు వారం రోజుల క్రితమే సమర్పించడం జరిగింది. మాకు అవకాశం ఇచ్చాక రిప్లయి ఇప్పించండి. అధ్యక్షా, ఒక పూర్తి రోజు వృధా కావడాన్ని, పూరించవలసిన బాధ్యత మీకుంది.

శ్రీ ఎ. ధర్మారావు:—ఈ ప్రభుత్వంలో కూడా 30 మందికి అవకాశం ఇస్తున్నారు. అరడజను మందికి మాకు ఇస్తున్నారు.

శ్రీ వి. శ్రీరాములు:— ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. మరొక రెండు గంటలు అదనంగా సమయం ఇస్తే బాగుంటుంది. ముందే మేము పేర్లు ఇచ్చాము. లేకపోతే పట్టు పట్టేవారం కాదు. టైం ఎక్స్‌టెండ్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ నిర్ణయం ప్రకారం ఈ రోజు జనరల్ డిస్కషన్‌పై సమాధానం కావాలి. కనుక అందరూ సహకరించాలి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— ఈ రోజు ఈ చర్చ ముఖ్యం కనుక ఎక్కువ సేపు కూర్చుందాము. టైము ఎందుకు పెంచకూడదు ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ప్రతి డిమాండ్ పైన చర్చకు అవకాశం ఉంది కనుక అప్పుడు మాట్లాడవచ్చును.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— మేము ఎన్నిసార్లు సహకరించలేదు ? జనరల్ డిస్కషన్ మీద కావాలంటే మరొక గంటో, రెండు గంటలో కూర్చుందాము లేదా మధ్యాహ్నం కూర్చుందాము. దీని కోసం ఎందుకండీ పట్టుదల ?

శ్రీ ఎన్.టి. రామారావు:— బి.ఎ.సి. లో అన్ని పార్టీల తరఫున వస్తున్నారు. మాట్లాడుకొని కార్యక్రమం నిర్ణయించుకుంటున్నాము. మనందరం ఏకగ్రీవంగా నిర్ణయించుకున్న కార్యక్రమం. దానిని అమలు చేసుకుందాము. గిలిటన్ అయితే బాగుండదు. మనం ఒక మంచి సాంప్రదాయం నెలకొల్పుదాము. మా పార్టీని కంట్రోల్ చేశాను. ప్రతి వారూ మాట్లాడాలి అంటే టైం సరిపోదు. దయచేసి స్పీకర్‌గారు ఆలోచించాలని కోరుతున్నాను.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— బి.ఎ.సి. నిర్ణయించిన పరిధిలోనే ఈ రోజు దాటకుండా మరొక రెండు గంటలు అదనంగా తీసుకొంటే అందరూ సభ్యులు కవర్ అవుతారు.

మిస్టర్ స్పీకర్:— ఈ రోజు 6 వ రోజు. జనరల్ డిస్కషన్ ఆరు రోజులు. రేపటి నుండి డిమాండ్స్ మీద చర్చ ఉంటుంది. ఎకనామిక్‌గా ఉందాము. మీరంతా సహకరించాలి. స్టాట్యుటరీ ప్రొవిజన్స్ పూర్తి చేసుకోవాలి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరెడ్డి:— స్టాట్యుటరీ ప్రొవిజన్స్ బై పాస్ చేయాలనడం లేదు.

మిస్టర్ స్పీకర్:— జనరల్ డిస్కషన్‌పై 6 రోజులు మాత్రమే చర్చ. ఇంకా 18 రోజులు డిమాండ్స్‌పై చర్చ ఉంటుంది. జనరల్ డిస్కషన్‌పై అందరూ మాట్లాడవలసిన అవసరం లేదు. ఇంకా రెండు గంటల టైం ఉంది. ఆ ప్రకారం క్లోజ్ చేసుకోవాలి. శ్రీ రాములుగారూ మీరు మాట్లాడండి.

శ్రీ వి. శ్రీరాములు:—ఈ పునరావృత విత్త విధానం ద్వారా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెటు తిరోగమన విత్త విధానం తప్ప పునరావృత విత్త విధానం కాదు. ప్రణాళికా బద్ధమైన పనులేవీ సాగకుండా కేవలం అధికారపక్షములో ఉండే వారి పనులు కోసం, అవసరమైన పనులు చేపట్టడానికి పనికి వస్తుందనే స్పష్టమైన ఆలోచన ఉంది. కనుకనే అనేక పాశ్చాత్య దేశాలు ఈ విధానాన్ని నిరాకరించాయి. అయినా మన రాష్ట్రంలో గత వోట్ ఆన్ ఎకౌంట్ వచ్చినప్పుడు రూ. 15 కోట్ల లోటు చూపారు. కానీ మళ్ళీ ఈ బడ్జెటు సమావేశాలు రాకముందే దాదాపు రూ. 216 కోట్ల పన్నులు వేసి ఆ విధంగా గత సంవత్సర లోటు పూర్తి చేసి రూ 15 కోట్లు అదనంగా చూపారు. రూ. 230 కోట్లు సుమారుగా దీనిలో ప్రభుత్వం లోటు చూపించింది. ఈ విధంగా 1982 లో రూ 808 కోట్ల టాక్సు అప్పటి ప్రభుత్వం తెస్తే, ఈ నాడు ప్రభుత్వం రూ. 2,108 కోట్ల పన్నులు 1987 వరకూ ప్రజల మీద వేసి రకరకాల భారాలు మోపింది. నిజంగా టాక్సులు పెంచి, ప్రజలకు అందించే సహాయ సహకారాలు ఏ మేరకు ఉన్నాయి అని లెక్కలు చూస్తే, ఈనాడున్న ధరల సూచికల వివరాలు చెప్పారు. ఆల్ ఇండియా ధరల లిస్టు 7.5 శాతం అయితే, 1987 మార్చి వరకూ మనది 7 9 శాతం ఉంది. అంటే. 4 శాతం ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం భూమికి కూడా పన్నులు ఏల? అంది. తరువాత నీటి పన్ను రూ. 10 ని రూ. 100 చేశారు. నీటి తీరువ రూ. 10 కోట్లకి పెంచారు. భూమికి పన్నెందుకన్న ప్రభుత్వంవారు ఇచ్చిన బడ్జెట్ వాల్యూం 6, పేజి 40, ల్యాండ్ రెవెన్యూ పద్దుల క్రింద రూ. 25 కోట్లు చూపారు. ఇదేమిటి? ఎక్కడ నుంచి కలెక్ట్ చేస్తున్నారో ఆర్థిక మంత్రి చెప్పాలి.

అర్థిక శాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్):—భూమి పన్ను వేరు, నీటి తీరువ వేరు,

శ్రీ వి. శ్రీరాములు:—బడ్జెట్ వాల్యూం 6, ప్రకారం భూమి పన్ను ఏ విధంగా ఎందుకు పెంచవలసి వచ్చింది సమాధానం చెప్పాలి. కోట్లరూపాయల ఓవర్ డ్రాఫ్ట్ ఉంది, మరోకవైపు పనులు పెంచుతూ ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు చేయకపోగా అనేక రకాలుగా చేస్తున్నామని ఈ రాష్ట్ర ప్రభుత్వము చెప్పడంలో అర్థంలేదు, చీటికిమాటికి కేంద్రప్రభుత్వం డబ్బు యివ్వడంలేదు. వారు అలా చేశారు, ఇలాచేశారు మేమి వారికంటే మంచిగా చేస్తామనే పోకడ దురదృష్టకరం. కాంగ్రేసేతర పార్టీగా వచ్చిన ఈ ప్రభుత్వం వారి ఆదర్శాన్ని తీసుకొనే సంప్రదాయం చెడు సంప్రదాయం. బడ్జెటు సమావేశాలు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఇతర సీనియర్ మంత్రులు యిక్కడ ఉండి ప్రతిపక్షనాయకులు యిస్తున్న సూచనలను స్వీకరించి రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నంచేయాలని చెప్పినప్పటికి ముఖ్యమంత్రిగారు గాని ఇతర సీనియర్ మంత్రులుగాని పట్టించుకోవడంలేదు. రెండు సార్లు కోరం కూడా లేకుండా బడ్జెటు చర్చలు సాగడం శోచనీయం. చక్కగా చేస్తున్నామని చెబుతున్న ఈ ప్రభుత్వ కాలంలో తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలు కోకొల్లలుగా

ఉన్నాయి. అలాగే రాయలసీమ విషయంలో కూడా. ఈ మధ్య మెడికల్ సర్వీసెస్సుకు సంబంధించి రాష్ట్రం మొత్తానికి ఒక కమీషనరేట్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణా ప్రాంత పిల్లలకు రావలసిన 47 పోస్టుగ్రాడ్యుయేట్ సీట్లను రాకుండా చేసేపద్ధతి అన్యాయం కాదా ? యింటర్‌మీడియట్ బోర్డును ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు విడివిడిగా పెట్టి పరిపాలనను నిర్వహిస్తున్నారు. మెడికల్ సర్వీసెస్‌కి సంబంధించి రాష్ట్రం మొత్తానికి ఎందుకు పెట్టారో అర్థం కావడంలేదు. ఇలా స్టేటువైడు చేయడంవల్ల తెలంగాణా ప్రాంతంలో ఉన్న అనేక మంది డాక్టర్లకు ఉద్యోగాలు పోయే అవకాశం ఉంది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలవల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1983 నుంచి చూస్తే 38 డిగ్రీ కాలేజీలు 66 జూనియర్ కాలేజీలు పెట్టారు. 66 జూనియర్ కాలేజీలకు 38 డిగ్రీ కాలేజీలకు ఒక్క డిగ్రీ కాలేజీని హైదరాబాదులో ప్రారంభించారు. 7 డిగ్రీ కాలేజీలు ఒక్క చిత్తూరు జిల్లాలోనే ప్రారంభించారు. ఈ విధమైన డిస్క్రిమినేషన్ చూపిస్తు తెలంగాణా ప్రజలకు అన్యాయం చేస్తున్నారా లేదా అని సభాముఖంగా అడుగుతున్నాను. అల్ ఇండియా యావరేజి 27 శాతము అయితే తెలంగాణాలో 22 శాతం ఆంధ్ర ఏరియాలో 32 శాతం మహబూబ్‌నగర్ జిల్లాలో 18 శాతము. గిరిజనులకు పాలిటెక్నిక్సు మూడు ప్రారంభిస్తే మిగతా ప్రాంతాలకు యిచ్చారు. అలాగే హరిజనులకోసం రెండు పాలిటెక్నిక్సు పెడితే తెలంగాణాకు కాకుండా వేరేచోట యిచ్చారు. విద్యారంగంలో తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఉదాహరణగా సభముందు పెట్టాను. శ్రీరాం ప్రాజెక్టు పారంభించి 15 సంవత్సరాలు అయింది. దానిని పూర్తి చేయడానికి ప్రపంచ బ్యాంకు సహాయము తీసుకుంటామని మూడు సంవత్సరాలనుండి చెబుతున్నారు. యిచ్చంపల్లి ప్రాజెక్టు పని ప్రారంభం అయినది అంటున్నారు కాని యింకొక వైపున అక్కడ ఉన్న డివిజన్లను ఎత్తివేసి మరొక చోటకు తీసుకుపోతున్నారు. 600 మందిని అక్కడి నుంచి తరలించే కార్యక్రమం వల్ల 6 పాయింట్ల ఫార్ములాకు వ్యతిరేకంగా చేస్తున్నారు. కరువు ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు రూ. 71 కోట్లు ఎస్టిమేటు చేస్తే 1987 వరకు రూ. 21 కోట్లు మాత్రం ఖర్చు పెట్టారు. ఇది ఎప్పటికి పూర్తి అవుతుంది. నీరు లేని తెలుగు గంగకు రూ. 200 కోట్లు ఖర్చు పెట్టి ఈ ప్రభుత్వం నీరు ఉండి కరువుకాటకాలలో బాధపడుతున్న ప్రాంతం విషయం పట్టించుకొనడంలేదు. అదిలాబాదు జిల్లాలో కడెం ప్రాజెక్టుక్రింద ఒక లక్ష 80 వేల ఎకరాలకు నీరు పారుతుంది. అలాగే వట్టివాగు పోచంపాడు ప్రాజెక్టుక్రింద లక్ష్మికెనాల్. సరస్వతి కెనాలు విషయంలో ఉద్యమం జరుగుతోంది అన్న విషయాలు తెలుసు. ఈప్రాంతం రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి. యిక ఉద్యోగుల ప్రమోషన్స్ విషయం ఇరిగేషన్ డిపార్టుమెంటులో 1966 కన్నాముందు యిచ్చిన ప్రమోషన్స్ ఇల్లిగల్ అని ట్రిబునల్ చెప్పినప్పటికి ఇంతవరకు సవరించలేదు. దానివల్ల జూనియర్లు

సీనియర్లు అయినారు. యిక్కడివారు జూనియర్లు అయినారు ఈ విధంగా ఈ ప్రాంతానికి అన్యాయాలు జరుగుతున్నాయి. హైదరాబాదు నగరానికి మంచి నీరు తీసుకురావలెనని చెబితే ఎక్కడినుంచి తీసుకురావలనే ఆలోచన చేయకుండా ఈ విషయాన్ని ప్రజలకు విడిచిపెట్టారు. ఇది టెక్నికల్ పాయింటు ప్రజల అభిప్రాయానికి ఈ విధంగా విడిచిపెట్టడం శోచనీయమైన విషయం. ఇంజనీర్లు ఏది దగ్గర అవుతుంది ఎంత ఖర్చు అవుతుంది అనేది సజెస్టు చేశారు. దానిని ప్రభుత్వం పరిశీలించాలి తప్ప ప్రజల అభిప్రాయానికి విడచిపెట్టడం అన్యాయం. 6 పాయింటు ఫార్ములాకు వ్యతిరేకంగా 52 వేలమంది ఉద్యోగులున్న తెలంగాణాలో 12 వేలమంది ఉద్యోగులున్న రాయలసీమలో అన్యాయాలను సరిచేయడానికి సుందరేశన్ కమిటిని వేశారు. ట్రిబునల్ యిచ్చిన తీర్పులను అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పుయిచ్చిన తరువాత అసలు ట్రిబునల్‌నే రద్దు చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చిందంటే ప్రజాసామ్య వ్యవస్థలమీద వీరికి ఎంత నమ్మకం ఉందో ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్ :— రీసెంటుగా హైకోర్టు జడ్జిమెంటు యిచ్చింది. Tribunals are not that effective and ultimate. As far as the decisions are concerned, they are not ultimate and they are not the proper authorities to review the rights of the citizens or whatever may be.. 12-00 noon

శ్రీ వి. శ్రీరాములు :— కార్మికుల కర్షకుల సహకారంతో పుట్టిన ఈ ప్రభుత్వము అని చెప్పుకొనే ఈ రాష్ట్ర ప్రభుత్వం వారి విషయంలో ఏమి చేస్తున్నారు. 40 వేలమంది కార్మికులు ఆధారపడిన సర్ సిల్కు ఫ్యాక్టరీ ఓపెను చేయాలంటే మే 1వ తేదీన ఓపెన్ చేస్తామని చెప్పి యింకా ఓపెన్ చేయకుండా మానివేస్తే అడిగే నాధుడులేడు. ఆ ఫ్యాక్టరీకి 5 కోట్లు కావాలని అడిగినప్పుడు ప్రభుత్వము ఒప్పుకోలేదు కాని 15 శాతము 20 శాతము ఎక్సైజ్‌కి టెండరు యిచ్చి ట్యాంకుబండ్ మీద 20 విగ్రహాలు పెట్టారు. పరకాయ ప్రవేశము చేశారు అన్నారు ఒక వైపున డబ్బు లేదంటూ ఆ విగ్రహ ప్రతిష్టకు తెలుగు లలిత కళా తోరణానికి మొత్తం 30 కోట్లు ఖర్చు పెట్టారు. సమాచార శాఖ మీద కాంగ్రెస్ ప్రభుత్వ కాలములో 70 లక్షలు సంవత్సరానికి ఖర్చు పెడితే ఈ ప్రభుత్వము 32 కోట్లు ఖర్చు పెట్టింది. ఈ విధంగా చేయవలసిన అవసరము ఏముంది? ఏ ప్రయారిటీ మీద ఖర్చు పెడుతున్నారు అనేది చూడాలి. విగ్రహాల ప్రతిష్టకు మేము వ్యతిరేకము కాము. తెలుగు లలితా కళాతోరణమునకు వ్యతిరేకంకాదు సర్ సిల్క్ ఫ్యాక్టరీని ఓపెన్ చేయడానికి రూ. 5 కోట్లు కావాలని కోరారు. కాని యివ్వలేదు.

శ్రీ పి మహేంద్రనాథ్ :— తెలుగు సమాచారం గురించి తప్పుడు సమాచారం చెబుతున్నారు. అది నిజం కాదు అన్ని డిపార్టుమెంటుల ప్రకటనలు క్రమబద్ధం చేసి ఒక డిపార్టుమెంటులో చేసినందువల్ల 4 కోట్ల 50 లక్షల ఖర్చు అవుతున్నది. 12-05 p.m

శ్రీ వి. శ్రీరాములు :—ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ క్రింద ఖర్చు పెట్టే డబ్బు గురించి నేను చెబుతున్నాను. ఈ రోజు ఈ ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సర్‌సిల్క్ ఫ్యాక్టరీ తెరవడంలేదు. బాట్లింగ్ ఫ్యాక్టరీ తెరవడం లేదు. బాట్లింగ్ ఫ్యాక్టరీకి 50 కోట్లు ఖర్చు పెడుతున్నది, సీసాలలో సప్లయి చేయవలసిన పాలను ప్యాకెట్స్‌లో, ప్యాకెట్స్‌లో సప్లయి చేయాల్సిన సారాను బాటిల్స్‌లో ఇస్తున్నారు. దేనికి ప్రియారిటీని ఇవ్వాలో ఆలోచిస్తున్నారా అని అడుగుతున్నాను. ఇలా అరక్ త్రాగేవారిని ప్రోత్సహించడం మంచిదా అని అడుగుతున్నాను. ఇలా డబ్బు దుబారా చేస్తూ, ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ ప్రజలను బాగు చేస్తామని చెప్పడం ఎంతవరకు యథార్థమని అడుగుతున్నాను. బాలనాగమ్మ కథలో మాయలమరాఠి ప్రాణం ఏడు సముద్రాల అవతల, ఏదో మర్రి చెట్టు తొర్రలో, రామచిలుకలో వున్నట్లు చెప్పే కథ మాదిరి రెండు రూపాయల కిలో బియ్యం, జనతా ధోవతులు, చీరెలు చూపి ప్రజలకు ఎన్నో చేస్తున్నామని చెబుతున్నారు. ఈ రెంటిని చూపి ప్రజలను ఫూల్స్ చేస్తున్నారా అని అడుగుతున్నాను. రెండు రూపాయల కిలో బియ్యం, దోవతి చీరె, పెన్షన్స్ క్రింద ఈ ప్రభుత్వం 285 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెబుతున్న ఈ ప్రభుత్వం సారాయిపై టాక్స్ వేసి 500 కోట్లు సంపాదిస్తున్నారు. కాంగ్రెస్ వారు ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. ఇది మీరు ప్రజలను మభ్య పెట్టడం కాదా? కాంగ్రెస్ వారు చేసినవి మీరు చేయడం లేదా, కాంగ్రెసు వారు తీసుకున్న ప్రజా వ్యతిరేక చర్యలు మీరు తీసుకోవడం లేదా అని అడుగుతూ ప్రభుత్వం ఆత్మపరిశోధన చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమద్ జాని :—అధ్యక్షా, తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బడ్జెటును ప్రజాస్వామిక సామ్యవాద విధానాలకు అనుగుణంగా తయారుచేసి ప్రవేశపెట్టామని చెప్పడం జరిగింది. ఈ బడ్జెటును లోతుగా పరిశీలిస్తే సామ్యవాద సిద్ధాంతానికి పూర్తి వ్యతిరేకంగా మీ విధానాలను రూపొందించుకున్నారని మనవిచేయక తప్పదు. గత మార్చిలో వోట్ ఆన్ ఎకౌంటు ప్రవేశ పెడుతూ ఆర్థిక మంత్రిగారు అదనపు వనరుల ద్వారా 246 కోట్లు సమీకరించబోతున్నాము అని చెబుతూ తగుగుదల 166.28 కోట్లు చూపించారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెటులో 429 16 కోట్లు అదనంగా రాబట్టటానికి ప్రయత్నిస్తామని చెబుతున్నారు. ఒక ప్రక్క అలా చూపుతూ మరో ప్రక్క 387.76 కోట్లు లోటు బడ్జెటుగా చూపించారు. ఈ మధ్యకాలంలో ఎంత రాబడి పెంచుకోటానికి ప్రయత్నించారో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. బడ్జెటును పరిశీలిస్తే ప్రజల నుండి ఏదోవిధంగా 752 కోట్ల రూపాయలు వసూలు చేయాల్సిన పరిస్థితి వున్నట్లు సూచించడం జరిగింది. గత బడ్జెటులో ప్రణాళికాపరమైన వ్యయం 1359 కోట్లు చూపుతూ ఇప్పుడు దానికి అదనంగా 72 లక్షలు మాత్రమే ప్రణాళికాపరమైన వ్యయం అని చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే చూస్తే 1986-87 లో జనరల్ సేల్స్‌టాక్స్ క్రింద 818 కోట్లు

రూపాయల నికరాదాయం వుంది. 1987-88 లో 1203 కోట్లు అని చూపించారు. అంటే గత సంవత్సరం కంటే ఒక్క జనరల్ సేల్స్ టాక్స్ క్రింద 360 కోట్లు అదనంగా వసూలు చేస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. తిరిగి కొత్తగా ఎంట్రీ టాక్స్ 60 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 20 కోట్లు ఇడ్లి, సాంబార్ మీద 2 కోట్లు, ఇలా వసూలు చేయబోతున్నారు. మార్కెటు సెస్ పెంచడం ద్వారా రైతాంగం నుండి సుమారు 50 కోట్లు వసూలు చేయబోతున్నారు. ఆర్.టి.సి. రేట్లు పెంచడం ద్వారా సాలీనా 30 కోట్లు వసూలు చేయబోతున్నారు. విద్యుచ్ఛక్తి రేట్లు పెంచడం ద్వారా సామాన్యమైన వాడకందారు నుండి 150 కోట్లు వసూలు చేయబోతున్నారు. ఇవన్నీ ప్రభుత్వం గుర్తించిందా అని అడుగుతున్నాను. అలాగే రిజిస్ట్రేషను ఛార్జెస్ పెంచడం వల్ల రూ. 20 కోట్లు 1
వసూలు చేస్తున్నారు. అలాగే మోటారు వెహికిల్స్ టాక్స్ ద్వారా 50 కోట్లు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా అతి సామాన్యుడి మీద, వాడకందారు మీద పన్నులు వేసే మీ విధానం సామ్యవాద విధానము అంటే సామ్యవాద సిద్ధాంతము తెలిసిన నేను నమ్మే పరిస్థితిలో లేను సామ్యవాదానికి వ్యతిరేకమైన ఆర్థిక విధానం రూపొందించుకుంటు ప్రజలను మోసం చేయడానికి సామ్యవాదం అని చెప్పుకుంటున్నాను. ఇప్పటికైనా నిర్దుష్టంగా మీ విధానము ఏమిటో ప్రజలకు చెప్పాలి. ఆర్థిక మంత్రిగారు మన సభకు సమర్పించిన లెక్కల ప్రకారము 1987-88 సంవత్సరానికి మొత్తం వ్యయం-ప్లాను, నాన్ ప్లాను కలుపుకొని-4,675 కోట్లు. ప్రభుత్వమువారు యిచ్చిన పుస్తకము పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం ద్వారా గాని సబ్సిడి ద్వారా గాని అప్పుల ద్వారా గాని 2,210 కోట్లు రాష్ట్రానికి వస్తున్నవి. ఇంకా మిగిలింది రూ. 2,465 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వం తన శక్తితో 2,465 కోట్లు మీట్ అవవలసి వుంటుంది. అందులో రూ. 2,075 కోట్లు కేవలము రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది జీతభత్యాలకు ఖర్చు అవుతుంది. అంతేగాక యింకొక రూ. 210 కోట్లు సాధారణ పరిపాలనా వ్యవహారాలకు ఖర్చు పెట్టబోతున్నారు ఇవి అన్ని మీ పుస్తకాలలో వున్నవి. ఇవి ఆ రూ. 2,465 కోట్లలో మిగిలింది రూ. 180 కోట్లు. ఆ 180 కోట్లు పేదలకు సర్వస్వము అని చెప్పబడే రెండు రూపాయలకు కిలో బియ్యము పథకము క్రింద పోతున్నాయి. మొత్తం కలుపుతే రూ. 2,465 కోట్లకు సరిపోయింది పోతే యీ రాష్ట్రములో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, యిరిగేషను ప్రాజక్టులకు సంక్షేమ కార్యక్రమాలకు, ఎస్.సి., ఎస్.టి., బి.సి. సంక్షేమ కార్యక్రమాలకు మైనారిటీస్ కొరకు పెట్టబోయే ఖర్చుకు డబ్బు ఎక్కడి నుండి వస్తుందని ప్రశ్నిస్తున్నాను. అవి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న 2,210 కోట్లు ఖర్చు తప్ప మీరు వెచ్చించే డబ్బు ఏమిటో చెప్పమనండి అది కాదు అంటే నాబోటి జ్ఞానం లేని వ్యక్తికి జ్ఞానం కలిగించే విధంగా యీ ప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని ప్రచురించడానికి సిద్ధంగా వుందా అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే రూ. 2,210 కోట్లతో కార్యక్రమాలు జరుగుతాయి. సత్వహోగా పెట్టుకున్న టార్గెటు రూ. 2,465 కోట్లు ఉద్యోగుల జీతభత్యాలకు, రెండు రూపాయలకు కిలో

బియ్యము పథకానికి సరిపోతాయనేది నగ్న సత్యమని మనవి చేస్తున్నాను. ఇది యీ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానము. దీనిని సామ్యవాద విధానముతో, వామపక్ష విధానముతో యీ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రవేశ పెట్టిన బడ్జెటు అంటే కాస్తో కూస్తో సామ్యవాదం అంటే అర్థం తెలిసిన నాబోటి వారికి యిది దివాళాకోరు బడ్జెటు పెట్టుబడిదారులకు వుపయోగపడే బడ్జెటు అనిపిస్తుంది, గతసారి కూడ అదేమనవి చేశాను. ఇది బడ్జెటు పరిస్థితి, ఇకపోతే యీ రాష్ట్రములో మైనారిటీస్ తరపున శాసనసభలో రిప్రజంటు చేస్తున్నాను. దురదృష్టవశాత్తు యీ రాష్ట్రములో మైనారిటీస్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అయినారని చెప్పక తప్పదు. రాజ్యాంగము ప్రకారము-రాజ్యాంగములోని 30వ అధికరణ (1) (2) ప్రకారము-కొన్ని హక్కులు యీ దేశములో మైనారిటీస్‌కు యివ్వబడినవి. వాటిని కూడ కాలరాచే విధంగా యీ రాష్ట్ర ప్రభుత్వము ప్రవర్తించిందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఈ రాష్ట్రములోని ఎడ్యుకేషనల్ యినిస్టిట్యూషన్సును వారి పరిపాలనా వ్యవహారాలను ప్రభుత్వము తన చేతిలో పెట్టుకోడానికి ప్రయత్నము చేస్తున్నది గత శాసనసభలో ప్రవేశ పెట్టిన విద్యా బిల్లు వల్ల. మైనారిటీస్ యినిస్టిట్యూషన్సు జుట్టును తన చేతిలో పెట్టుకొని తన యిష్టానుసారము చేయాలనే దురుద్దేశముతో యీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అది నూటికి నూరు పాళ్ళు రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని మనవి చేస్తున్నాను. మీరు ఆలోచించండి. దీనిలో రాజ్యాంగ పరమైనటువంటి ఆటంకాలు వున్నవి. వారి యింటరెస్టును భంగపరిచే విధంగా నిర్ణయం చేయకండి అని చెప్పాము. కాని మేము చెప్పిన మాటలు పెడచెవిన పెట్టారు. మైనారిటీస్ హక్కులను భంగపరిచే విధంగా ప్రవర్తించకూడదు, రాజ్యాంగ హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత యీ రాష్ట్ర ప్రభుత్వము మీద వుందని మనవి చేస్తున్నాను. ఈ మధ్యన మన ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. రాష్ట్రములోని వాక్ఫ ఆస్తులను అమ్మి తద్వారా వచ్చే నిధులను ఉర్దూ భాషాభివృద్ధికి ఖర్చు పెడతామని. ఈ రాష్ట్రములో, దేశములో వాక్ఫస ఆస్తులు వున్నవంటే, ప్రత్యేకమైనటువంటి వుద్దేశాలతో వున్నవి, మతపరంగా మసీదులు వాటి ధర్మాన్ని కాపాడడానికి ధాతలు యీ వాక్ఫస ఆస్తులను దానం చేయడం జరిగింది. ఒక వుద్దేశము కొరకు, ఆ వుద్దేశను నెరవేరడానికి వాటిని దానం చేయడం జరిగింది. ఆ ఆస్తుల మీద వస్తున్న నిధులు ఆ వుద్దేశం కొరకు తప్ప వేరే దానికి డైవర్టు చేయడానికి వీలులేదు. అలా డైవర్టు చేయడానికి యీ దేశములో వున్న ఏ చట్టం ఒప్పుకోదు. మీరు తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు, మా సహకారం, సపోర్టు వుంది, తెలుగు అభిమానిగా సంపూర్ణమైనటువంటి సానుభూతి వుంది. మీకు ఉర్దూ భాషను అభివృద్ధి చేయాలనే అభిప్రాయం వుంటే తెలుగు భాష కొరకు యిస్తున్న నిధుల నుండి ఒకటి రెండు పర్సెంటు ఉర్దూ కొరకు తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం మైనారిటీస్ సంరక్షణ కొరకు, వారిని ఆర్థికంగా, సాంఘికంగా

ముందుకు తీసుకురావాలని 15 సూత్రాల కార్యక్రమాన్ని ప్రకటించింది. ఆ 15 సూత్రాల కార్యక్రమము ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించి రిపోర్టును కేంద్రానికి ఇవ్వాలి. నేను గత శాసనసభలో ప్రశ్న వేయడం జరిగింది. దానికి వ్రాతపూర్వకమైన సమాధానము వచ్చింది. దురదృష్టవశాత్తు, అది అల్లిగేటరీ మాత్రమే నూటికి నూరు పాళ్ళు ఖచ్చితంగా చేయుమని కేంద్రము చెప్పలేదని, మైనార్టీస్ హక్కులు రక్షించకపోగా ప్రైవేటు పబ్లిక్ సెక్టర్సులో వారికి రావలసిన వుద్యోగాలను కాలరాయడం జరిగిందని మనవి చేస్తున్నాను. నిల్ రిపోర్టు పంపించారు. మత సంఘర్షణలను సంపూర్ణంగా కంట్రోలు చేశామన్నారు. సంతోషము. కాని అదే మైనారిటీస్ సంక్షేమము అనుకుంటే పొరపాటు అని చెబుతున్నాను. వారిని విద్యా విషయకంగా, ఆర్థికంగా, సాంఘికంగా ముందుకు తీసుకు పోవాలి 20 సూత్రాల ప్రణాళికలో వారిని యిన్వాల్వ్ చేయమని సెక్యులర్ ముస్లిమ్స్‌గా యీ ప్రభుత్వానికి చాలా సార్లు రిక్వెస్ట్ చేశాము మైనారిటీస్‌ను యీ దేశములోని మేన్ జీవన స్రవంతిలో కలుపుకొని ముందుకు పోవలసి వుంది. తదనుగుణంగా మీ విధానం రూపొందించాలి. మైనారిటీస్ సమస్యల పరిష్కారానికి ఆ దృక్పథముతో పని చేయాలని చెబుతున్నాను. ఆ నిర్దిష్టమైన దృక్పథముతో మీ విధానము ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుంది. ఈ విధంగా ఈ ప్రభుత్వం మైనారిటీస్‌ను పూర్తిగా విస్మరిస్తున్నది. మైనారిటీస్ కార్పొరేషన్స్‌కు ఏదో పాలనా వ్యవహారాలకు కావలసిన నిధులు తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా నిధులు సమకూర్చడం లేదు. గత 2,3 సంవత్సరాలలో ఈ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషను ద్వారా ఎంతమంది మైనారిటీస్‌కు మీరు సహాయం చేశారో ఆలోచించాలని కోరుతున్నాను. సామ్యవాదం ప్రభుత్వ విధానం. ఈ రాష్ట్రంలో లక్షలాది ఎకరాల మిగులు భూమి ఉంది. ఈనాడు లక్షలాది ఎకరాలు బినామీ పేర్లతో భూస్వాముల స్వాధీనంలో ఉంది. అధ్యక్షా, గత 21/2 సంవత్సరాల నుంచి ఈ సభలో మీరూ ఉన్నారు, నేనూ ఉన్నాను. ఎప్పుడైనా ఈ ప్రభుత్వం ఆ మిగులు భూములను స్వాధీనం చేసుకొని భూమి లేని వ్యవసాయ కార్మికులకు కాని పేదలకు కాని ఇవ్వడానికి ఎక్కడైనా ప్రయత్నం చేసిందా అని అడుగుతున్నాను. ఎక్కడయినా పేద కార్మికులు, వ్యవసాయ కార్మికులు అక్కడ భూమి ఉందని పోరాటాలు చేసి ఆ భూములను స్వాధీనము చేసుకొనడానికి ప్రయత్నాలు చేస్తే ప్రభుత్వం, ప్రభుత్వ పరంగా రాజ్యాంగ పోలీసులను ఉపయోగించుకొని జైళ్ళపాలు చేసిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఎప్పుడో గత ప్రభుత్వం మంజూరు చేసి ఆక్యుపై చేసుకున్న ఆస్తులకు ఇప్పటికీ పట్టా ఇవ్వలేకపోయిందని మనవి చేస్తున్నాను. సామ్యవాద విధానానికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం ఉంది. అందువల్ల సామ్యవాదం అని చెప్పే హక్కు ఈ ప్రభుత్వానికి లేదని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

12-25 p.m.

శ్రీ నాయిని నరసింహా రెడ్డి :— అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును మేము బలపరచలేకుండా పోతున్నాము. కాంగ్రెస్ వారు 30 సంవత్సరాలలో ప్రజలలో పరపతి కోల్పోయారు. కాని తెలుగు దేశం పార్టీ వారు 3 సంవత్సరాలలో పరపతి కోల్పోయారు. మాకు సీట్సు బాగా వచ్చాయి, గత మండల్ ఎలక్షన్సు లోను, జిల్లా పరిషత్ ఎలక్షన్సులోను గెలిచాము అని విర్రవీగవచ్చు. కాని ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయి నప్పుడు జిల్లా పరిషత్‌లు, పంచాయతీ సమితులు, గ్రామ సర్పంచులు, కోఆప రేటివ్స్ - అన్ని రంగాలలో వారి ఆధిపత్యం ఉండేది. ఆ రోజున మీచేతికి వచ్చింది. ఇప్పుడు మీ చేతిలో నుంచి పోవడానికి కొంత టైము పట్టవచ్చు. 1984 లో ఎన్.టి. రామారావు గారి స్థాయి ఎలాగ ఉండేది? ఈనాడు ఎలా గుంది? ఆయన స్థాయి పడిపోయింది. ఈనాడు ఆ స్థాయి లేదు. ఓట్లు రావచ్చు, సీట్లు రావచ్చు. కాని ఈనాడు చదువుకున్న వారిలో, పరిజ్ఞానం ఉన్న వారిలో మీ పార్టీ విలువ తగ్గింది. అది గ్రహించకపోతే మీరు దెబ్బ తింటారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత లాకప్ మరణాలు పెరిగాయి మానభంగాలు ఎక్కువ అయినాయి, రాజకీయ కక్షలు పెరిగి చాలా మర్డర్సు అవుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ వారు చేసిన పొరపాట్లు చేయకుండా ప్రజలకు అంకితమై పని చేస్తామని అన్నారు. కాని అన్ని రంగాలలోను లంచగొండితనం విలయతాండవం చేస్తున్నది మీ అడ్మినిస్ట్రే షనులో లంచగొండితనం విలయతాండవం చేస్తున్నది. ఆనాడు వెయ్యి రూపా యలలో అయ్యే పని ఈనాడు 5 వేలు అడుగుతున్నారు. ప్రతి స్థాయి లోను ఈనాడు లంచగొండితనం పెరిగిపోయింది, ఈనాడు మీరు పోలీసులకు ఎక్కువ అధికారాలు ఇచ్చారు. పోలీసులు ప్రజలను చూసే పరిస్థితి లేకుండా పోయింది. ఈనాడు ఎమ్.ఎల్.ఎ., ఎమ్.పి. స్థాయి ఈ రాష్ట్రంలో తగ్గిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎమ్.ఎల్.ఎ. అన్నా ఎమ్.పి. అన్నా ఆఫీసరు మర్యాద ఇచ్చేవాడు ఈనాడు ఎమ్.ఎల్.ఏలకు, ఎమ్.పి. లకు మర్యాద లేకుండా పోయింది. ఇది ఎందుకు చేస్తున్నారు? మీరు ఎందుకు అధికారం లోకి వచ్చారు? కేవలం మీరు తెలుగు తెలుగు అనే పదాలకోసమే అధికారానికి వచ్చారా? అంతకుముందు ప్రభుత్వాలకన్నా మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చు కోవాలి. ఈనాడు ఎడ్మినిస్ట్రేషను నాశనం అయిపోయింది. ఎన్.జి.ఓ. ల సమ్మెను భగ్నం చేసారు. ఈనాడు ఏ హాస్పిటల్‌లో చూసినా ఎక్స్-రేలు కావలసినన్ని తీయడం లేదు. దానికి కూడా కోటా ఫిక్సు అయింది.

12-30 p.m. ఇదివరకు ఎక్స్-రేలు తీయడానికి లిమిట్ అనేది ఉండేది కాదు. అలాగే ఏ హాస్పిటల్ లోనూ సరిగా పేషంట్సును అడ్మిట్ చేసుకోవడం లేదు. టి. బి. హాస్పిటల్‌లో చూడండి. ఒక్క బెడ్ మీద కూడా పేషంట్సు లేరు, వారు ఎడ్మిట్ చేసుకోవడం లేదు, బడ్జెటు లేదని అంటున్నారు. నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలు ఇదివరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండేది. ఇప్పుడు ధనవంతులకు డబ్బు ఉన్నవారికి, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సుకు ఉపయోగపడుతున్నది. గ్రీన్ కార్డ్సు ఉన్న వారికి వైద్యం ఫ్రీగా చేస్తున్నామని చెబుతున్నారు కాని వారికి న్యాయం

జరగడం లేదు. గ్రీన్ కార్డ్సు ఉన్నవారందరికి వైద్యం చేస్తున్నట్లు మీకు తప్పుడు సమాచారం వస్తున్నదని ఫైనాన్సు మినిస్టరుగారికి మనవిచేస్తున్నాను. అది ఎంక్వయిరీ చేయించండి. అది డబ్బులు సంపాదించే ప్రయివేటు హాస్పిటలుగా మారిపోయింది. ఉస్మానియా హాస్పిటలు చూస్తే అక్కడ స్టాఫ్ లేరు, డబ్బులు లేవు. బడ్జెట్ లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈనాడు కాలేజీలను, స్కూల్సును మీరు ఏవిధంగా భ్రష్టు పట్టించారో చూడండి లెక్చరర్సు పాపం అనేవారు కూడా లేకుండా పోయారు. రెవిన్యూ ఫిర్కాలో ఉండకూడదని టీచర్సును జిల్లా నుండి జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఈ ట్రాన్స్‌ఫర్సు రాజకీయ కక్షలతో చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అది నిజం కాదని మంత్రిగారు అంటున్నారు. అన్ని రంగాలలోను డిస్టర్బ్ చేసి ఈ వ్యవస్థను దెబ్బతీసే ప్రక్రియలో మీరు పయనిస్తున్నారు. ఇది ప్రమాదం. ఇది మీకు యాక్సిడెంటు అవుతుందని, మీరు జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాను. ఈనాడు ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను రద్దు చేస్తామని అంటున్నారు. అది ఎండ్ కాదని స్పీకరుగారు చెప్పారు. సిక్సు పాయింటు ఫార్ములా క్రింద తెలంగాణా సర్వీసెస్ వారికి న్యాయం చేయడానికి అది ఏర్పడింది. కాని ఈనాడు దానిని ఖాతరు చేయకుండా, దాని తీర్పులను ఖాతరు చేయకుంటా దానిని రద్దు చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకొంటున్నది. శ్రీ రాములుగారు చెప్పారు- తెలంగాణా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని. నేను దానితో ఏకీభవిస్తున్నాను. రాయలసీమ ప్రజలకు నష్టం జరుగుతున్నదని చెబుతున్నాను. నేను దానితో కూడా ఏకీభవిస్తున్నాను. మీరు మరచిపోయి ఉండవచ్చు 1969లో ప్రత్యేక తెలంగాణా కావాలనే ఉద్యమం ఎందుకు వచ్చింది? సర్వీసెస్‌లో అన్యాయం జరిగిందని వచ్చింది. 1972లో ఉద్యమం ఎందుకు వచ్చింది? వీటివల్ల మనం చాలా దెబ్బ తిన్నాము. మళ్లీ అటువంటి పరిస్థితులు రాకుండా మీరు జాగ్రత్తలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అటువంటి వ్యత్యాసాలు లేకుండా ప్రాంతీయ విభేధాలు లేకుండా అన్నింటిలో న్యాయం చేయడానికి మీరు ప్రయత్నం చేయాలి. తెలంగాణా వారికి మెడికల్ సీట్సు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కమీషనరేట్సు పెట్టారు. అన్నీ రేట్లు పెట్టారు. రేట్లు పెరిగిపోతున్నాయి. రేట్లు మోయలేక పోతున్నాడు సామాన్య మానవుడు. అన్నింటిమీద పన్నులు పెంచారు. ఈ రాష్ట్రంలో పెట్రోలు లీటరు 9 రూ.లు ఉంది. ఏ ప్రక్క రాష్ట్రం పోయినా 8 రూపాయలు ఉంది. ప్రయివేటు లారీలవారు అక్కడ పూర్తిగా ట్యాంకు నింపుకొని వస్తున్నారు. మళ్ళీ మన రాష్ట్రం దాటాక ట్యాంకు నింపుకొంటున్నారు. దానివల్ల మన రాష్ట్రంలో సేల్సు పడిపోయాయి. అందువల్ల మన రాష్ట్రంలో ఇన్‌కం దెబ్బతింటున్నది. కనుక దీనిని పునరాలోచించి న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలి. ఈనాడు బట్టల వ్యాపారస్థులు సమ్మె చేస్తున్నారు, షాప్సు అన్నీ బంద్ ఉన్నాయి. వారిమీద కూడా మీరు టాక్సు పెంచారు. ఏ అంగంలో కూడా మీరు టాక్సు పెంచకుండా వదలి పెట్టలేదు. ఎందుకంటే ఇది సారాయి ప్రభుత్వం. ఈ సారాయి బంద్ అయినప్పుడు మీ దుకాణం బంద్, ఈనాడు

సారాయి మీద రూ. 600 కోట్లు వరకు వస్తున్నది. దానివల్ల మీరు ప్రొజెక్టు అవు
12-35 p.m. తున్నారు. సారాకు 600 కోట్ల రూపాయల బడ్జెటు ఈనాడు ఉన్నది. ఆ సేల్స్ మీదే మీరు ప్రొజెక్ట్ అవుతున్నారు. సామాన్య మానవుడు కల్లు, సారా త్రాగే అవకాశం లేకుండా చేస్తున్నారు. సామాన్య మానవుడి గురించి ప్రతి విషయంలో మాట్లాడుతున్నారు. కానీ సామాన్యుడి దగ్గరకు వచ్చేప్పటికి అన్ని ధరలు పెరిగి వారికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. హైదరాబాదు, సికిందరాబాదు మంచినీటి సమస్య పరిష్కారం చేయమని ప్రతి శాసన సభ సమావేశంలోను హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యేలం అందరం ఫైట్ చేస్తున్నాం, పోరాటం చేస్తున్నాం. ముఖ్య మంత్రి ప్రతిపక్ష నాయకులతోను, అధికారులతోను ఒక సమావేశం ఏర్పాటు చేశారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పారు- తక్కువ ఖర్చుతో, 200 కోట్ల రూపాయలతో రెండున్నర సంవత్సరాలలో సాగర్ నుంచి హైదరాబాదుకు నీరు వస్తుందని. దాని పైన నిర్ణయం దాట వేశారు. ముఖ్య మంత్రి దానిని ప్రజాభిప్రాయం కోసం వదిలిపెట్టారు. అన్ని విషయాలలో ప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు చేయడం లేదు. అన్ని విషయాలలో మీ అభిప్రాయం ప్రకారమే మీరు అమలు చేస్తారు కానీ ఈ విషయంలో మాత్రం ప్రజాభిప్రాయ సేకరణ అంటూ నిర్ణయాన్ని దాట వేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ ప్రకారం 200 కోట్ల రూపాయల ఖర్చుతో రెండున్నర సంవత్సరాలలో సాగర్ నుంచి మంచినీటిని తెచ్చి హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు నీటి కొరతను తీర్చి, వారికి న్యాయం చేయాలి. అది చేయలేకపోతే జంటనగరాల ప్రజలు మిమ్మల్ని క్షమించరు. ప్రజలకు న్యాయం చేయాలని చెపుతున్నాను. కాంగ్రెసు వారు ఏమీ చేయలేదు. వారు చేయని పాపానికే మిమ్మలను చేయమని అంటున్నారు. వారు చేయలేదనే మిమ్మల్ని తీసుకువచ్చారు కోపరేటివ్ బ్యాంకు నుంచి 19 కోట్ల రూపాయలు అప్పు తీసుకుంటే గానీ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని...

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అది సత్యం కాదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి : — ఆర్థిక పరమైన ఇబ్బందులు మీకు ఉన్నాయనేది నిజం. సామాన్య ప్రజల పైన పన్నులు పెంచకుండా ఉంటే అంతేచాలు. తెలుగు సమాచారం పైన ఖర్చు నాలుగు కోట్ల రూపాయలు అవుతుందని చెప్పారు.

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఇంతకు పూర్వము ఏ డిపార్టుమెంటు నుంచి ఆ డిపార్టుమెంటు ప్రకటనలు ఇచ్చే వారు. ఇప్పుడు అన్ని డిపార్టుమెంటులను సమీకరించి ఒక డిపార్టుమెంటునుంచి ఇవ్వడంవల్ల ఆ డిపార్టుమెంటుల నుంచి ఫండ్స్ సమీకరించి ఒక్కచోట పెట్టారు.

శ్రీ నాయని నరసింహారెడ్డి:— మీరు చెప్పిన ప్రకారం ఇంకా ఎక్కువ డబ్బు అవుతుంది. అది తెలుగు ప్రచారం కాదు తెలుగు దేశం ప్రచారం. ఆ తెలుగు పదం ఉపయోగించుకుని అన్నీ చిత్రీకరించడం చేస్తున్నారు. రాజకీయ

ఎత్తుగడలలో ఉన్నటువంటి విషయాలు వదిలిపెట్టవచ్చు. కేవలం పబ్బంగడుపుకోడానికి చేస్తున్నారు. ప్రొఫెషనల్ టాక్స్ విషయం మేము చెప్పాము-కోర్టుకు వెళితే నిలబడదుఅని. ఆరు నెలలు, మూడు నెలలు రద్దు చేసి, సంవత్సరానికి, లైఫ్ టాక్స్ పెట్టండి అంటే లేదు ఇది మా ప్రభుత్వ నిర్ణయం అని పెట్టారు— కోర్టులో ఛాలెంజి అయింది. సామాన్య మానవుడు త్రాగే బీడీల మీద ఎం టి టాక్స్ పెట్టారు. హైదరాబాదు ప్రజలు నీటి కొరతతో బాధపడుతున్నారు. హైదరాబాదు ప్రజలకు నీరు సప్లయ్ చేయకపోతే ఊరుకోరు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పిన పద్ధతిలో చేసి రెండున్నర సంవత్సరాలలో హైదరాబాదు ప్రజలకు నీరు సప్లయ్ చేయాలి. ముఖ్యమంత్రికి చైతన్యరథం ఏ. సి. వసతితో 5 లక్షల రూపాయలు పెట్టి ఆల్విన్ కంపెనీలో తయారు చేయించారు. దానిమీద వారు అసెంబ్లీకి వస్తే సంతోషించేవారము. అంత ఖర్చు పెట్టి చేసిన దానిని వాడడం అయిదు లక్షల రూపాయలు నష్టం అయింది. చైతన్య రథం అక్కడ పడివుంది. క్లీన్ ప్రభుత్వం అంటున్నారు. కోదాడ ఎమ్మెల్యే సిమెంటు కుంభకోణం విషయం పేపర్లలో వస్తే ఆయనమీద ఏమీ చర్య తీసుకోవడం లేదు. ఎందుకు చర్య తీసుకోడం లేదు? క్లీన్ పరిపాలన అంటారు. మేము మంచి వారం అంటారు—మీ వారు ఏమి చేసిన తప్పు కాదా? ఎందుకు ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నంది? అర్థం కావడం లేదు. అర్బన్ సీలింగ్ నుంచి 458 ఎకరాలకు ఎగ్జంప్షన్ ఇచ్చారు—వారు ఎవరు? ఆర్థిక మంత్రి వారి పేర్లతో సహా లిస్టు శాసన సభలో పెట్టాలి. ఇందులో చాలా అపోహాలు ఉన్నాయి. ముఖ్య మంత్రి వారి దగ్గర వారికి ఈ సీలింగ్ ఎగ్జంప్షన్ ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. అది క్లియర్ చేయాలి; ఆ సమాచారం టేబిల్ మీద పెట్టాలని కోరుతున్నాను. ఇంకా చాలా మాట్లాడాలి కానీ సమయంలేనందువల్ల ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, ఆర్థికమంత్రి చేసిన ఈ బడ్జెట్ ప్రసంగం, ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ గురుంచి చాలా మంది సోదరులు తమ తమ అభిప్రాయాలు చెప్పారు మా పార్టీ నుంచి, ఇతర ప్రతిపక్షాల నుంచి కూడా చాలామంది గౌరవ సభ్యులు చాలా వివరాలు ఇచ్చారు. ఇచ్చిన వివరాలు మళ్లీ రిపీట్ చేయకుండా నేను తమముందు ఈ బడ్జెటు గురుంచి కొన్ని విషయాలు చెపుతాను. ఈ బడ్జెటు శుష్క ప్రియాలు శూన్య హస్తాలు అనే నానుడిగా ఉంది. ఈ బడ్జెటులో ముఖ్యంగా పొందుపర్చిన—ఒకటి శుష్క ప్రియాలు శూన్య హస్తాలు, రెండవది కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం ఈ బడ్జెటులో ఈ రెండు విషయాల మీద కేంద్రీకరించడం జరిగినట్లు ఉంది. త్రివేణి సంగమంలో గంగ, యమున, సరస్వతి ఈ మూడు నదులు కలుస్తాయి. ఆర్థిక మంత్రి ఈ శుష్క ప్రియాలు శూన్య హస్తాలు తోబాటు—అక్కడ సరస్వతి నది ఎలా అంతర్వాహినిగా ఉందో—ఇక్కడ ఈ బడ్జెటులో అంతర్వాహినిగా పన్నులు పెట్టారు. ఈ పన్నుల భారం ఎలా వుంది నేను తెలుపుతాను.

12-45 p.m. దీనిని నేను తమముందు కంపారటీవ్ టేబుల్ తో మనవిచేస్తాను. కేంద్రప్రభుత్వాన్ని నిందించే కార్యక్రమం ప్రతి పేజీలో చెప్పినట్లు కనబడుతోంది. ఓట్ ఆన్ ఎక్కౌంటులో 24 పేజీలతో యే విధంగా సబ్‌మిట్ చేయడం జరిగిందో అదే విధంగా 24 పేజీలతో యీ బడ్జెటును సబ్‌మిట్ చేయడం జరిగింది దీనిలో చూస్తే చాలావరకు అక్కడక్కడ అంకెలు మార్చడం తప్ప ఆ పదాలనే తెచ్చినారు. నేను ప్రశ్నించేదేమిటంటే కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు కదా, ఫ్లడ్ రిలీఫ్ క్రింద కేంద్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బులో యింకా రూ. 9 కోట్లు యీ నాటికి ఖర్చు చేయకుండా పూర్తి చేయని విషయం నిజం కాదా? వారు యిచ్చిన డబ్బు మీరు ఖర్చుపెట్టకుండా దానిని మిగల్చడంలో అర్థం లేదు. ఇటువంటి వాదన చేయకండి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది యేమిటి? అంటే యెంతసేపు చెప్పినా ఆర్. ఎల్. ఇ. జి. పి స్కీములు, ఎన్. ఆర్. ఇ. పి. స్కీములు, డి. పి. ఎ. పి. స్కీమ్సు ఐ. ఆర్. డి. పి స్కీమ్సు, హడ్కో స్కీమ్సు అమలు తప్ప వేరే కార్యక్రమం యేమీ కనపడడం లేదు. ఇప్పటివరకు మిగతా సభ్యులు వివరంగా చెప్పినారు. నేను కొన్ని అంకెలు మనవిచేయక తప్పదు. బడ్జెటులో రెవెన్యూ రిసీట్స్, రెవెన్యూ ఎక్స్‌పెండిచరు ప్లే ది వైటల్ రోల్ అనేది అందరికీ తెలిసినదే. రెవెన్యూ రిసీట్స్‌లో రూ. 3,715.76 కోట్లు, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ 3,728.57 కోట్లు, పబ్లిక్ డెట్ రిసీట్స్ రు. 457.38 కోట్లు డిపాజిట్స్ మొదలైనవి రూ. 163.29 కోట్లు కేపటల్ ఎక్స్‌పెండిచర్ వుచ్ గోస్ టు రెవెన్యూ ఎక్స్‌పెన్‌డిచర్ రూ. 702 77 కోట్లు లోన్స్ అండ్ అడ్వాన్సెస్ రూ. 167.85 కోట్లు మరి టోటల్‌గా కంపేరిజన్ చేస్తే రూ. 262.76 కోట్లు. డెఫిసిట్ చూపించినారు. రెవెన్యూ రిసీట్స్‌ను పరిశీలిస్తే 1982-83, 1986-87 మరియు 1987-88కి యీ మూడు సంవత్సరాలు కంపారిటీవ్ తీసుకుంటే Things will become crystal clear as to how this Government is functioning. Share of Central Taxes and Debts కేంద్రాన్ని నిందిస్తున్నారు కాబట్టి యీ ఐటమ్ చెప్పవలసి వచ్చింది. 1982-83లో the amount that was received was Rs. 360.89 crores whereas in 1986-87 it was Rs 657.09 crores and now it is Rs. 699.15 crores. సేల్స్ టాక్స్ విషయం నేను మొదటే మనవిచేసినాను. పన్నులు మోత ఎట్లా ఉందంటే 1982-83 లో it was Rs. 808.38 crores. In 1986-87 it became Rs. 6670.56 crores. In 1987-88 it is 2105.71 crores. రూ. 808 కోట్లు నుంచి రూ. 2,105 కోట్లు వరకు పన్నులు జంప్ చేసింది అంటే దీనిని మీరు ఆలోచించాలి. ఇక ల్యాండ్ రెవెన్యూ గురించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినారు. దీనిని తీసివేసినామని మంత్రిగారు అన్నారు. సేల్స్ టాక్స్ పర్స్పెక్ట్‌లోకి వచ్చినప్పుడు 1982-83 లో it was only Rs. 401.88 crores Now it is Rs. 1208 crores resulting in the closure of market. ప్రతిచోట పేదవాడు ఈ పన్నులు భరించవలసి వస్తోంది. ఇంత పెద్దగా పన్నులు యెందుకు వేస్తున్నారో మీరొకసారి నాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెన్‌డిచర్

చూస్తే అర్థం అవుతుంది. In 1982-83 non-developmental expenditure was only Rs.443.68 crores and now it is Rs.943.86 crores. ఇక పబ్లిక్ డెట్ పరిస్థితి వచ్చినప్పుడు Rs 4165.08 crores is the public debt outstanding. Loan outstanding from the Central Government in 1982-83 was 1638.65 crores. Now Rs. 3,084 crores is the loan outstanding to the Central Government- నేను ఈ అంకెలు యెందుకు చెప్పవలసి వచ్చిందంటే బడ్జెట్ ప్రసంగంలో "మేము కేంద్రాన్ని ఇంత అడిగినామని యివ్వడం లేదని, మా మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని, వివక్షత చూపిస్తున్నారు మమ్ములను కించపరుస్తున్నారు" అనే భావంతో మీరు చెప్పినారు. Will not these figures belie the statement of the Hon'ble Minister? These figures speak volumes about the actual financial position of the State. The State has virtually landed in o bankruptcy because of lack of depth, lack of understanding, lack of vision and lack of foresight on the part of administrators of the state. ఈ పరిస్థితిలో మీరు ప్రతి సంవత్సరం ఎంత డెఫిషిట్ చెప్పినారు ? దీనికి యెంత పెరుగుతూ పోయింది కంపారటివ్ ఫిగర్ తీసుకొని వచ్చి యెంత రెవెన్యూ సర్‌ప్లస్ వస్తే యెంత రెవెన్యూ డెఫిషిట్ వచ్చిందో చూసుకుంటే I am sure, these Rs. 262 crores is going to exceed Rs. 500 crores. రూ. 260 కోట్లు యింకా పన్నులు మోత ప్రజల మీద వడించబోతున్నారు దీనిని కాదనడానికి వీలులేని పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పన్నులు ఐటెమ్ తీసుకున్నప్పుడు యెప్పుడో కాంగ్రెసు ప్రభుత్వహయాంలో ఆక్ట్రాయి టాక్స్ ఉండేది. దానిని యెప్పుడో తీసివేసినారు. ఈ నాడు ప్రభుత్వం దానికి క్రొత్తగా ఎంట్రీ టాక్స్ పెట్టినారు. దానివల్ల స్త్రీలు వాడుకొనే కుంకుమ, కాటుక మీద, ఆడబడుచులంటే గౌరవం అని చెప్పుకొనే యీ ప్రభుత్వం దానిని వదలకుండా దానిమీద యీ పన్ను వడ్డించడం జరిగింది. అట్లాగే టెక్స్‌టైల్స్, యీ హేండ్‌లూమ్స్ ఇండస్ట్రీస్ దీనిని గురించి నా కన్నా ముందే గౌరవ సభ్యులు చెప్పినారు. ఇక పెట్రోలు, డీసిల్, గ్యాస్ విషయంలో మిత్రులు చెప్పినారు. అయినా నేను కొన్ని అంకెలు చెబుతాను. పెట్రోలు రేటు దేశం మొత్తం మీద యీ రాష్ట్రంలో ఉన్నంత యే రాష్ట్రంలోనూ లేదు. దీనిని కాదని యెవరయినా చెబుతారా ? రూ. 8-30 లు ఉన్న పెట్రోలు ఒక్కసారి రూ. 9-00లు చేసినారు. రూ. 3-90 లు రేటు ఉన్న డీసెల్‌ను రూ. 4-85 లు చేసినారు. వంట చేసుకొనే గ్యాస్ రూ 62 లు, ఉన్న దానిని రూ. 66 లు చేసినారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం వడ్డించిన విందు. సామాన్య మానవుని మీద యీ పెట్రోలు, డీసిల్ విషయం యే విధంగా ఎఫక్టు అవుతుందని అడగవచ్చును. నేను దీనిని విడమర్చి చెప్పవలసిన పని లేదు. దీని వలన ట్రాన్స్‌పోర్టు ఏవిధంగా ఎఫెక్టు అవుతుందో, ఇండస్ట్రీ ఏవిధంగా ఎఫెక్టు అవుతుందో నేను వేరేచెప్పవలసిన అవసరంలేదు. ఈ విధానంవలన ఏ విధంగా దెబ్బతింటుందో ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా పరిణామం చెందుతుందో వేరే చెప్పవలసిన పనిలేదు. వీటికి 12-55 p. m.

తోడు ప్రొఫెషనల్ టాక్సు ఒకటి వేసుకున్నాము. ఈనాడు ఎటెండరు కూడా 72 రూపాయలు ప్రొఫెషనల్ టాక్సు ప్రభుత్వానికి కట్టవలసిన పరిస్థితి వచ్చింది. బస్సు రేట్సు పెంచారు. బస్సు రేటు 60 పైసలు మినిమం ఉన్న దానిని 90 పైసలకు పెంచారు. దీనివలన పూర్ మెన్ ఎఫెక్టు అవుతున్నారు. యింతకు ముందు ఎగ్రికల్చరు కమ్యూనిటీ గురించి చెప్పేవారు. ఎగ్రికల్చరు విధానాన్ని పునరుద్ధరిస్తాము. దేవుడు యిచ్చిన నీటి మీద పన్ను ఏమిటి? రైతన్నా అంటూ పలికేవారు. 16½ రూపాయలు వాటరు సెస్సు పూర్వం ఉంటే అది కాంగ్రెసు ప్రభుత్వ హయాములో 82 రూపాయల వరకు పెంచడం జరిగింది. మరి నీళ్ళు దేవుడిచ్చినవే కదా; అటువంటిది ఈనాడు పశ్చిమ గోదావరి జిల్లా తీసుకుంటే ఈ రోజున నీటి సెస్సు పన్ను రైతు 312 రూపాయల వరకు కట్టే పరిస్థితి వచ్చేటట్లు చట్టము చేశారు. అంటే 244 పర్సంటు వాటరు సెస్సు పెంచబడింది. రిజిస్ట్రేషను చార్జెస్ ఎన్‌హాన్స్ చేశారు. లగ్జరీ టాక్సు కాస్టలీ హొటల్స్‌లో వేశారు. వెహికల్స్‌కు లైఫ్ టైము టాక్సు వేసారు—ఈ సందర్భములో నేను ఒక విషయం ప్రస్తావిస్తాను. ఈ విషయంలో కోర్టులో ఉండి ఉండవచ్చు. లైఫ్ టాక్సు వేశారు కాబట్టి లైఫ్ టైము కాలరీ యివ్వడానికి ఈ ప్రభుత్వము సిద్ధంగా ఉందా అని అడుగుతున్నాను. తరువాత ఇంక్రిమెంట్సు యిస్తూ పోతే సరిపోతుంది. అట్లాగే ప్రాపర్టీ మీద కూడా లైఫ్ టైము టాక్సు వేస్తే బాగుంటుంది. వేరే రాష్ట్రాల నుంచి బస్సుల మీద, రైళ్ళ మీద వచ్చిన ప్రయాణికులకు కూడా టాక్సు వేయండి. అటువంటిది వచ్చినా ఆశ్చర్యం లేదు. ఈ విధంగా పన్నులు మోత పెరుగుతూ ఉంటే—నేను ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. వెరీ ఇంపార్టెంట్. హైదరాబాదు పట్టణంలో సినిమా థియేటర్లు ఉన్నాయి. పాపము పేర్ల సంగతి చెప్పను. ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు విషయంలో స్లాబ్ విషయంలో ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకుంటూ వచ్చారు. ఈ ప్రభుత్వము వారు-ఎందుకయ్యా—ఒక వర్గానికి సంబంధించి ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు-ఎగ్జంప్షను యిచ్చారు! ఒక్కటే కుటుంబానికి చెందిన థియేటర్లకు లక్షా యాభై వేల రూపాయల ఎగ్జంప్షను ఎందుకు యిచ్చారు కాదని అంటారా? చెప్పమనండి. . . . . . . . . పేర్లు చెప్పమంటే చెబుతాను. . . . . . . . . .

Mr. Speaker:—No individual names.

Sri D K Samarasimha Reddy :—This is important. I am not speaking anything basceless. I am speaking with facts and figures. ఇందిరాగాంధి గారు అక్టోబరులో చనిపోయారు. జూన్ నెలలో పోయినట్లు చెప్పారు. జూను నెల మన ప్రభుత్వం ఒక జి.ఓ. లక్షా యాభై వేల రూపాయలు 2 థియేటర్లకు ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు ఎగ్జంప్షను యిచ్చారు. ఇది కాదని అంటే మా కాంగ్రెసు సభ్యులము అందరము రాజీనామా యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము.

గౌరవసభ్యులు :— పేర్లు చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy :—Ramakrishna 70 mm and Ramakrishna 35 mm. why only these two theatres were given exemption of Rs. one and half lakhs ?

(జి. ఓ. కాపీని స్పీకరు గారికి అందచేసిరి) 1-00 p. m.

(Cries of 'shame' 'shame' from the Opposition benches.)

జి.ఓ. పరిశీలించండి.

గౌ. సభ్యులు :—యిది ఎవరిది · · · · · ·

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— వేరు చెబితే నాకేమి సంబంధం లేదు అంటారు. జి.ఓ. నోటిఫికేషను కాపీ మీకు అందచేశాను. తమరు ఒకసారి పరిశీలించండి. వారు ఎన్నో నీతి వాక్యాలు పలుకుతారు. కాంగ్రెసు వారు దివాళాకోరులు, దగాకోరులు, ఆశ్రితపక్షపాతులు అని ఎన్నెన్నో ఎడ్జక్టివ్స్ ఉపయోగిస్తారు. అవి మీకు అన్వయించవా ? జి.ఓ. చూస్తే అర్థమౌ, తమరికి అర్థము అవుతుంది. దీనికి తోడు రామకృష్ణా సినీ స్టూడియోస్‌కు 10 యకరాలు ముషీరాబాదులో అర్బన్ సీలింగు ఎగ్జంప్షను యిచ్చారు. గార్డెనింగు పర్సస్ గురించి అని యిచ్చారు. జి.ఓ. యం. యస్. నెంబరు. 450 తేది 3-5-85, యిది గమనించవలసిన విషయం. · · · · · · · · · · · · · ఎందుకు వాటికి ఎగ్జంప్షను యిచ్చారు. మిగతా థియేటర్లకు ఎగ్జంప్షను ఎందుకు యివ్వలేదు ? ఎందుకు ఆ స్టూడియోకే అర్బన్ లాండు సీలింగు ఎగ్జంప్షను యిచ్చారు. నీతి వాక్యాలు బోధించడానికి సిద్ధపడతారా ? చెప్పాలి అంటే ప్రజలు ఆనాడు పాపము 1982 సంవత్సరములో శ్రీ రామారావు గారికి . . . . . .

శ్రీ పి. నర్సిరెడ్డి :—కాంగ్రెసు వారు దోచుకుంటే తప్పు లేదు గాని తెలుగుదేశం వారు దోచుకుంటే తప్పా ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— చాలా సంతోషం. మేము చేసుకున్నామో లేదో గాని ఎవిడెంట్‌గా దోచుకుంటూ ఉంటే చూస్తున్నాము.

శ్రీ ఎ. ధర్మారావు :— కాంగ్రెసు వారు యిట్లాగ విలువు దోపిడీ చేయలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— 1982 సంవత్సరంలో రామారావుగారు అంటే నాకు సినిమా నటుడుగా చాలా అభిమానం, నటన నటనగా ఉంటేనే చాలా బాగుంటుంది. రాజకీయాలలో ఆ రోజున కొందరు ఉన్నారు.

(ఇంటరప్షన్)

1983లో అయ్యా, చాలా మంది మీలో యిక్కడ లేరు. 1983లో నటనకే నటన పరిమితం చేయాలి కాని రాజకీయాలలో నటన చేస్తే పీపు విమానం మోత మోగుతుంది అని అన్నాను. అప్పుడు అన్నాను, యిప్పుడు అంటున్నాను. యిప్పుడు క్రొత్తగా ఏమీ చెప్పడం లేదు, 1983 సంవత్సరములో చెప్పినదే

యిప్పుడు నొక్కి చెబుతున్నాను. అధ్యక్షా, 1988 సంవత్సరములో రామారావు గారు ఆంధ్ర రాష్ట్రములో వాడ వాడలా తిరుగుతూ తెలుగు ప్రజలు, తెలుగు జాతి, తెలుగు రక్తము, తెలుగు అభిమానం, తెలుగు వీర్యము అని ఎన్నో ఎడ్జక్టివ్స్ ఉపయోగించారు. ఎంతో సౌఖ్యవంతమైన ప్రభుత్వాన్ని, కమ్మని ప్రభుత్వాన్ని యిస్తామని అన్నారు. ఎంత కమ్మదనం, . . . . కమ్మ కమ్మగా ఉంటే వెగటు వస్తుంది. కమ్మదనము మితిమీరిపోతే చేదు అవుతుంది వెగటు పుడుతుంది. ఈ రాష్ట్రంలో మన హైకోర్టు తీర్పు ప్రకారం ఫుల్ బెంచ్ తీర్పు ప్రకారం ఎవరెవరిని దామాషాను లెక్క తీస్తే — దురదృష్టకరం. మాట్లా డాలంటే చాలా బాధగా వుంది, మిత్రులు చాలా మంది ఉన్నారు చాలా
1-05 p. m. బాధగాఉంది ఎక్సెప్షన్స్‌గా వున్నవాటిని నేను జనరలైజ్ చేయలేను. ఉదాహరణకు మంత్రి వర్గము లోపల "నాకు బుద్ధిపుట్టిన వారిని తీసుకొంటున్నాను" అని ముఖ్యమంత్రిగారు అన్నారు. Definitely. it is the prerogative of the Chief Minister. We can not question him. The only thing is the; the propriety we can point out. ఈ రోజు డా. వెంకటేశ్వరరావు గారిని క్యాబినెట్‌లోకి తీసుకొన్నారు. కొందరు ఏమయ్యా అల్లుడిని తీసుకొన్నారని అన్నారు. దాన్ని ఒప్పుకోడానికి నేను సిద్ధంగా లేను. అల్లుడు అయినంత మాత్రాన క్యాబినెట్‌లోకి తీసుకోకూడదని ఎక్కడయినా. రూలుందా? వారంటే మా కందరకు గౌరవము. వారు సహృదయులు, మితభాషి. జెంటిల్ మన్ ఆఫ్ ది ఫస్టు కోర్టు. ప్రతి ఒక్కరము వారిని గౌరవిస్తాము. కాని దురదృష్టవశాత్తుగా, తాము ఫ్రెంచి రెవల్యూషన్‌న్ని పుస్తకాల్లో చదివి వుంటారు. ఫ్రెంచి రెవల్యూషన్‌లో అమాయకులైన చాలా మంది గెలిటిన్‌కు ఎర కావలసి వచ్చింది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వము యొక్క తీరు. పద్ధతి చూస్తే-నేను చెబుతున్న వెగటు పుట్టించే పద్ధతులు చూస్తూ ఉంటే, అమాయకులు గెలిటిన్‌కు గురికావలసి వస్తున్నదని బాధతో చెబుతున్నాను. ఈ రోజు మొత్తంగా 3.5 శాతం వున్నటువంటి వారు కాంగ్రెసు హయాములోనూ వున్నారు. నేను కాదని అనను. But Congress party never gave that impression of encouraging one community or one caste.

(ఇంటరప్షన్స్)

పలువురు ట్రెజరి బెంచి సభ్యులు :— "చేసింది . . చేసింది . . చేసింది . .

This is all going to effect that budget. I have not raised any allegation against anybody without any material.

మిస్టర్ స్పీకరు :— బడ్జెటు గురించి చెప్పండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఈనాడు ప్రతిచోట — ఒక్కసారి పేర్లు చదువుతాను. పలుపదిమంది ఈనాడు రాష్ట్రములో వున్నటువంటి అన్ని పివుటల్ ఆర్గనైజేషన్స్‌ను ఒక కమ్యూనిటీకి యివ్వడం జరిగింది. ఎందుకు ? మిగతా కమ్యూనిటీ వారు గొడ్డు పోయారా ? మిగతా కమ్యూనిటీలో తెలుగు

మేధావులు లేరా ? తెలుగు రక్తము, తెలుగు ఉత్తేజం వాళ్లలో లేదా ? ఇదేనా ఈ ప్రభుత్వము నడుపుతున్న వ్యవస్థ ? ప్రతిచోట వర్గ వైషమ్యాలు. ఎన్నడూ, ఎపుడూ గొడవలు లేకుండా ప్రశాంతంగా నడిచే పరిస్థితి వుంటే, ఈనాడు కులతత్వాలతో మారణహోమం పెరిగే అవకాశాన్ని కల్పించే విధంగా ఈ ప్రభుత్వము ప్రవర్తిస్తున్నది.

మరొకసారి ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చూడండి. అక్కడ మొత్తము తమ వారికే కావాలి. అక్కడ ఎవరెవరున్నారంటే ఖాను ప్రసాదు, డా. వర్లు – ఆయన పేరు వెంకటేశ్వరరావు అయితే 'వర్లు' అయ్యారు. మూడవది తాతారావు ........

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. గౌరవ సభ్యులు ఒక కులాన్ని ఎత్తి చెప్పడం, వర్గాన్ని గురించి చెప్పడం జరుగుచున్నది. నేను ఒకటి అడుగుతున్నాను. వారి ప్రభుత్వము అధికారములో వున్నప్పుడు – నేను ఒక కులానికి సంబంధించిన వ్యక్తిగా ఒక కులంగా, రెడ్డిగా, ఫలాని దానిలో రెడ్లు వున్నారని ఎత్తి చెబితే వారు సహిస్తారా ? ఈ విధమైన వర్గ వైషమ్యాలను పెంచి పోషించి, మీరే తిరిగి రాష్ట్రములో అడుగడుగునా మీ పదవుల కోసము కులతత్వాలను రెచ్చగొట్టే ఘోరణమైన ప్రవర్తనలను, ప్రజలు గమనిస్తూనే వున్నారు. ఈ విధానముతో మీరు ఎపుడు కూడా రాజ్యములోకి రాలేరు.

శ్రీ డి. కె సమరసింహారెడ్డి :— 300 కోట్ల రూపాయల వర్తగల ఇండస్ట్రీ వస్తే, దాన్ని ఎవరికి యిచ్చారు ? కార్డ్ లెస్ కో ఇండస్ట్రీకి యిచ్చారు. You have given it to a person who is neither the resident of this state nor the N. R. I. but who belongs to a different State. What is the consideration ? Caste consideration whatelse it is? దానిలో కూడా డిసర్వింగ్ గా ఈ రాష్ట్రము నుండి వున్నవారు ఎంతోమంది వున్నారు. వారికి యివ్వండి. వేరే రాష్ట్రము నుండి తెప్పించుకోవడంలో అర్థమేమిటి ? నాన్ రెసిడెన్సియల్ ఇండియన్ వుంటే తెప్పించుకోండి. నేను నోటితో టూకీగా చెబుతున్నాను. ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఈ విధమైన వ్యవహారంగా నడుస్తున్నది. వేరే వారికి అవకాశం యివ్వరు. సీతారాంగారు ఏదో చెప్పబోతున్నారు. కాని ఆయనకు తెలుసు, మనసులో తెలుసు. కాని గత్యంతరం ఏమి లేదు. పాపం ఏమి చేస్తారు ? మగల అది కూడా పోతుందేమోనని భయం.

శ్రీ టి. సీతారాం :— దురదృష్టవశాత్తు ఈ శాసన సభలో బడ్జెటు ప్రసంగములో కులాల పేరిట మాట్లాడడం జరుగుచున్నది.....

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నేను సీతారాంగారిని గురించి ఏమీ మాట్లాడలేదు

శ్రీ టి. సీతారాం :— కులం పేరిట మాట్లాడడం దురదృష్టకరం అయితే కులం పేరిట పర్టికులర్ గా గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించడం జరిగింది కనుక, ఒక నాడు ఆంధ్ర రాష్ట్రములో 20–22 జిల్లాలున్నప్పుడు 18 జిల్లాలలో రెడ్లు పరిషత్తు చైర్మన్లు అయిన సందర్భములున్నాయి.

(ఇంటరప్షన్స్)

రెడ్లను పెంచి పోషించింది . . . . . . ఈ విధంగా మాట్లాడం . .

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇంకా చాలా విషయాలున్నాయి. లెట్ హిమ్ నాట్ ప్రొవోక్ మి . . . .

(ఇంటరప్షన్స్)

It is utmost disgusting for me to speak on a particular community That I am sorry to say.

. . బెల్ . .

శ్రీ టి. సీతారాం :— స్పీకర్ గారు ఈ విధంగా మా గొంతు నొక్కితే ఎట్లా? తమరు చైర్ లో వున్న గౌరవముతో మేము వున్నాము.

మిష్టర్ స్పీకర్ :—సీతారాం గారు మీరు ఆవేశంలో అటూ, ఇటూ రాళ్ళు వడేస్తూనే వుంటారు. నేను ఎప్పుడు గొంతు నొక్కడం జరిగింది? మిమ్ములను ఆపడం ఎప్పుడు జరిగింది? నేను మాట్లాడింది ఏమిటంటే బుచ్చయ్య చౌదరి గారో మీరో ఎవరో ఒకరు మాట్లాడండని అన్నాను. మరి గొంతు నొక్కడం ఎక్కడ జరిగింది? నేను ఎప్పుడూ గొంతు నొక్కడానికి ఇక్కడ కూర్చోలేదు. మీ అభ్యంతర మేమిటో చెప్పండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—నా టైంలో పది నిముషాలు తీసుకొన్నారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—ఇప్పుడు గౌరవ అభ్యుదయం గల శాసన సభ్యులు సమరసింహారెడ్డి గారు మాట్లాడుతున్న విధానానికి నేను నా తీవ్ర నిరసన తెలుపుతున్నాను. వారు ఏ ఉద్దేశముతో ఈ రాష్ట్రములో వున్న వర్గాల వారిని వర్గాలుగా మార్చడం కోసము ఉపన్యాసాలు చేస్తున్నారు. అది రికార్డు రూపంలో ప్రెస్ ద్వారా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా వెల్లుతున్నది. ఈ సందర్భంగా వారు చెప్పిన విధానం ప్రకారం, ఈ ప్రక్కన వున్న శాసన సభ్యులు కూడా కులం పేరుతో ఆనాడు జరిగిన తీరు, ఎవరు ఎవరు ఏ ఏ పనులలో వున్నారు? ఎవరెవరికి లైసెన్సులు వున్నాయో అవన్ని చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను. అవి చెప్పిన నాడు.

(ఇంటరప్షన్స్)

1-15 p.m.

మేము కూడా ఆ విధంగా చెపితే మీకు తెలుస్తుంది. మా పార్టీలో అన్ని కులాల వారు ఉన్నారు. కుల తత్వాన్ని ఈ విధంగా రాష్ట్రంలో చెప్పడం

మొదలుపెడితే మీరు ఎక్కడికి వెళతారో తెలియదు, దయచేసి దీనిని ఎక్స్పంజ్ చేయమని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి:—సమరసింహారెడ్డిగారు కొన్ని విషయాలు చెబుతున్నారు. తరువాత ఫైనాన్సు మినిష్టరుగారు దీనిని ఖండించే విధానం ఉంది. వారు రిప్లయి ఇస్తారు. సమాధానంలో చెబుతారు. ప్రొసీజరులో నడవనివ్వండి కాని మధ్య మధ్య లేవనిస్తే ఎట్లా ?

శ్రీ సి. నర్సిరెడ్డి:—ఈ సభలో మీరు చేసిన పొరబాట్లు వారు చేసిన పొరబాట్లు చెబితేనే ప్రజలకు తెలుస్తుంది. తప్పకుండా వీరు చేసిన పొరబాట్లను చౌదరిగారిని కూడా చెప్పమనండి. అందరికి తెలుస్తుంది.

(ఇంటరప్షన్స్)

Sri D. K. Samarasimha Reddy:—I had not used a single unparliamentary word. Whatever I said is based on records and documentary evidence. నేను వట్టిమాటలు చెప్పడంలేదు. నేను చెబుతున్న దానిని కాదు అని అంటే కాంగ్రెస్ పార్టీ సభ్యులందరి తరఫున నేను చెబుతున్నాను, కాదు అంటే మేమందరము రిజైను చేయడానికి సిద్ధముగా ఉన్నాము. I have got facts and figures.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:—మీరు 30 సంవత్సరాలు చేసినవి అన్ని చెప్పడానికి మేము సిద్ధముగా ఉన్నాము. మీరు రిజైను చేస్తారా ?

Sri D.K. Samarasimha Reddy;—I have no pleasure in speaking like this, because I am conscious of the fact that I am hurting my friends. But, yet, my duty-commands me to say. I have to place all the facts before the House, so that they reach the people. ప్రజలందరికి కూడా తెలియాలి. తెలవకపోతే.. ... . . .

(ఇంటరప్షన్స్)

40 పేర్లు ఇస్తాను.

(ఇంటరప్షన్స్)

డా. ఎం.వి. మైసూరారెడ్డి:—రిప్లయి మినిష్టరు ఇస్తారు.

Sri D. K. Samarasimha Reddy:—I am quoting the facts.

Mr. Speaker :—It is all right. Quoting the facts for the purpose of what ? For the purpose of budget ?

Sri D. K. Samarasimha Reddy:—For the purpose of the Budget; How this has affected the Budget ?

Mr. Speaker :—Mr. Tata Rao was appointed much earlier. He was given extension of five years.

Sri D. K. Samarasimha Reddy :—That is why at the outset, I have said that there are good people and bad people. I have complimented even the induction of Dr. Venkateswara Rao.

Mr Speaker :—The purpose of the Budget is to see that the developmental activities in the State are attended to.

Sri D. K. Samarasimha Reddy :—Development means, It is the development of one community. What is the policy of the....

Mr. Speaker :—You suggest, how budget can be improved? how budget can be made

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—సార్, రాజారావు, వెంకటేశ్వర్లు, రామ ప్రసాద్, టి. వెంకట స్వామి, డా. వి. సత్యనారాయణ, సదాశివ రావు— How these people have come into the position ? Even after retirement, they came ?

Mr. Speaker : None of them ......

Sri P. Ramachandra Reddy (Sangareddi):—If you permit me, one clerification The hon'ble Speaker's statement is that on Budget, we have to confine to budget only. That is not correct, as far as general discussions are concerned. In the general discussion on the budget, the functioning of the Government all aspects of the Government will be discussed, not, only confine to the figures, resources and expenditure. General Discussion is like that and it is the tradition and rules also say that. Suppose, if it is against an individual who is not a member and who is not here, it is for you to correct.

Mr. Speaker :—How the promotions are made ? how the appointments are made - as far as they are concerned, it is the prerogative of the Government. Every Government has been doing successively in a manner beneficial or in a manner they feel they have done. Budget is something altogether different. When the Demands come, you can speak. Now, we have wasted ten minutes.

Sri D.K. Samarasimha Reddy :—It is not from my side.

Mr. Speaker :— I used the word "we" not "you"...

Sri D.K. Samarasimha Reddy :—The Hon'ble Speaker had referred to the Demands. Demands are concerned only to Departments. In the General Discussion, I have to point out in general. ఎందుకంటే నేను ఫాక్ట్సు చెప్తున్నాను. శ్రీ వై. యస్. కె. చౌదరి : ....

డా. వై. యోగేశ్వరరావు :—డా. పి. లక్ష్మణరావు, డా. వెంకటరావు, డా. కాకర్ల సుబ్బారావు, డా. గాయత్రి చౌదరి, వి. సుబ్బ రామయ్య, డా. ఎం. యి. జి. నాయుడు, లకా కృష్ణారావు, పి. ఎస్. రామమోహనరావు, అవుల సాంబశివరావు, మిస్టర్ బి. మనోహర్, అప్పారావు, ఇంకో అప్పారావు, నాగరాజు, సత్యనారాయణ, సుశీలా దేవి.— — — లక్ష్మిదేవి, డాక్టర్ వినయ బాబు, డాక్టర్ జస్వంతరావు డాక్టర్ సుబ్బారావు మొదలైనవారు చాలా మంది ఉన్నారు. ఇది యిలా ఉండగా.. 1-25 p. m.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— సభ్యులు ఒక లిస్టు చదివారు. అంటే యీ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలవారికి ఉద్యోగాలు యివ్వాలన్నపుడు వారిలో ఒకరైన కమ్మవారు పదవులలోనికి రాకూడదని, ఐ. ఏ. ఎస్. చదువుకున్నావారు, బ్రాహ్మణులు మొదలైనవారికి కూడా ఉన్నత పదవులు రాకూడదని సభ్యుల ఉద్దేశ్యమా?

(ఇంటరప్షన్స్.)

ఇలా వ్యక్తిగతంగా ఒక వ్యక్తి ఫలానా వారిని కావాలని, ఫలానా వారు అక్కర లేదని చెప్పే విధానం మంచిది కాదు. అట్లా అయితే అది కుల వైషమ్యాలను రెచ్చగొట్టేటట్లు ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇదే విధంగా యిక్కడ ట్రెజరీ బెంచస్ వారు కూడా మాట్లాడితే చాలా యిబ్బంది అవుతుంది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :— చౌదరిగారు మాట్లాడడానికి యిక్కడ ఏమైనా స్పెషల్‌గా ప్రివిలేజ్ ఉందా?

మిస్టర్ స్పీకర్ :— అటువంటిది ఏమీ లేదు.

శ్రీ ఎస్. విజయరామరాజు :— ఈ రాష్ట్రానికి రెడ్లు ముఖ్యమంత్రులుగా ఉన్నపుడు చౌదర్లకు కూడా లైసెన్సులు, స్టూడియోలు కట్టుకోవడానికి 200, 800 ఎకరాలు కూడా యిచ్చారు.

Sri D. K. Samarasimha Reddy :—Many of us in the House, including you and me, are concerned with the Judiciary. ఈ రోజు హైకోర్టులో ఏ జడ్జిని అయినా అడగండి Just touch any Advocate and ask him what is the position : How this Government is functioning ; what type of postings are made not only in the Judiciary but also atbou the Law Officers; how the Advocate-General has been appointed by this Government ; how the Public Prosecutor has been appointed by this Government; It speaks volumes about this.

Mr. Speaker :—Already two Budgets have gone.

Sri D. K. Samarasimha Reddy :—I am coming to that.

Mr. Speaker :—As an Advocate, you are well aware it is hundred per cent prerogative of the Government.

Sri D. K. Samarasimha Reddy :—I am coming to that. Now, the appointmen' of Judicial Officers is not the prerogative of the Government but the Departmental Counsels or the Government Counsels is the prerogative of the Government. I do not dispute it. How ? That prerogative has to be exercised judicisoulv. It is not anybody's personal property to distribute. The senior most Counsel is the Advocate-General. You created an Additional Advocate-General and appointed a junior most person, What is the credibility ? What is the qualification of that person excepting the qualification that he is the relation of the Ruling Party's Secretary. What are the terms and conditions given to him ?

ఈ రోజు ఏ ఛెరమ్స్లో ఉండో, మిమ్ములను బాబాయ్ అని పిలిచే వారికి పబ్లిక్ ప్రాసిక్యూటర్లా ?

A Junior Most Person has been posted as the Additional Advocate-General ; the result Is this State is suffering before the High Court and the Supreme Court. Is this not part of the budget ? He has been given air conditioned car. Even the Chief Minister has not been given. This persona nongrata has been given two air conditioned cars. Why ? Even Judges and Chief Justice have not been given that. With whose money you are giving this? It is all public money to which you and we are all accountable.

In the same manner, Public Prosecutors. ఈ విషయాలన్ని ట్రెజరీ బెంచస్ వారు చెప్పలేరు. కాని మేము ఇక్కడ అపోజిషన్‌లో కూర్చొని చెప్పక తప్పదు. What is the qualification ? I am concious of the fact. You are well aware of these facts. But, what to do ?

ఈ విషయాలన్ని కూడా ట్రెజరీ బెంచస్‌లో కూర్చున్నవారికి కూడా తెలుసు. This is the position.

Mr. Speaker:—It is the prerogative of the Government.

1-30 p. m. Sri D. K. Samarasimha Reddy :—In the same manner the Public Prosecutors....

(Interruptions)

Sir, I am conscious of the fact you are well aware of these things. But what to do? That is the position.

Mr. Speaker :—It is irrelevant for the Government as to who is appointed as Counsel or lawer or Advocate-General.

(Interruptions)

I hope you will finish in another five minutes. Already you have exceeded the time.

Sri D. K. Samarasimha Reddy :—I had to face a lot of interruptions. I had to loose lot of my time.

Mr. Speaker:—Sum total, I am giving you five minutes.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి :— ఇపుడు నేను అన్నీ వాస్తవాలు చెప్పినందు వల్ల వెగటుతనం పుట్టింది. కాబట్టి నేను అసలు సంగతికి వస్తున్నాను. ఈనాడు తెలుగు మాగాణి సమారాధన పేరిట....

(ఇంటరప్షన్స్)

డా. యు. వెంకటేశ్వర్లు (బాపట్ల) :— నాది ఒక పాయింటు ఆఫ్ ఆర్డర్ గౌరవసభ్యులు యిక్కడ ఫ్యాక్ట్సు ప్రెజెంటు చేస్తున్నామంటు ఒక లిస్టు చదివారు. కాని ఉన్న ఫ్యాక్ట్సు వారు సభ ముందు పెట్టకుండా ఫాల్స్ ఎలిగేషన్స్ చేస్తున్నారు. ఆ విషయం నేను రుజువు చేస్తాను. ఇపుడు సభ్యులు ఒకే కులం వారి పేర్లు చదివారు. కాని ఆ లిస్టులో చదివిన పేర్లు ప్రకారం చూస్తే వారివి ఆ కులం కాదని చెబుతున్నాను. వారు ఒకే కులం పేర్లు చదివారు. రాజకీయాలు రెచ్చగొట్టేదిగా యిది ఉందని మనవిచేస్తున్నాను. ఇట్లా యీ కాలం వృథా చేయడం మంచిదికాదు.

Mr. Speaker :— I find some sense in it because you have enumerated so many names attributing that they belong to particular community. Now, he has said most of the names do not belong to that particular community.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అయితే మొత్తం అప్పాయింటుమెంటు చేసిన వారిని కమ్యూనిటీ వైజ్ ఫిగర్స్ యివ్వమని చెప్పండి.

Mr. Speaker :— How can he do that?

Sri D. K. Samarasimha Reddy :- Let an official statement come from the Finance Minister. Let a White Paper be published and given in this House, or let a House Committee go into this.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— దయచేసి సమరసింహారెడ్డిగారు ఉపన్యాసం కొనసాగనివ్వండి. యిక్కడ కులాలవారిగా పేర్లు బయటపెడితే చాలెంజీలు చేసుకుంటున్నారు. కావలిస్తే దీనిమీద అర్ధగంట చర్చకు పర్మిషన్ యివ్వండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మాకేమీ అభ్యంతరం లేదు. 1-35 p. m

మిస్టర్ స్పీకర్ :—బడ్జెట్‌లో హాఫెన్ అవర్ డిస్కషన్ ఏమిటి? క్వశ్చన్ అవరా ఇది?

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—పెడితే 50 మంది ఎం.ఎల్.ఏ.లు పోవడానికి అవకాశం వుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—తప్పుడు సమాచారం ఇవ్వడం జరుగుతోందంటే ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—తెలుగు మాగాణి సమారాధన పేరుతో కొన్ని ఫిగర్స్ ఈ హౌజ్‌లో తప్పుగా చెప్పడం జరిగింది. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనూ, ఈ ప్రభుత్వ హయాములోనూ ఎన్ని ఎకరాలు పంచారో నేను నామాటలలో చెప్పను, ప్రస్తుతం ఆర్థిక శాఖా మంత్రిగా వున్నవారు ఇంతకు రెవెన్యూ శాఖా మంత్రిగా వుండగా 1983-84 వ సంవత్సరపు బడ్జెట్ డిమాండ్సును ప్రవేశపెట్టినప్పటి వారి రికార్డ్సు నుంచే కోట్ చేసి చెపుతాను. I am not quoting from my own records. It is from th's Governmen.'s records which was submitted to the House by the Hon. Finance Minister in his capacity as Minister for Revenue.

గౌరవ సభ్యుడు :—ఎవరు ఫైనాన్స్ మినిస్టర్?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అప్పటి రెవెన్యూ మినిస్టరుగా వున్నవారు అని తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ చెప్పాను. మీ ఫైనాన్స్ మినిస్టరు ఎవరో మీకు తెలియకపోతే ఎట్లా? 1983 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయే వరకూ ఈ ప్రభుత్వం ఖజానాలోకి తీసుకొన్న తరి పొలం 26,558 ఎకరాలు, 4 లక్షల 19 వేల 852 ఎకరాలు డ్రై ల్యాండ్—మొత్తం 4, లక్షల 46 వేల 405 ఎకరాల పొలాన్ని ఈ ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొన్నట్టు ఈ డాక్యుమెంట్ చెపుతున్నది I am not quoting anything off the records. I will read out from their records.

Mr. Speaker :—That relates to surplus land.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—ఐ యామ్ కమిటింగ్ టు దట్. ఈ సభలో చేసిన బడ్జెట్ ప్రసంగంలోనూ, మిగతా ఉపన్యాసాలలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ఏది :మీ భూమి తీసుకోలేదు, దేశం మొత్తంలో మేము ఒక్కరమే పంచామని ఇంతటి తప్పుడు సమాచారం చెప్పారు. నేను అఫిషియల్ రికార్డ్సు నుంచే కోట్ చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :—ఎవరూ చెప్పలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—నేను అఫిషియల్ రికార్డ్సు నుంచే కోట్ చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ఎంత పొలం పంచబడిందో ఆదే రికార్డుమూలకంగా చెపుతాను, 31 లక్షల 44 వేల 200 ఎకరాల భూమి భూమిలేని పేదలకు పంచడం జరిగింది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—35 సంవత్సరాలలో. . . ...

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అందులో హరిజనులకు 9 లక్షల 70 వేల 181 ఎకరాలు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు 4 లక్షల 97 వేల 572 ఎకరాలు, వెనుకబడిన

కులాలకు చెందిన వారికి 9 లక్షల 62 వేల 551 ఎకరాలు, మిగతా వారికి 7 లక్షల 18 వేల 896 ఎకరాలు పంచబడినాయి. ఇవి నేను చెప్పిన ఫిగర్స్ కావు, వారు చెప్పినవే. కావాలంటే మీ వద్దకు పంపుతాను, ఫిగర్స్ కూడా చెకప్ చేసుకోండి. ఇది అఫిషియల్ రికార్డు.

(అంతరాయము)

Mr. Speaker :—The Finance Minister will reply to it if the facts are not correct.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అదే రికార్డు ప్రకారం 66 వేల 985 ఎకరాలు లెప్టోవర్ ఫర్ ఎసైన్‌మెంట్ అని చెప్పారు.

(అంతరాయము)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :—తప్పుడు లెక్కలు.

Sri D. K. Samarasimha Reddy :—These are the figures given by your own Minister. I am not bringing it from anywhere.

Mr. Speaker :—I will be adjourning the House in few minutes.

Sri D. K. Samarasimha Reddy :—Am I making any gossip' Sir?

Mr. Speaker :—No, no. You are not making any gossip. You are making serious statements. At the same time, time constraint is there. There is some system. You may be having lot of material to discuss. But we are controlled by certain timings. In another two minutes I am adjourning the House, You must finish in two minutes. After lunch we are going to have the reply of the Finance Minister at 4.O'clock.

Sri D.K. Samarasimha Reddy :—I shall continue in the evening.

Mr. Speaker :—No continuation. I will not allow. I will just allow another two minutes for you.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—వంచింది ఇంత పాలం అయితే దానిని దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టే విధంగా ఏవేవో పేర్లు, బజ్‌వర్డ్స్ యాడ్ చేసి బడ్జెట్‌లో తప్పుడు రూపకల్పన చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లుతుంది. ఇందులో కూడా ఈ ప్రభుత్వానిదే మొదట ర్యాంక్ అని చెప్పుకోవచ్చును. ఇక రాష్ట్రంలో శాంతిభద్రతల విషయం చూద్దాం. ఈ రోజు పోలీసు స్టేషన్లలో చూస్తే-రైట్ ఫ్రం ది స్టేజ్ ఆఫ్ ఫస్ట్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు-ఏమి పరిస్థితి వుందో ఇక్కడ వున్న న్యాయ శాస్త్ర పట్టభద్రులు, ఎడ్వకేట్స్‌గా ప్రాక్టీస్ చేసే వారందరికీ తెలుసు. పోలీసు స్టేషన్లలో స్టేషనరీ వుండదు, పోలీసు వాళ్ల జీపులకు పెట్రోలు ఉండదు. డీజిల్ ఉండదు, ఎవరైనా పోయి కంప్లైయింట్ ఇస్తే వాళ్ళు పేపర్లు తెచ్చి ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—ఇది ఇప్పుడే మొదలైందా? పూర్వంనుంచి ఉందా?

(నవ్వులు)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—ఇప్పుడు చాలా ఎక్కువైంది.

మిస్టర్ స్పీకర్ :—ఆ పరిస్థితి తెలుసు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అందుకే నేను మిమ్ముల్ని కలుపుకొని చెపుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అసలు కాంగ్రెస్ వారి కాలంలో జీపులు లేవు. తెలుగుదేశం వారు జీపులు మాత్రమే ఇచ్చి పెట్రోలు పోయించుకోమంటున్నారు. ఊరికే పోటీ పడుతున్నారు. వాళ్ల ఇద్దరి కథా ప్రజలకు తెలిస్తే చాలా ఇబ్బంది, కాస్త దాచుకోమ్మనండి.

శ్రీ డి. శ్రీపాదరావు:—వారు బాధపడనవసరంలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—ఇకపోతే ఈనాడు పోలీసు స్టేషనుకు వెళ్ళి రిపోర్టు ఇవ్వాలంటే కూడా ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది. పోలీసులు మేజర్ సిటీలలో పట్టపగలు జనాలను ఎత్తుకుపోయి హత్యలు చేసినా పట్టించుకొనే దిక్కులేని పరిస్థితి అయిపోయింది. ఈనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలవల్ల పోలీసు వ్యవస్థ డిమోరలైజ్ అయిపోయింది. సీనియారిటీని ప్రక్కకుపెట్టి తమ ఇష్టం వచ్చినట్లు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు సీనియారిటీ ఇస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ మెడల్స్ ఇస్తున్నారు. దానిలో కూడా దురదృష్టవశాత్తూ అంతా కమ్మ కమ్మగా అయిపోయింది.

మిస్టర్ స్పీకర్ :— మీరు లాయరే, నేను కూడా లాయరే, ఒక విషయం...

Sri D. K. Samarasimha Reddy :—What am I to do ? Thers are the hard realities.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :—నేను సమాధానం చెపుతాను. ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్స్ - ఇవన్నీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం జరుగుతాయి. ఎవరికైనా అన్యాయం జరిగితే వాళ్ళు కోర్టుకు పోవడం జరుగుతుంది. పర్టిక్యులర్ స్టేక్‌లో సెలక్షన్ విషయం వస్తుంది. There Government d cides who has to be there. నార్మల్ కోర్సులో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రక్కకు పెట్టి మినిస్టర్స్‌గానీ, ఎవరుగానీ చేసేది ఏమీలేదు. అలాంటప్పుడు ఇష్టంవచ్చినట్లు ప్రమోషన్స్ ఇస్తున్నట్లు ఎటా చెపుతారు ?

Sri D. K. Samarasimha Reddy :—I will quote a small instance. There was an Inspector of Police who was persona-non-grata to this Government. He has highly meritorious records to his credit and he h d 24 m nths to [illegible] June [illegible] him from getting Police

Medal and consequentially to deprive him of his IPS this Government got his house searched under the pretext of ACB Having not found anything said; "Assets disproportionate to his income." What are the assets? The value of the House was said to be Rs. 1 lakh out of which Rs. 70,000 was loan given by the Government and Rs. 30,000 savings of his and his wife. Why he was discriminated? I am just quoting an instance to show how the Department has been proceeding in its approach.

Mr. Speaker:—I will also give an illustration where person got umpteen number of rewards and not appearing in a single case before a Court of Law. There are manipulations. And this is going on since so many years.

Sri D. K. Samarasimha Reddy:— Just show that the person non-grata he has been made to suffer like this. That is what is happening in the State.

Mr. Speaker:—These are all departmental activities which you are mentioning and not government action. That is what I say Please try to finish.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నౌ ఐయామ్ కమింగ్ టు దట్. నేను ఎందుకు మనవిచేయవలసివచ్చిందంటే అఫిషియల్ ఫిగర్స్ తీసుకొంటే లా అండ్ ఆర్డర్ పరిస్థితి తెలుసు.

Mr. Speaker:—I have said in the beginning it self..

Sri. D. K. Samarasimha Reddy:—What to do, there were interruptions from that side.

Mr. Speaker:—Minus interruptions you got ten minutes., please.... You must be charitable to the Chair also. In two or three mintues you finish it.

Sri D. K. Samarasimha Reddy:— Okay, Sir. ఇప్పుడు, నంబర్ ఆఫ్ మర్డర్స్, నంబర్ ఆఫ్ రేప్స్, పోలీసు లాకప్ డెత్స్, పోలీస్ స్టేషన్స్ రేప్స్, డెకాయిట్స్, పిటి పర్సెంట్ చూసినప్పుడు ఈనాడు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత అధ్వాన్న స్థితికి దిగజారిపోయిందో అర్థం అయిపోతుంది. దానికి తోడు ఈనాడు పెరగ్రిస్టుప్ రాష్ట్రంలోవల విశృంఖల విహారం చేస్తున్నారు. కొన్ని జిల్లాలలో-the writ of this Government is not running చాలా చోట్ల పోలీసువాడు కూడా పోవడానికి భయపడే పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో వచ్చింది. చక్కగా ఉన్న రాష్ట్రం ఈనాడు ఈ స్థాయికి చేరిపోయింది. ఎందుకంటే, యీ ప్రభుత్వం యొక్క అపమర్థ విధానం వల్లనే కాని మరేదో కాదని మనవిచేయక తప్పదు. అంతేగాక, ఈ విధంగా ఒక ప్రక్క దురదృష్టకరంగా ఉందని నేను చెప్పితే ఏదో వారు పొలిపోక్ అవుతున్నారు, 1·45 p. m.

కాబట్టి నేను దానిలోకి పోను, ఇది ఏవిధంగా జరుగుతోంది? తెలంగాణా ప్రాంతం ప్రజల దెబ్బ ఏమిటో చూశారు, తెలంగాణా ప్రజలయొక్క ఉత్సాహం చూశారు. తెలంగాణా ఉద్యమంయొక్క వేడితనాన్ని రుచి చూశారు. ఇంకొకసారి అదేవిధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా, తెలంగాణా ప్రజల పట్ల చూపుతున్న వివక్షత చూస్తుంటే, మళ్లీ పునరావృత్తం అయ్యే పరిస్థితి ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఆ పరిస్థితి కల్పించవద్దని మనవిచేస్తున్నాను. ఈనాడు అధ్యక్షా, తాము చూడండి? ఎ.పి.పి. ఎస్.సి. తరఫున పరీక్షా కేంద్రాలు పెడితే మొత్తం తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదు సిటీ ఒకటినే పెడుతున్నారు. వేరే జిల్లాల వారు ఎక్కడికి పోవలసిన అవసరం లేదు. మీరు ఏ దామాషా ప్రకారం మిగతా ప్రాంతాలలో పెడుతున్నారో అదే దామాషా ప్రకారం ఇక్కడ ఎందుకు పెట్టరు? కాలేజీల ఇష్యూలో, స్టార్టు చేసే ఇష్యూలో మిత్రులు శ్రీ నరసింహారెడ్డిగారు. వేరే సోదరులు చెప్పారు. ఏ పరిస్థితుల్లో కాలేజీస్ ఈ ప్రాంతంలో అన్యాయం జరుగుతుందో, పర్సెంటేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ విషయంలో చెప్పడం జరిగింది. ఈనాడు రాష్ట్ర మొత్తం మీద పర్సెంటేజ్ 29.72 శాతం లిటరసీ ఉండేది.

Mr. Speaker :—They are all the facts which have been stated already:

Sri D.K. Samarasimha Reddy :– Now I am only quoting the percentago of literacy- the percentage of literacy in Telangana area is only 21% What steps is the Government taking to improve literacy? ఏమి చేయాలంటే, ఎక్కువ సంఖ్యలో స్కూల్స్, కాలేజీలు తెరవాలి టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్ తెరవాలి, కాలేజీలు లిబరల్‌గా తెరవాలి. చాలా విద్యార్థులకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలి. వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న పేదల పిల్లలు ఎంతమంది చదువుకోలేకపోతే వారికి స్థోమత కల్పించడానికి అధికంగా సహాయం చేయాలి. లిటరసీ పర్సెంటేజ్ పెంచినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. కాలేజీల్లో చూసినప్పుడు మొత్తం ఈనాడు అధ్యక్షా....

Mr. Speaker:—All those details have been given. Now, you say the last word. I am adjourning the House.

Sri D. K.Samara Simha Reddy : —Sir, I am winding up the debate అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో ప్రతి విషయంలో నేను మొదట మనవి చేసినట్లుగా, this Government lacks vision, lacks foresight, lacks depth, lacks understanding. This Government lacks even simplest commonsense of keeping the integrity of the State. This Government has been behaving in such a manner which undermines the very existence of the State as a unified State and undermines law and order sitnation of this S ate. ఈ ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి తప్పుడు విధానాల వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోతోంది. తమవారికి తమకు కావలసిన వారికి అనమద్దులకు రిలాక్సేషన్, ఎగ్జంప్షన్స్, ఉద్యోగాలు

ఇస్తూ, ఈనాడు ఈ రాష్ట్రాన్ని దివాళా తీసే పరిస్థితికి తెచ్చినటువంటి ఈ ప్రభుత్వం యొక్క ఈ బడ్జెట్‌ను సరైన పద్ధతిలో. సక్రమంగా ఇప్పటికైనా కండ్లు తెరుచుకుని రాష్ట్రాన్ని ఏ విధంగా పరిపాలించాలో ఆలోచించాలి. ఎడమ ప్రక్క కూర్చున్నంత మాత్రాన వామపక్షాలు కాలేము. మీ విధానాలు వామపక్ష విధానాలు అయితే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—The House stands adjourned to Four O'clock.

(The House then adjourned at 1-51 p.m. till 4-00 p.m. in the Evening

The House re-assembled at 4-00 p. m.

(Mr. Speaker in the Chair)

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, కోరం వున్నప్పటికీ, మాకు జవాబు అక్కర లేదు. ఓటింగ్ పెట్టి బడ్జెట్ పాస్ చేస్తే చాలు. మాకు జవాబు అక్కరలేదు. మేము తృప్తి పడినాము. 4-00 p. m.

శ్రీ కె. నారాయణ రావు :- అధ్యక్షా, మేము రిప్లయ్ యివ్వకపోతే కదా.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, కోరం లేదు.

మిష్టర్ స్పీకర్ :—29 మంది సభ్యులు వుంటే కోరం వున్నట్లే. కోరం వుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, విప్‌గారు అందరినీ తీసుకు రావాలి. వారు చేతిలో విప్ పట్టకపోతే ఎలా ?

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ పి మహేంద్రనాథ్) :—అధ్యక్షా, సభకు నేను బడ్జెట్ సమర్పించిన వెంటనే రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకులు, పెద్దలు శ్రీ జాగారెడ్డిగారు ఈ బడ్జెట్ గురించి వ్యాఖ్యానిస్తూ ఒక మాట అన్నారు. అది ఏమిటంటే "ఇందులో నూతనత్వం ఏమీ లేదు. మార్పు ఏమీ లేదు. ప్రగతి ఏమీ లేదు." అది వారి నోటి నుండి మరుక్షణంలో ప్రెస్‌కు వ్యాఖ్యానం రూపంలో చెప్పినటువంటి మాట. అధ్యక్షా, ఈ సందర్భంగా వారికి మనవి చేస్తున్నాను. దేశంలోనే మొదటసారిగా కేంద్ర ప్రభుత్వం వారు ఈ జీరో బేస్డ్ బడ్జెట్ విధానాన్ని కేంద్రంలో ప్రవేశపెట్టి రాష్ట్రాలన్నింటిని, ఆ విధానాన్ని అనుసరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఆ మేరకే మన రాష్ట్రంలో కూడా ప్రప్రథమంగా ఈ 1987-88 సంవత్సరంలో జీరో బేస్డ్ బడ్జెట్ విధానాన్ని సూత్రప్రాయంగా అనుసరించడం జరిగింది. అధ్యక్షా, దీనివల్ల ఏమిటి ప్రయోజనం అన్న విషయాన్ని మనం తెలుసుకోదలచుకున్నట్లయితే ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులు, ప్రభుత్వరంగ సంస్థల నిర్వాహకులు, తాము నిర్వహించే కార్యక్రమాలు గాని, లేదా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల గురించి కాని బడ్జెటులో నిధులు సమకూర్చమని ప్రతిపాదనలు చేసినట్లయితే, ఆ ప్రతిపాదన

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకంగా వున్నదని, ప్రయోజనకరంగా వున్నదని, సమీక్షించి పరిశీలించి, ఫైనాన్స్ డిపార్టుమెంట్ కు చెప్పవలసిన బాధ్యత మొదటిసారిగా ఈ అధికారుల పైన పడింది. అందువల్ల అన్ని డిపార్టుమెంట్స్ వారికి ఆదేశాలు యిచ్చాము. అంటే దాని అర్థం ఏమిటి? ఈ బడ్జెట్ విధానంలో మొదటిసారిగా వ్యయ బాధ్యతలు, ఖర్చు బాధ్యతలు అధికారులపైన విధించడం జరిగింది. ఇది ప్రజలకు ప్రయోజనకరం అవునా, కాదా, అవసరమా అనే ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ణయించవలసింది మంత్రి కాదు దాని అవసరం, ప్రాధాన్యత నిర్ణయించేది ప్రభుత్వం కాదు. ఖర్చు చేసే అధికారులు తాము నిర్వహించే కార్యక్రమానికి నిధులు కావాలని ప్రతిపాదిస్తున్నారు. నిధులు అవసరమా అనేది ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించి ఫైనాన్స్ డిపార్టుమెంట్ కు, ప్రభుత్వానికి నివేదించుకోవలసిన అవసరం ఏర్పడింది. దీనివల్ల మహా గొప్ప ప్రయోజనం ఏమిటంటే అవసరంకానటువంటివి, ప్రజల ప్రయోజనానికి ఉపకరించనటువంటి కార్యక్రమాలు ఏవయినా వుంటే వదలుకోవడానికి, అంతకంటే ప్రధానమైన కార్యక్రమం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే నిధులను సమకూర్చుకోవడానికి అవకాశం కలిగింది. ఈ విషయంలో ఒక మామూలు ఉదాహరణ చెప్పాలంటే మన మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ నిజాం కాలం నుండి ప్లేగ్ అనే పద్దు క్రింద నిధుల కేటాయింపు జరుగుతోంది. నిజానికి ప్లేగ్ అనేది లేదు. ప్లేగ్ కు సంబంధించిన కార్యక్రమం లేదు. కానీ బడ్జెట్ లో మాత్రం ఆ పద్దు యథాతథంగా కొనసాగుతూనే వున్నది. అధికారులు ఏమి చేస్తున్నారు? దీన్ని తొలగించక, పద్దు నుండి మినహాయించక ఏమి చేస్తున్నారు? వారు దాని గురించి ఆలోచించలేదు. ఈయొక్క పునరాలోచన విత్త విధానాన్ని మనం అనుసరించిన తరువాత ఆ డిపార్టుమెంట్ పైన, అధికారులపైన, ఎవరయితే ఈ ప్లేగ్ క్రింద యింత డబ్బు కావాలని ప్రతిపాదిస్తున్నారో వారిని "అయ్యా, యిది ఎక్కడ పని చేస్తోంది? ఏ పనికి ఉపయోగిస్తున్నారు? ఎవరి క్రింద పని చేస్తున్నారు" అనేదంతా పరిశీలించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దీని అవసరం వుందని దాన్ని ధృవీకరించవలసిన అవసరం ఏర్పడినందువల్ల విధిలేని పరిస్థితులలో 'ఈ పద్దు లేదు. దీన్ని మరొక కార్యక్రమానికి వాడుకుంటున్నాము, దీని సిబ్బందిని, దీని డబ్బును మరొక కార్యక్రమానికి వాడుకుంటున్నాము' అని చెప్పడం జరిగింది. మరి ఇటువంటప్పుడు మన ఫైనాన్స్ నిపుణులు, ఆర్థిక వ్యవహారాలు తెలిసినటువంటి మన అధికారులు దానిని మరోసారి వెరిఫై చేసుకొని, ధృవీకరించుకొని ఈ ప్లేగు అనే పదాన్ని తీసివేయవలసి ఉంది. ఇప్పుడు ఎవరైనా అడగవచ్చు

4-10 p. m. మరి ఈ సంవత్సరం బడ్జెట్ లో మీరు ఇది తీసివేసారా అంటే అది ఇంకా తీసివేయలేదు. ఎందుకంటే ఇవన్నీ ఒక్క నాడు అమలులోకి వచ్చేవి కావు, ఒక్క క్షణంలో అమలులోకి వచ్చేవి కావు. ఈ విధానాన్ని అనుసరించమని వెంటనే అన్ని విభాగాలకు ఆదేశాలు ఇచ్చినప్పుడు ఒక్క నాలుగైదు డిపార్ట్ మెంట్స్ మాత్రమే, అందులో మెడికల్ అండ్ హెల్త్, అగ్రికల్చర్, కొన్ని డిపార్ట్ మెంట్స్ వారు నివారించగలిగారు. అంటే మనము సూత్రప్రాయంగా దీనిని

అంగీకరించడం వల్ల ప్రాసెస్ ఆఫ్ జీరో బేస్‌డ్ బడ్జెట్ కార్యక్రమం ప్రారంభమయింది. అందువల్ల నిర్ణయం జరిగిపోయింది. ఇకముందు బడ్జెట్‌లో ప్లేగు అనే పదము ఉండదు. కనుక మనవి చేసేది ఏమిటంటే ఈ రకంగా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా, ప్రజలచేత రాబట్టిన ఈ బడ్జెట్‌లోని మొత్తాన్ని నిజముగా వారి ప్రయోజనాలకు వాడుకుంటున్నామా లేదా, ప్రజల అవసరాలకు తగిన ప్రాతినిధ్యం యిస్తూ ఖర్చు చేస్తున్నామా లేదా అనే దానికి ఇది మనకు ఎంతో ఉపకరిస్తుంది. అందువల్ల ఇది కొత్తదనమే కాదు, ఒక మార్పు అందువల్ల పెద్దలు నూతనత్వం లేదనడం సమంజసంగా లేదు. ఎందుకంటే కేంద్రం ఆదేశం ప్రకారం మనము అనుసరిస్తున్నాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— ప్లేగు అనే పదం విషయం చెపుతూ జీరో బేస్డ్ బడ్జెట్ పద్ధతి అనుసరిస్తున్నాము అన్నారు. ఉదాహరణకు ప్లేగు విషయం చెప్పామన్నారు. దానిని ముగించి వారు వేరే దానిలోకి పోతున్నారు. కాని జీరో బేస్డ్ బడ్జెట్ అంటే మేము అనుకున్నది ఈ సంవత్సరం కొన్ని ప్లానులు పెడతాము ఆ కనస్ట్రక్షన్ పర్టిక్యులర్స్ తెప్పించుకుంటారు. అది ఫెయిల్ అవుతోంది అనుకుంటే దానిని ఆపివేసి వేరే దానికి డైవర్ట్ చేసేది జీరో బేస్డ్ బడ్జెట్ సిద్ధాంతం అనుకుంటున్నాము. ప్లేగు అనేది ఏమీ లేనందుకు......

మిస్టర్ స్పీకర్ :— ఫర్ ఎగ్జాంపుల్ మెడికల్ డిపార్టుమెంట్‌లో ఇలా జరిగిందని చెప్పారు. డిపార్ట్‌మెంట్స్ అవసరముల కొద్దీ బడ్జెట్ పెడితే ఫైనాన్స్ వారు దానిని తుణ్ణంగా పరిశీలించి ఏదైతే అవసరమో దానిని ఇంక్లూడ్ చేయడం జరుగుతుందని అనేది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను ఇప్పుడే మనవి చేశాను. సూత్రప్రాయంగా జీరో బేస్డ్ బడ్జెట్ విధానాన్ని కేంద్రం అంగీకరించింది, రాష్ట్రం అంగీకరించింది అంటే దాని ప్రాసెస్ — కార్యక్రమం ఆరంభమయింది. ఇది సంవత్సరాంతము నడుస్తూనే ఉంటుంది. బహుశా దీని ఫలితాలు వచ్చే బడ్జెట్‌లో స్పష్టముగా తెలుస్తాయని మాత్రం నేను మనవి చేస్తున్నాను. తదుపరి పెద్దలు బాగారెడ్డిగారు రెండో వ్యాఖ్యానములో మరో మాట చెప్పారు. అది ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రాజక్టు నిర్మాణాలకు ప్రపంచ బ్యాంకు సహాయం కేంద్ర ప్రభుత్వం సహాయం తీసుకొని ప్రభుత్వం నిర్మాణం చేస్తామని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వం స్థాయిని పోస్టాఫీస్ స్థాయికి దిగజార్చినట్లుగా అనుమానం కలుగుతోంది అన్నారు.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :— అనుమానం కాదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— తమరు చెప్పినట్లుగా ఆవేశముతో చెప్పడం లేదు. నేను గాంధేయ వాదిని. నేను ఎవరి మనస్సుకు బాధ కలిగించను. మరి బాగారెడ్డిగారు కూడా అదే స్వభావం కలవారు.

శ్రీ నర్రా రాఘవరెడ్డి :— గాంధేయ వాదులు ఇప్పుడు రాజీవ్ గాంధీ వాదులు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను అనేది మహాత్మా గాంధీ కాంగ్రెస్ కాని ఇప్పటి కాంగ్రెస్ కాదనేది తమరు తెలుసుకోవాలి. నేను ఇప్పుడు మనవి చేసినట్లు పోస్టాఫీసు స్థాయికి రాష్ట్ర ప్రభుత్వమును దిగజార్చినట్లుగా ఉందని తమ వ్యాఖ్యానములో చెప్పారు. ఇది కూడా ఒక విధంగా, రాష్ట్ర ప్రభుత్వం కాకపోయినా కేంద్ర ప్రభుత్వమే రాష్ట్ర ప్రభుత్వం స్థాయిని పూర్తిగా పోస్టాఫీసు స్థాయిః దిగజార్చిందని చెప్పడానికి నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. ఉదాహరణకు చెప్పాలంటే ప్రాజెక్టుల వ్యవహారములో మిత్రులు నరసారెడ్డిగారు కూడా వారి ఉపన్యాసములో చెప్పారు. కరువు కాటకాలతో, శాశ్వత కరువు కాటకాలతో తెలంగాణాలో ఉండేది మహబూబ్‌నగర్ జిల్లా. అలాగే ఆంధ్రలో రాయలసీమ జిల్లాలు నిజాం నవాబు కలములోనే ఈ మహబూబ్‌నగర్, రాయచూరు జిల్లాలను శాశ్వత కరువు కాటకాల నుంచి విముక్తం చేయాలంటే ఏమి చేయాలని వారు చాలా లోతుగా ఆలోచించి, నిపుణుల సలహా తీసుకొని అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను నిర్మాణం చేసి దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు మహబూబ్‌నగర్ జిల్లాలో నీరు అందించి వారిని రక్షించాలని వారు నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయమే కాదు, ప్రాజెక్టు రిపోర్టు కూడా సిద్ధం చేశారు. మరి బహుశా నిజాం ప్రభుత్వం కొనసాగి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నాలుగు లక్షల ఎకరాలు సస్యశ్యామలంఅయి శాశ్వతంగా కరువు కాటకాల బాధ పోయి ఉండేది. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు ప్రతి సంవత్సరం 10 లక్షల మంది భార్యాబిడ్డలతో తమ ఇళ్ళు గ్రామా వదలుకొని ప్రాజెక్టు ప్రాంతాలకు, నగర ప్రాంతాలకు, అవసరమైతే విదేశాలకు వలసపోయి జీవితం గడుపుతున్నారు దీని వల్ల.

శ్రీ నర్రా రాఘవరెడ్డి :— స్వాతంత్ర్యం వచ్చి చెడగొట్టింది అంటారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను ఎవరిని పొగడటం లేదు. స్వాతంత్ర్య పోరాటములో మహబూబ్‌నగర్ జిల్లా తక్కువ త్యాగాలు చేయలేదు దక్కన్ గాంధీ అని పేరుగాంచిన హనుమంతరావుగారు ఆ జిల్లాలో జన్మించిన వారే. నేను ఉదాహరణకు చెప్పాను. స్వాతంత్ర్యము వచ్చింది, సంతోషమే. ఆ తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో స్టేట్స్ రీ ఆర్గనైజేషన్ కావడం వల్ల రాయచూరు, భాష పేరుతో కర్నాటకకు పోయింది. ఈ ప్రాజెక్టు సైట్ అందులోకి పోయింది. అంటే అప్పర్ కృష్ణాభీమా ప్రాజెక్టుల ద్వారా ఈ నాలుగు

-20 p. m. లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని అనుకున్నారో అది అందులోకి పోయింది. కర్ణాటక ప్రభుత్వం వారు ఉమ్మడి ప్రాజెక్టుగా దీనిని నిర్మించడానికి నిరాకరించారు. దాంతో, అక్కడున్న పెద్దలు, ఎవరైతే వినలేక, సహించలేక బాధపడుతున్నారో వారే నాయకత్వం వహించారో రాష్ట్రానికి, దేశానికి, ఢిల్లీకి . .

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవ సభ్యులు :— మహేంద్రనాథ్‌గారు కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను కూడా ఉన్నాను, వారిలాగా కార్యకర్తలా, నాయకుల గురించి చెబుతున్నాను. కొంచెం వినండి వారిని నేను ఏమంటున్నాను? ఏది ఏమైనా నేను ఎవరిని విమర్శ చేయలేదు.

(ఇంటరప్షన్స్)

డా. ఎం. వి. మైసూరారెడ్డి :— భాషా ప్రయుక్త రాష్ట్రాలు వచ్చినందు వల్ల ఈ నష్టం వచ్చినట్లు చెబుతున్నారు? అదేమిటి?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— When the Finance Minister is on his legs you are laughing. He kept quiet It is not good. Let the Finance Minister complete....

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అప్పుడున్న ముఖ్యమంత్రులకు కావలసిన శ్రద్ధ, భక్తి కూడా ప్రాజెక్టులు నిర్మించడానికి చూపనందున అది అట్లాగే ఉంది. అదే రకంగా రాయలసీమ కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడో చేయాలని, ఇంగ్లీషు వారి కాలంలోనే దాని ద్వారా రాయలసీమ జిల్లాలను కరువు కాటకాలనుండి శాశ్వతంగా విముక్తి చేయాలని మెడ్రాస్ స్టేట్‌లో ఆలోచించారు. కానీ సకాలంలో వారు చేయలేకపోయారు. చివరికి జరిగింది మహబూబ్‌నగర్ జిల్లాలో వసతి లేక ఆ అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టుల బదులుగా చాలా దిగువన గద్వాల వద్ద రావులపల్లి దగ్గర జూరాల ప్రాజెక్టుకి స్థల నిర్దేశన చేశారు. ఆ స్థలాన్ని దిగువన ఇంత క్రిందగా జూరాల ప్రాజెక్టు కడితే ఒక లక్ష ఎకరాలకు మాత్రమే నీరు వస్తుంది. మిగతా మూడు లక్షల ఎకరాలకు నీరు కావాలంటే నర్సిరెడ్డిగారు చెప్పినట్లు భీమా లిఫ్ట్ ఇర్రిగేషన్, మొలచింతపల్లి లిఫ్టు ఇర్రిగేషన్, రెండుపథకాలు సర్వే చేసి చేపట్టే అవసరం వుందని మూడు సర్వేడివిజన్స్ నియమించారు. ఇప్పుడు జూరాలతో పాటు భీమా లిఫ్ట్ ఇర్రిగేషన్, మొలచింతపల్లి లిఫ్ట్ ఇర్రిగేషన్ నిర్మాణం పూర్తి చేస్తే మహబూబ్‌నగర్‌లో నాలుగు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చును. 1981వ సంవత్సరములో అప్పటి ముఖ్యమంత్రి అంజయ్యగారు దీనికి శంఖుస్థాపన చేశారు. చేయడమే కాదు. స్వర్గీయ మహా నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ ప్రియదర్శిని అని జూరాలకు నామకరణం చేశారు కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతికి అడగాలి. అంజయ్యగారు అడిగారు. ఆ తరువాత తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి సంవత్సరమూ అడుగుతున్నాము తమ ద్వారా గౌరవ సభ్యులకు చెప్పదలచుకుంది, కేంద్రం అనుమతి అనేది నామమాత్రం. సాంప్రదాయసిద్ధం అయింది. గత ప్రభుత్వమే దీని సర్వస్వం ఆలోచించి, సమగ్రంగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి, కట్టాలని నిర్ణయం చేశారు. ప్రాజెక్టు స్థలం మారడంతో జూరాల అని నామకరణం చేశారు. నిజానికి గత ప్రభుత్వమే రూపురేఖలు దిద్దింది. అయినప్పటికి 1981 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 6, 7 సంవత్సరాలయినా ఆ నామమాత్రపు అనుమతి, ఆ సాంప్రదాయసిద్ధమైన అనుమతి అయినా ఇంతవరకూ ప్రసాదించలేదు. నేను ఇక్కడ తమ దృష్టికి తేదలచుకున్నాను. పోస్టాఫీసు స్థాయికి

దించారని అన్నారు. ఎన్ని ఉత్తరాలు వ్రాసినా కేంద్రం రాష్ట్రాన్ని పోస్టాఫీసు స్థాయిలోనే ఉంచింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, మీ అనుమతితో ఒక విషయం చెబుతాను గౌరవ మంత్రిగారంటే నాకు పర్సనల్ గా రిగార్డ్, రెస్పెక్టు ఉంది. ఈ విషయంలో పార్టీ సమస్య కాదు. ప్రజా సమస్య వచ్చినప్పుడు, రాష్ట్రాభివృద్ధి సమస్య వచ్చినప్పుడు రాఘవరెడ్డిగారు కానీ, రాజేశ్వరరావుగారు కానీ, నేను కానీ ఒకసారి కాదు పదిసార్లు చెప్పాము. ఇటువంటి సమస్యలుంటే ప్రతిపక్షాన్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని కావాలంటే డిల్లీకి వెళ్లి రిప్రజెంట్ చేద్దామన్నాము. కానీ ప్రభుత్వం వైపునుంచి మాకెటువంటి రెస్పాన్స్ లేకపోవడం చాలా విచారకరం.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పెద్దలు చెప్పవచ్చును. పోస్టాఫీసు స్థాయికి రాష్ట్ర ప్రభుత్వాన్ని దిగజార్చింది అన్నందుకు, కేంద్రప్రభుత్వం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ స్థాయికి తెచ్చిందని చెప్పడానికి మాత్రమే నేను మనవి చేశాను. రాయలసీమ కరవు శాశ్వత నివారణకు గాను ఈ తెలుగుదేశ ప్రభుత్వం తెలుగు గంగ పేరుతో-ఎప్పుడో ఇంగ్లీష్ వారి హయాంలో తలపెట్టిన ప్రాజెక్టు, మెడ్రాస్ గవర్నమెంట్ కాలంలో రూపుదిద్దుకున్న ప్రాజెక్టుకు మరో పేరుతో మంచి కార్యక్రమం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఆ నిర్ణయం తరువాత మెడ్రాస్ గవర్నమెంట్ తమకు మంచినీరు కావాలని, 15 టి.ఎం.సి. కృష్ణ నుంచి అందించాలని వారు అడగడం, ఆ సందర్భంగా తెలుగు గంగ కార్యక్రమానికి, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీగారు మెడ్రాసులో ఆరంభించారు. మహారాష్ట్ర కర్ణాటక ముఖ్యమంత్రుల సమక్షంలో రు 30 కోట్లు మెడ్రాస్ గవర్నమెంట్ యొక్క మొదటి వాయిదాగా మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి ఇచ్చారు. అంటే దానితో అర్థం చేసుకోవాలి, ఫార్మల్ ఎప్రూవల్‌ను దేశ ప్రధాని ప్రసాదించారని, పని ప్రారంభమయినది. అయినా కూడా సంవత్సరాల తగబడి "అయ్యా, దీనికి ఇందిరా గాంధీగారు ఆమోదించారు, ఆశీర్వదించారు. కార్యక్రమం ఆరంభించారు తమరు నామమాత్రంగా, సాంప్రదాయసిద్ధంగా అనుమతి ఇవ్వాలి" అని అడిగితే చివరకు ఈ రాష్ట్రప్రభుత్వ స్థాయిని పోస్టాఫీసు స్థాయికి దిగజార్చింది అని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. పెద్దలు బాగారెడ్డిగారు చెప్పిన మాటకు నేను మనవి చేసేదేమంటే వాస్తవాన్ని సభ దృష్టిం తీసుకురావడానికి కాని వారి మనసు నొప్పించడానికి మాత్రం....

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వారికి సన్నిహితంగా ఉంది. అన్నాదీయులు. వారు ఒప్పుకున్నట్లయితే కేంద్రం నుంచి అనుమతి తెచ్చే బాధ్యతను ప్రతిపక్షాల వారు కలసి వహిస్తాము. ఒకసారి సమావేశం పిలిచినప్పుడు మన రాష్ట్రం నుంచి రిప్రజంటేటివ్ లేని పరిస్థితి వచ్చిందని పేపర్‌లో చదివాము. ఈ సమస్యపై కర్ణాటక రాష్ట్రప్రభుత్వం వారిని ఒప్పిస్తే, కేంద్రంతో మేము సంప్రదించి ఒప్పిస్తాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కర్నాటక ప్రభుత్వం అస్సెంబ్లీలో తస్సదీయులో ఏదైనా కావచ్చు. 4.30 p.m.

శ్రీ ఎమ్. ఓంకార్ :— కర్నాటక ప్రభుత్వం గురించి వచ్చినప్పుడు నాకు ఒక సమాచారం తెలిసింది, అది ఎంతవరకు కరెక్టో చెప్పాలి. కృష్ణా తుంగభద్ర భీమా నదుల మీద ప్రాజెక్టులు కట్టుకోవడానికి కర్నాటకకు కేంద్ర ప్రభుత్వం అనుమతి యిచ్చినట్లు అఫీషియల్‌గా రికార్డులో ఉంది అనేది తెలుస్తున్నది. యిది ఒక రకంగా ఇంతవరకు ఉన్న ఒప్పందాలకు విరుద్ధంగా ఉన్నమాట నిజమా ? కేంద్ర ప్రభుత్వం అట్లా అనుమతి యిచ్చినదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— శ్రీమతి ఇందిరాగాంధీ గారు మద్రాసులో ఆ కార్యక్రమాన్ని ఆరంభిస్తూ 80 కోట్ల రూపాయలు మన రాష్ట్రముఖ్యమంత్రిగారికి అందించినప్పుడు అదే సమావేశములో ప్రధాన మంత్రికి ఇరువైపుల కూర్చున్న పెద్దలు అప్పుడే ఆక్షేపణ చెప్పిఉండవలసి ది. వారికి ఏదో దోషం అంటగట్టడంలేదు. ఇతరులు చెబితే వారు చేస్తున్నారని చెప్పడంలేదు. చిత్తశుద్ధితో చేసిన ఒక వాస్తవాన్ని అంగీకరిస్తూ తిరిగి దానికి విరుద్ధంగా చెప్పరాదు. అది రెజ్యూడికేటా అని ఇంగ్లీషులో అంటాము. ఒకసారి అంగీకరిస్తూ తరువాత దానికి భిన్నంగా చెప్పే అవకాశం లేకుండా పోయింది అట్లా చెబితే వారు చెప్పినమాటకి విలువలేదు కేంద్ర ప్రభుత్వ అనుమతి సంప్రదాయ సిద్ధమైనది. తెలుగు గంగ, జూరాల ప్రాజెక్టులకు అనుమతిని ప్రసాదించి తరతరాలుగా కరువుతో బాధపడుతున్న ప్రజలను ఆదుకోవాలని సభాముఖంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. శ్రీ ఓంకారు గారు అది ఏదో మంజూరు చేశారు అంటున్నారు. ఆ విషయం నాకు తెలియదు. మిత్రులు శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు గారు, సి.పి.ఐ. నాయకులు ఒక వ్యాఖ్యానము చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెటు రాష్ట్రంలో యథాతథ స్థితి కొనసాగించేదిగా కనిపిస్తోంది అన్నారు. అసలు యథాతథ స్థితిలో కొనసాగించేది ఈ బడ్జెటు కాదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆవిర్భవించి అధికారాన్ని చేపట్టిన వెంటనే ఒక నిర్ణయం తీసుకొంది. సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధి మాత్రమే ఒక లక్ష్యంగా ఈ ప్రభుత్వం పెట్టుకొంది అంతకుముందు ప్రభుత్వాలు 6 ప్రణాళికల కాలంలో యథాతథ స్థితిని కొనసాగిస్తూ వచ్చారు, దాని పర్యవసానమే బీదలు మరింత బీదలు అయినారు. ధనవంతులు మరింత ధనవంతులు అయినారు, నిరుద్యోగము పెరిగింది. శ్రీ విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ 'మీరు కేపిటలిజం వైపు పోతున్నారా సోషలిజం వైపు పోతున్నారా, కమ్యూనిజం వైపు పోతున్నారా అని అడిగారు. ఏవైపు పోయినా యథాతథ స్థితిని కొనసాగించరాదని నిర్ణయం తీసుకొన్నాము, సామాజిక న్యాయంతో కూడిన కార్యక్రమాన్ని రాష్ట్రాభివృద్ధి కార్యక్రమంగా గుర్తించటము జరుగుతోంది. దాని పర్యవసానమే సంక్షేమ కార్యక్రమాలు మిగతా అభివృద్ధి కార్యక్రమాలు, దానితో అనేక మంది సభ్యులకు అభిప్రాయభేదాలు ఉండవచ్చు.

ఇవి ఏదో ఆకర్షణీయమైన కార్యక్రమాలని, లాభదాయకమైనవి కావని, ఉత్పత్తిదాయకమైనవి కావని దీనివల్ల ప్రగతి ఏమీ ఉండదని అనేక పార్టీల వారు అనేక సార్లు ప్రవచనాలు పలికారు. నేను దానిలోకి పోవడంలేదు, దేశంలో, రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధి జరిగినప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని నేను నమ్ముచున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు :—అధ్యక్షా, ఈ సందర్భంలో నేను ఒక మాట చెప్పవలసిఉంది. సామాజిక న్యాయంతో కూడిన ప్రగతిని అర్థం చేసుకొన్నాము దాన్ని అమలు చేస్తున్నాము అని నేను పోయిన సారి మొన్న చెప్పిన వాటిని రిఫర్ చేస్తూ మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో ప్రాథమికమైన భూసంస్కరణలను చేస్తామని మేము చెప్పలేదని వారితోటి రెవిన్యూమంత్రిగారు మొన్న చెప్పారు ఆర్థిక మంత్రిగారే స్వయంగా వాగ్దానం చేశారు చట్టాన్ని తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మీరు చెప్పారుఅని రెవిన్యూమంత్రిగారికి చెబితే అలాంటి విశ్వాసం మేము యివ్వలేదు. అలాంటి ఉద్దేశ్యంలేదని బల్లగుద్ది చెప్పినప్పుడు సామాజిక న్యాయం గురించి ఎలా నమ్మమంటారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఆయా పార్టీలకు ఆయా లక్ష్యాలు, సిద్ధాంతాలు, ఆలోచనలు నమ్మకాలు ఉన్నాయి. అది శ్రీ రాజేశ్వరరావు గారి నమ్మకం. నేను కాదు అని అనను. వారి రీతిగా ఆలోచించి నమ్మే హక్కు మాకు లేదు అనడం న్యాయం కాదు. ఆరు ప్రణాళికల కాలంలో యథాతథ స్థితిని కొనసాగించనందువల్లనే ఈ స్థితి ఏర్పడిందిఅని ఈ ప్రభుత్వం నమ్ముతున్నది అది వారి దృష్టిలో ప్రయోజనకరం కావచ్చు వాస్తవం కావచ్చు, కాకపోవచ్చు. రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమం సామాజిక న్యాయంతో కూడుకొన్నప్పుడే అది అభివృద్ధి కార్యక్రమమని తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించింది. సామాజిక న్యాయంతో కూడుకొననప్పుడు అది అభివృద్ధి కార్యక్రమం కాదు అని నిర్ణయం తీసుకొంది. కాపిటలిజమ్ పైనా, సోషలిజం పైనా, కమ్యూనిజం పైనా అని అనుభవజ్ఞులైన
4-40 p.m. విద్యాసాగరరావుగారు అడిగారు. నిర్ణయాధికారం వారికి వుంది కనుక వారే అది నిర్ణయించుకోవచ్చునని మనవిచేస్తున్నాను. యథాతథ స్థితిని కొనసాగించడం ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించే విషయం కాదు, యథాతథ వాదాన్ని మామూలు గ్రామ ప్రజల వాడుక భాషలో చెప్పాలంటే గుమ్మిడి గింజలు గుమ్మిలోనే వుండాలి, పిల్లలు మాత్రం గుర్బలంలాగా వుండాలి అని. అలా వుండాలనే సిద్ధాంతం ఆరవ ప్రణాళిక దాటేవరకూ అమలు జరగలేదు. గుమ్మిడి గింజలు గుమ్మిలోనే వున్నాయా? లేక క్రింద పందికొక్కులు తిన్నాయా అనేది ఆలోచించుకోవాలి, ఎన్ని పందికొక్కులు ఎన్ని గింజలు తిన్నాయి, ఈ నాడు సామాజిక వ్యవస్థ ఎలా వున్నదీ, ఎక్కడ వున్నదీ, యథాతథ స్థితి ఎందుకు వున్నది అనే మాట ఆలోచించాలి. ఆకలితో అలమటించేవారు కనీస అవసరాలు తీరలేక బాధపడేవారు తన పరిస్థితి గురించిగానీ, భవిష్యత్తు గురించి ఆలోచించలేదు

అనేది మామూలుగా ఆమత్వానికి వచ్చే మాట. నా బోటి మామూలు కార్యకర్త గ్రహించినంతవరకూ యథాతథ వాదం దేశానికి హానికరం. ఆ వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం గమనించే 20 సూత్రాల కార్యక్రమాన్ని తీసుకు రావడం జరిగింది. మంత్రి పూజారిగారు బ్యాంకు మేళాలు జరుపుతున్నారు. ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలుగుదేశ ప్రభుత్వమే గాక కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వాస్తవాన్ని గమనించింది. వారు కూడా తమ కార్యక్రమాలను సామాజిక న్యాయంతో కూడిన ఆర్థిక న్యాయం సరైనదనే భావంతో నడుపుతూ ఆ దిశలోనే ప్రయాణం చేస్తున్నారని నేను అనుకుంటున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం కాని, జనతా వస్త్రాల పంపిణీ కాని లేదా వృద్ధులకు, వితంతువులకు వికలాంగులకు, కరువు ప్రాంతాలలో దిక్కులేని వారికి పెన్షన్స్ కాని ఈనాడు మేము ఇస్తున్నామంటే ఆకలి తీరిన తరువాత మనిషి తన పరిస్థితి వైపు ఆలోచించటానికి మళ్ళుతాడు అనే ఉద్దేశ్యంలోనే అనే భావంతోనే, ఒక రోజు కూలితో రెండు రోజుల బత్యం కొనుక్కోగలిగితే, పేదవ తన గురించి ఆలోచించుకోనే చైతన్యంకు నాంది పలకాలనే ఉద్దేశ్యంలో చేసినదే. దానినే కేంద్రమూ నమ్ముతున్నది, తెలుగుదేశం ప్రభుత్వమూ నమ్ముతున్నది. ఈ బడ్జెటులో పెన్షన్స్. సంక్షేమ పెన్షన్స్, రెండు రూపాయల కె. జి. బియ్యం ఈ బడ్జెటులో జనతా వస్త్రాలు ఈ వివరాలన్నీ వున్నాయి కనుక ఇది యథాతథ స్థితి కొనసాగించేది కాదు. యథాతథ స్థితి జరగకుండా, ప్రజలలో కొంతైనా చైతన్యం తీసుకురావడానికి ఇవి పనికివస్తుంది.

ఇక, పెద్దలు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ఇంత భారీ లోటు చూపించారు కదా ఎట్లా భర్తీ చేసారు అని అడిగారు. ఇది భారీ పన్నులను విధించే ప్రమాదానికి దారితీయవచ్చుననే అనుమానాన్ని కూడా వారు వ్యక్తం చేశారు. ఈ లోటును ఎలా భర్తీ చేయగలమో బడ్జెటు ప్రసంగంలోనే మనవిచేశాను. మన రాష్ట్రస్థాయిలో 861 కోట్ల రూపాయలు బకాయిలు వివిధ రూపాలలో వసూలు కావలసివుంది. వీలయినంతవరకూ వాటిని రాబట్టటం జరుగుతుంది. పన్నుల వసూళ్ళలో ఎన్నో లోపాలు వున్నాయి. వాటిని సక్రమంగా వసూలుచేస్తే ఇబ్బంది వుండదని ఓంకార్ గారు అనేకసార్లు చెప్పారు. వారి సలహాను కూడా దృష్టిలో పెట్టుకుని రావలసిన పన్నులు కట్టుదిట్టంగా రాబట్టటానికి క్రమబద్ధం చేయటానికి కృషి చేయడం జరుగుతుంది. అంతేకాకుండా పునరారంభ విత్త విధానాన్ని ఖచ్చితంగా అమలు జరిపి ఈ లోటు మరింత పెరగకుండా వున్న దానిని పూడ్చడానికి ఉపయోగించడం జరుగుతుంది. ప్రణాళికేతర వ్యయాన్ని కొంత అదుపులో వుంచే ప్రయత్నం చేయడం జరుగుతుంది. కేంద్రం నుండి మనకు రావలసిన మొత్తాలను రాబట్టటానికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుంది. నిజం చెప్పాలంటే ఈనాడు ధరలు పెరుగుతున్నాయి. రూపాయి విలువ తరుగుతున్నది. 14 పైసలకు పడిపోయింది. 20 సంవత్సరాల క్రితం 14 పైసలకు దొరికిన వస్తువు ఇప్పుడు రూపాయికిగాని రావడంలేదు. కాని సామాన్య మానవుని ఆదాయం మాత్రం ఆ నిష్పత్తిలో పెరగలేదు, దాని పర్యవసానంగా

ధరలు పెరిగి సామాన్య మానవుని జీవితం దుర్భరమవటమే గాక బ్రతకటమే కష్టం అయిపోతున్న ఈ రోజుల్లో కేంద్రం వారి పరిస్థితి గురించి ఎంతవరకూ ఆలోచిస్తున్నదో ఆ భగవంతునికే తెలుసు. కాని ప్రభుత్వోద్యోగులను ఆదుకోవాలని నిర్ణయించుకుని ఏ సూచిలో ధరలు పెరుగుతున్నాయో ఆ సూచి మేరకు వారి జీతభత్యాలు పెంచాలని నిర్ణయించుకున్నారు. వారు నిర్ణయించడమే గాక రాష్ట్ర ప్రభుత్వాలను కూడా అనుసరించవలసిందిగా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పే రివిజన్ కమీషన్ వేసి ఉద్యోగుల జీతాలను పెంచింది. ఇదివరలో ఇచ్చిన డి. ఎ. వల్ల రు. 115 కోట్లు, తిరిగి ఇచ్చిన డి. ఎ. వల్ల మరో రు. 40 కోట్లు ఇవ్వడం జరిగింది. ధరలను అదుపు చేయవలసిన కేంద్ర ప్రభుత్వం అదుపు చేయనందువల్ల, తన కర్తవ్యలోపం వల్ల ధరల పెరుగుదల వల్ల మన రాష్ట్రం పైన అదనంగా పడిన భారం ఎంత అని లెక్క వేస్తే పే రివిజన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం జీతాల రూపంలో చెల్లించడం వల్ల రు. 160 కోట్లు ఖర్చు

4-50 p.m. అయింది, ఈ డి. ఎ. నాలుగు విడుతలు చెల్లింపు చేస్తే రు 150 కోట్లు, అట్లాగే పెన్షనర్సుకు తాత్కాలిక సహాయం రు. 2 కోట్లు-అవి రు. 160 కోట్లు, రు. 150 కోట్లు, యివి రు. 2 కోట్లు-అవి గాక ఎనిమిదవ ఫైనాన్స్ కమీషనువారు చేసిన తీర్మానము ప్రకారము 1984-85 సంవత్సరానికి దాదాపు రు. 98 కోట్లు మనకు రావలసి వుంది. అయిదు సంవత్సరాలలో అది ఒకటి. ఇంత మొత్తం అన్ని రాష్ట్రాలకు యివ్వాలి, ఆంధ్ర ప్రదేశ్‌కు యింత యివ్వాలి అని వారు ఒక ఫిగరు యిచ్చారు. ఆ ఫిగరు, పన్నులు, ఎక్సయిజు డ్యూటీలో మన రాష్ట్రము నుండి వసూలు అయిన మొత్తములో మన వంతు కోటా దాదాపు 95 కోట్లు రావలసి వుంది కాని యింతవరకు 1984-85వ సంవత్సరానికి సంబంధించి పన్నుల నుండి మనకు రావలసిన భాగము యివ్వలేదు. అంటే అవి 98 కోట్లు, 160 కోట్లు, 150 కోట్లు, బీదవారికి యీ ధరవరల నుండి కొంత అయినా రక్షించి, వారికి తిండి పెట్టాలనే వుద్దేశముతో 180 కోట్లు రెండు రూపాయలకు కిలో బియ్యం క్రింద ఖర్చు పెడుతున్నాము, యిది కూడ అందులో కలుపుకుంటే మొత్తం దాదాపు 600 కోట్లకు పోతుంది. ఈనాడు 287 కోట్ల 76 లక్షలు యీ రాష్ట్రములో ఏదైతే లోటు అని అంటున్నామో, వాస్తవాన్ని గ్రహించి కేంద్ర పెద్దలు, నాయకులు ఆ 600 కోట్లు యిచ్చినట్లయితే యీ రాష్ట్ర ప్రభుత్వానికి లోటు బడ్జెటు కాదు, 270 కోట్ల మిగులు బడ్జెటు అవుతుందని మనవి చేస్తున్నాను. ఎందుకు మనవి చేస్తున్నానంటే, పెద్దలు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ యీ భారీ లోటును భర్తీ చేయడానికి భారీ పన్నులు విధించే అవకాశం వుందనే అనుమానాన్ని వెలిబుచ్చారు, అందుకని మనవి చేస్తున్నాను, ఏమంటే-యిన్ని మొత్తాలు మనకు రావలసి వున్నవి, అవి రాబట్టుకుంటే అదనంగా పన్నులు వేసే అవసరం కన్పించడం లేదు. అందుకని సి. పి. ఐ. నాయకులు, సి. పి. యం. నాయకులు యితర ప్రతిపక్ష పెద్దలు ఒక సలహా యిచ్చారు. చివరకు తెలుగు దేశము పార్టీ శాసన సభ్యులు కూడ తమ ప్రసంగాలలో చెప్పింది ఏమంటే, యీ మొత్తాలను రాబట్టుకోడానికి అవసరమైతే ఒక ఉద్యమం స్వరూపములో అన్ని

పార్టీల వారు ఎందుకు దీనిని అడుగరాదు అని చెప్పారు. నిజంగా గౌరవ సభ్యులు చేసినటువంటి యీ ప్రతిపాదన ఆలోచించదగిందే ప్రభుత్వం యీ విషయము పరిశీలించక తప్పదు అని మనవి చేస్తున్నాను. బి. జె. పి. నాయకులు మిత్రులు విద్యాసాగర రావు గారు మాట్లాడుతూ ఏమి చెప్పారు? రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు రాష్ట్రములో అనుక్షణము పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను ఎట్లా పరిష్కరిస్తారో తమ బడ్జెటు సమాధానములో చెప్పాలన్నారు. ఇప్పుడే మనవి చేశాను. రాష్ట్ర ప్రభుత్వం తన కార్యక్రమానికి మౌలిక లక్ష్యం ఒక మాట గుర్తించింది. అదేమంటే-సామాజిక న్యాయముతో కూడిన ఆర్థికాభివృద్ధిని అనుసరించినట్లయితే పేదత్వాన్ని నివారించడానికి-పేదవారంటే నిరుద్యోగులు-అందరికి న్యాయం కలిగించడానికి, ప్రత్యేకంగా నిరుద్యోగులకు న్యాయం కల్పించడానికి వీలు కలుగుతుందన్న లక్ష్యముతో ఏదైతే నిర్ణయము చేసుకున్నామో, నిజంగా రాష్ట్ర స్థాయిలో, కేంద్ర స్థాయిలో సమాజ న్యాయముతో కూడిన యీ ఆర్థికాభివృద్ధిని అక్షరాల అమలుపరిచినట్లయితే అది ఒక రంగములోనే కాదు-అది వ్యవసాయ రంగము కాని పారిశ్రామిక రంగము కాని, మానవుడి బ్రతుకుదెరువుకు సంబంధించిన ఏ రంగములో అయినా యీ పద్ధతిని సక్రమంగా అమలుపరచినట్లయితే-యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చుని తెలుగు దేశము పార్టీ నమ్ముతున్నది. ఒకవేళ విద్యాసాగర రావుగారు దీనితో ఏకీభవించకపోతే నేను వారిని బాధపెట్టవలసింది ఏమీ లేదు. తరువాత జనతా పార్టీ నాయకులు శ్రీ సి. నర్సిరెడ్డిగారు మాట్లాడుతూ ఒక సలహా యిచ్చారు. ముఖ్యమంత్రిగారు సభలో కూర్చుని చర్చ విని వారి అనుభవాన్ని పెంచుకుంటే రాష్ట్రానికి పనికి వస్తుందని చెప్పారు. ఆ విషయము ముఖ్యమంత్రిగారికి తెలుసునని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :—ముఖ్యమంత్రిగారికి కన్వే చేయమన్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—నేను కన్వే చేయడం ఎందుకు? ముఖ్యమంత్రి గారికి తెలుసు. వారు అన్ని ప్రసంగాలు చూస్తారు, చదువుతారు, కన్వే కాకుండా పోదు, రేపు ప్రెస్‌లో పడుతుంది. ఈ చర్చలు వింటేనే గాని ముఖ్యమంత్రిగారి అనుభవం పెరుగదు అని నేను అనుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారికి స్వతహాగా తమ అనుభవం తమకు వుంది. ఇంత పెద్ద రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రిగారు ఒక సమావేశము గాని బడ్జెటు చర్చలో భాగస్వామి కానంత మాత్రానా వారి అనుభవం పరిమితం అవుతుందని ఎవరైనా అనుకుంటే, అది వారికున్న అనుభవములో భాగము మాత్రమే, అది నా అనుభవం కాదని మనవి చేయకతప్పదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ముఖ్యమంత్రిగారికి నేను సలహా చెప్పాను. వీరు ఏకీభవించకపోతే బేధాభిప్రాయం లేదు. అయినా ఒక మంచి సలహా చెబితే కూడ దానిని అర్థం చేసుకునే శక్తి లేకపోతే విచారకరమని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అదే, ఇతరులకు లేదు వారికి వుందనుకుంటే పెద్ద ప్రమాదకరమైనటువంటి పొరపాటు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ప్రజలు యింతమంది సభ్యులను ఎన్నుకొని యిక్కడికి పంపించారు, వారి అభిప్రాయాలను సభలో చెప్పమని చెప్పారు. మేము చెప్పినప్పుడు వుంటే, ప్రజల అభిప్రాయాలు, మా అభిప్రాయాలు తెలుసుకోడానికి అవకాశం వుంటుందని చెప్పాను కాని యితరత్రా వుద్దేశము లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—మిత్రులు నర్సిరెడ్డిగారు మరొక మాట చెప్పారు. ఏమంటే-ముఖ్యమంత్రిగారు ఎలక్షన్ల సందర్భములో తమ నియోజక వర్గానికి వచ్చి యితర జనతా పార్టీ శాసనసభ్యులు నియోజకవర్గాలకు వెళ్లి ప్రచారము చేసి వారు గెలవడానికి తోడ్పడినారు అంటే అది పూరికే కాదు, తెలుగు దేశము పార్టీ శాసనసభ్యులందరు కర్నాటక రాష్ట్రానికి వెళ్ళి మైసూరులో ఆశ్రియం తీసుకున్నప్పుడు ఆతిథ్యం యిచ్చారు గాబట్టి దానికి బదులుగా వచ్చి మాకు ప్రచారము చేశారు అన్నట్లుగా చెప్పారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నా వుద్దేశము అది కాదు మా దయాదాక్షిణ్యాల వల్ల యిక్కడ వున్నారంటే, మా దయ దాక్షిణ్యాలవల్ల ఆ రోజు భాస్కరరావుగారు యిక్కడ కూర్చుని వుంటే మీకు భారతదేశములో సహకారము యివ్వడానికి మేము ఏర్పాటు చేశాము అన్నాను. సహాయం అనేది ఒకరికి ఒకరు చేసుకుంటారు. దానికి బదలు అని నేను చెప్పలేదు. దానికి బదలు చాలా ఖరీదు వుంటుంది, అది అన్నంతా చేసినా తీర్చుకోలేరు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఏది ఏమైనా తెలుగు దేశము పార్టీ జనతా పార్టీని మిత్ర పక్షముగా గుర్తించింది యితర ప్రతిపక్షాలతోపాటు. ఒక జనతా పార్టీనే కాదు, సి.పి.ఐ, సి.పి.యం, యితర పార్టీలను కూడ మిత్ర పక్షాలుగా గుర్తించి—మిత్రుడి ధర్మం ఏమంటే తనను మిత్రుడిగా భావించే వారిని ఆపదలో ఆదుకోవడం సముచితమని ముఖ్యమంత్రిగారు పాల్గొన్నారు. అంతేగాని, మైసూరులో యిచ్చిన అతిథ్యానికి ఏదో తిరిగి ఆదరించడానికి ఈ కార్యక్రమము కాదనుకుంటాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అసలు నేను అది ఏ కాంటెక్ట్సులో చెప్పాను. ముఖ్యమంత్రిగారు మాకు సహాయం చేయలేదు అనలేదు. వారు మాకు చేసినటువంటి సహాయాన్ని మరిచిపోలేదు. మీరు మరిచిపోతున్నారు. శ్రీనివాసులురెడ్డిగారు మా దయాదాక్షిణ్యాల మీద అని అన్నారుగాబట్టి మేము అన్నాము గాని మరొకటి కాదు. ఈ రోజు కూడ మేము మిత్రులుగానే వుండదలచుకున్నాము. మీకు అవసరం లేదనుకుంటే అది వేరే విషయం.

-00 p.m. శ్రీ పి. మహేంద్రనాథ్ :—డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ తిరుపతి దేవస్థానానికి సంబంధించిన 1400 కిలోల బంగారాన్ని అమ్మి ఆ డబ్బు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో పెట్టుకున్నారని చెప్పారు. అది

నిజం కాదని మనవిచేస్తున్నాను. వారు ఇంకొక మాట కూడా చెప్పారు. ఉద్యోగస్థుల వయోః పరిమితి తగ్గించడంవల్ల 200 కోట్ల రూపాయలు వృథాగా ఖర్చు పెట్టారని అన్నారు. కనస్ట్రక్షను కార్పొరేషనుకు పని లేకుండా జీతాలు ఇస్తున్నారు, ఈ విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. వయోఃపరిమితి ఎందుకు తగ్గించారు. ఇదివరకు నిజాం కాలం నుంచి కాంగ్రెస్ పాలనలో డాక్టరు చెన్నారెడ్డిగారి హయాం వరకు ఉన్నటువంటి 55 సంవత్సరాల వయోఃపరిమితిని తెలుగు దేశం ప్రభుత్వం వయోఃపరిమితిగా గుర్తించింది. అది డాక్టరు చెన్నారెడ్డిగారు 58 సంవత్సరాలు చేసారు. ఉద్యోగస్థులను కష్టపెట్టడానికి, నష్టపెట్టడానికి కాని దురుద్దేశంతో కాని మేము ఆ పని చేయలేదు. ప్రతిపక్షనాయకులు అనేకమంది చెప్పినట్లు రాష్ట్రంలో పెరిగిపోతున్న లక్షలాది నిరుద్యోగులైన యువకులకు ఇదేమైనా పనికి వస్తుందేమోనని 55 సంవత్సరాలను అంగీకరించడం జరిగింది. నిజాం కాలంనుంచి కాంగ్రెస్-ఐ కాలం వరకు లమలులో ఉన్నటువంటి వయోఃపరిమితిని అంగీకరిస్తే ఈ యువకులకు కొంతైనా ఉపయోగపడుతుందని దానిని అంగీకరించడం జరిగింది దానిని సుప్రీం కోర్టులో ప్రశ్నించడంవల్ల వారు ఆర్డరు ఇచ్చారు. ఆ ఆర్డరు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వారికి 70 కోట్లు చెల్లించింది. అది 200 కోట్లు మాత్రం కాదని మనవిచేస్తున్నాను. కనస్ట్రక్షను కార్పొరేషనును రద్దు చేసింది సంతోషంతో కాదని మనవిచేస్తున్నాను. తన కార్యక్రమ నిర్వహణలో ఎన్నో దుష్కృత్యాలకు ఆలవాలమైనందువల్ల, తన కార్యక్రమ నిర్వహణలో సంపూర్ణంగా విఫలం కావడంవల్ల, దానివల్ల ప్రయోజనం లేదని కనస్ట్రక్షను కార్పొరేషనును రద్దు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సుప్రీం కోర్టు స్టే ఇచ్చారు. అది పరిష్కారం అయింది. తీర్పు అయ్యేవరకు జీతాలు చెల్లించాలని చెప్పడంవల్ల చెల్లించవలసి వచ్చింది. ఇప్పుడు పరిష్కారం అయింది, జీతాలు చెల్లించడంలేదు. వారిని ఆబ్‌జార్బుచేసి వారు పనిలో పాల్గొంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని నిర్ణయించడం జరిగింది. తెలుగు సమాచారం గురించి మాట్లాడారు. దీనికి రూ. 80 కోట్లు ఖర్చు పెడుతున్నారని అన్నారు. ఈ సమాచారం వారికి ఎలాగ వచ్చిందో తెలియదు అది నిజం కాదు. ఒక మంచి నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నది. ఆయా డిపార్టుమెంట్లే ప్రకటనలు కాని అడ్వర్‌టైజుమెంట్సు కాని చేయాలంటే ఆశించినంత అనుభవం ఉండదు, అందువల్ల అనుభవం ఉన్నవారు అన్ని డిపార్టుమెంట్సుకు సంబంధించి ప్రకటనలు జారీచేస్తే బాగుంటుందని, ఎక్కువ వ్యయం కాకుండా డబ్బు సద్వినియోగం చేసినట్లు అవుతుందనే ఉద్దేశంతో అన్ని డిపార్టుమెంట్సు తమయొక్క ప్రకటనలు, అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇన్‌ఫర్మేషను డిపార్టుమెంటుకు పంపిస్తే ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు వాటిని విడుదల చేయడం జరుగుతుందని నిర్ణయించడం జరిగింది. బడ్జెటులో ఇచ్చిన డబ్బు సమీకరించి 4 కోట్ల 50 లక్షలు ఇందులో పెట్టడం జరిగింది. ఇందులో ఎక్కువ ఖర్చు చేసామని, తక్కువ ఖర్చు చేసామని, దుర్వినియోగం చేసామని చెప్పే అవకాశం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— దీనికి ఇన్వెస్ట్‌మెంటు 4 కోట్ల రూపాయలు అని అన్నారు. అడ్వర్‌టైజ్‌మెంట్సు ద్వారా, ప్రకటనల ద్వారా ఎంత ఆదాయం వచ్చింది? ఇది లాభంలో నడుస్తున్నదా లేక నష్టంలో నడుస్తున్నదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ప్రస్తుతం ఆ సమాచారం నా దగ్గర లేదు. గౌరవ సభ్యులు కావాలని అంటే వారికి తరువాత అందజేస్తాను. కేంద్ర ప్రభుత్వం వారు ఫ్లడ్సు క్రింద రిలీఫ్ క్రింద సహాయ కార్యక్రమాలకు ఇచ్చిన మొత్తాలలో 9 కోట్లు వినియోగించుకోలేక పోయారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 157 కోట్లు ఖర్చు చేసింది. అందులో కేంద్ర ప్రభుత్వంవారు ఇచ్చినటువంటి సీలింగు రూ. 182 కోట్లు మాత్రమే. రూ. 157 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసినప్పుడు సీలింగు అనుమతి రూ. 182 కోట్లు ఇస్తే 9 కోట్లు మిగిలిందని చెప్పడం ఆధారంతో కూడిన మాట కాదని శ్రీ రాజశేఖరరెడ్డిగారికి మనవిచేస్తున్నాను. సహకార బ్యాంకులనుంచి 16 కోట్లు తీసుకొని ఉద్యోగస్థులకు జీతాలు ఇచ్చినట్లుగా వారు చెప్పారు. అది ఎంతమాత్రం నిజం కాదని మనవిచేస్తున్నాను. దానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఇంట్రెస్టు సబ్సిడీ క్రింద 25 కోట్లు ఈ బ్యాంకులకు రిలీజు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. సిక్ ఇండస్ట్రీస్ గురించి చాలామంది గౌరవసభ్యులు అడిగారు. చాలా ఇండస్ట్రీస్ సిక్ అయిపోతున్నాయి, వారికి ఉద్యోగాలు లేకుండా పోతున్నాయి, ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలికంగా ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకున్నది. సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని అనుసరిస్తూ ఆ ఇండస్ట్రీస్‌ను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ వెనుకంజ వేయదని మనవిచేస్తున్నాను. వెంకటపతిగారు మాట్లాడుతూ ఒక విషయం ప్రధానంగా చెప్పారు-మండలాల
-10 p.m. వ్యవస్థ ఏర్పడిన తరువాత ఎసైన్‌మెంట్ కమిటీలు అసలు సమావేశం అవడంలేదు. సమావేశం అయినా ప్రతిపక్ష శాసన సభ్యులను పిలవడం లేదు అని చెప్పారు ..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎసైన్‌మెంట్ కమిటీలను తెలుగు దేశం శాసన సభ్యులతో నింపారు — ఇతర శాసన సభ్యులను వేయలేదు అని చెప్పారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— తాలూకా లెవెల్‌లో ఏర్పడిన ఎసైన్‌మెంట్ కమిటీలు రద్దయ్యాయి— ఇప్పుడు మండలాల స్థాయిలో ఏర్పాటు చేయబోతున్నారు.......

శ్రీ ఎన్. రాఘవరెడ్డి —మండలాల స్థాయిలో ఏర్పడ్డాయి—అందులో తెలుగు దేశం వారినే వేశారు-ఫుడ్ కమిటీల్లో మాదిరిగా అదర్ని వేస్తే బాగుంటుంది అన్నారు. మండల అధ్యక్షులు అందులో పని చేయడం లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను కూడా రెవిన్యూ మంత్రిగా పని చేశాను. మండల అధ్యక్షులను విధిగా పిలవమని చెప్పాము. ఇకపోతే ఎస్. సి., ఎస్. టి., బి. సి.లను వేయమని చెప్పాము......

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—మీరు తాలూకాల విషయం చెబుతున్నారు—ఇప్పుడు మండలాల విషయం ఉంది. మండలాలు వచ్చిన తరువాత కమిటీలు వేశారు, ఆ కమిటీలలో ఇప్పటికీ మండల అధ్యక్షులను పిలవమని ఆదేశాలు ఇవ్వలేదు. అయినప్పుడు చెప్పిన నామినేట్ చేశారు—అయినప్పటికీ తెలుగు దేశం వారినే వేశారుగానీ ఒక్కర్ని కూడా ఇతర పార్టీల వారిని వేయలేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్:—రాఘవరెడ్డిగారు చెప్పినమాట వారు చూసి చదివి చెబుతున్నారు కనుక ఆ జి. ఓ. తెప్పించి, పరిశీలించి, అవసరమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. రేషన్ కార్డుల విషయం చెప్పారు—ఎలిజిబిలిటీ ఉన్నా రేషన్ కార్డులు ఇవ్వడం లేదు, కొందరి కార్డులు ఎలిజిబిలిటీ లేదని రద్దు చేస్తున్నారు. ఎలిజిబిలిటీ ఉన్నవారికి ఇవ్వనందువల్ల ఇబ్బంది కలుగుతున్నది అని చెప్పారు. అక్కడక్కడ ఈ ఫిర్యాదులు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం—ఎలిజిబిలిటీ లేనివారికి ఎవరికైనా ఈ రేషన్ కార్డులు ఇచ్చి వుంటే, అవి రద్దు చేయమని చెప్పాము. ఎలిజిబిలిటీ ఉన్న వారికి రద్దు చేయమని చెప్పలేదు . . . . . .

శ్రీ ఎస్. రాఘవరెడ్డి—ఎలిజిబిలిటీ ఉన్నా అధికారులు రద్దు చేసినవి నల్లగొండ జిల్లాలో కొన్ని వందలు ఉన్నాయి

శ్రీ పి. మహేంద్రనాథ్:—నేను కూడా ఆ విషయం తెప్పించి పరిశీలన చేస్తాను అని సభా ముఖంగా మనవిచేస్తున్నాను. ఇంకో విషయం వారు, ఇతర సభ్యులు కూడా చెప్పారు—సహకార రుణాలపైన వడ్డీ మాఫీకి సంబంధించిన తేదీ పెంచాలని కోరారు. అది పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయం కూడా చెప్పారు—సాంఘిక సంక్షేమ శాఖవారు ఇస్తున్న పెన్షన్లు అర్హులు కాని వారికి కూడా ఇస్తున్నారు, దాని మీద ఉత్తరాలు రాసినా ఏమీ చర్య తీసుకోవడం లేదని చెప్పారు. సంక్షేమ శాఖ మంత్రి ఇక్కడ ఉన్నారు—ఇటువంటి ఫిర్యాదులు ఏమన్నా ఉంటే తక్షణం పరిశీలించమని తమ ద్వారా వారిని కోరుతున్నాను. సి. పి. ఐ. నాయకులు రజబలీగారు భూసంస్కరణల గురించి చెప్పారు. రాఘవరెడ్డిగారు కూడా చెప్పారు. వెంకటపతిగారు, ఓంకార్‌గారు కూడా చెప్పారు. ఇతర సభ్యులు కూడా చెప్పారు. భూసంస్కరణల విషయంలో పోయిన వోట్ ఆన్ ఎకౌంటు బడ్జెటు ప్రసంగంలో ఒక హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఆ తదనంతరం మండలాలకు, సింగిల్ విండో క్రింద కోపరేటివ్ సంస్థలకు ఎన్నికలు రావడంవల్ల, ఇతర కార్యక్రమాలు ఉండడంవల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ గురించి పరిశీలించడానికి, అవసరమైన చర్యలు తీసుకోడానికి వీలు పడలేదు, అంతేగానీ ప్రభుత్వం చెప్పింది చేయలేదు, వెనక్కు పోతోంది అని అనకోడానికి ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను. ఓంకార్‌గారు ఒక మాట ప్రధానంగా చెప్పారు—శాశ్వతంగా కరువు కాటకాలతో సతమతమవుతున్న ప్రాంతాలను ఆదుకోవాలంటే, ఆ ప్రాంతాలకు న్యాయం చేకూర్చాలంటే, ధనవంతులపైన, ఐశ్వర్యవంతులపైన, కరువు పన్ను వేసి, కొన్ని కోట్ల రూపాయలు

రాబట్టితే ఈ కరువు నివారించవచ్చని చెప్పారు. వారు వోట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో కూడా ఈ విషయం చెప్పారు ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుందని చెపుతున్నాను. గిరిజన ఏరియాలలో గిరిజన సంక్షేమం అనుకొన్నంతగా జరగాలంటే ఒక ప్రాంతీయ సెల్ఫ్ గవర్నమెంట్ ఉండాలని అన్నారు. అది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాదు. ఇది వారు గానీ వారికి సంబంధించిన పార్లమెంటు సభ్యులు గానీ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తే బాగుంటుంది.

శ్రీ ఎమ్. ఓంకార్:—అది కేంద్ర ప్రభుత్వం క్రింద స్వయం పాలిత ప్రాంతంగా ఉండదు — రాష్ట్ర ప్రభుత్వం క్రింద మాత్రమే ప్రాంతీయ పాలిత ప్రాంతంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం క్రింద ఉండే సమస్య కాదు.

మిస్టర్ స్పీకర్:—ట్రయిబల్ ఏరియాలో ట్రయిబల్స్ గానే వారు సంవత్సరాల తరబడి ఉండాలి అని అర్థమా?

5-20 p.m. శ్రీ ఎమ్. ఓంకార్:—ట్రయిబల్ ఏరియా ప్రత్యేక పరిపాలన ట్రయిబల్స్ క్రింద ఉంటే వారి అభివృద్ధికి దోహదకారిగా ఉంటుంది. ఇప్పుడున్న కలగాపులగం విధానంలో వారు పూర్తిగా నిరుపేదలై పోతారు. భద్రాచలం రాజధానిగా ఆ ప్రత్యేక ప్రాంతం ఏర్పడాలని అన్నాను. భారీ ఇరిగేషన్ ప్రాజక్టులు, విద్యుత్ ప్రాజక్టులకోసం ప్రకృతి విపత్తు పన్ను విధించాలని చెప్పాను — కరువు పన్ను కాదు.

శ్రీ పి. మహేంద్రనాథ్:—వారు క్లారిఫికేషన్ యిచ్చినారు. నాకు అభ్యంతరం లేదు తర్వాత మజిలిస్ శాసన సభ్యులు అమానుల్లాఖాన్ గారు మాట్లాడినారు. మరి వారు చెప్పింది యేమిటంటే భాస్కరరావుగారి హయాంలో కలీ కుతుబ్ షా అర్బన్ డెవలప్ మెంటు అథారిటీకి రూ. 80 లక్షలు యిచ్చినారు, మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత యేమీ యివ్వలేదని విమర్శించినారు. అది నిజం కాదు. ఈ బడ్జెటులో రూ. 4 కోట్ల 50 లక్షలు పొందుపరచడం జరిగింది. మొత్తం మీద యీ సంస్థకు కావలసిన నిధుల సమకూర్చడం జరుగుతోంది. వారు యింకొక మాట చెప్పినారు. ఉరుదూ అకాడమీ అధ్యక్షునికి ఉరుదూలో ఓనమాలు రావని చెప్పినారు వారి మాతృభాష ఉరుదు. వారు తెలుగులో, ఇంగ్లీషు భాషలో నైపుణ్యం కలవారు. వారు అనుకున్న విషయం ఆలోచిస్తే మజిలిస్ ఎం.ఎల్.ఏ. విజారత్ రసూల్ ఖాన్ గారు ఇంగ్లీషులో మాట్లాడుతారు. మా సభ్యులు బాబూఖాన్ ఇంగ్లీషులో మాట్లాడుతారు అంత మాత్రాన వారికి ఉరుదూ రాదు అంటే న్యాయం కాదు. హైదరాబాదులో ఉన్న ఉమ్మడి సభ్యతకు, సంస్కారానికి, మేము తాబేదారులమని చెప్పుకొనే మజిలిస్ శాసన సభ్యులు ఆ సంస్కారానికి అతీతంగా మాట్లాడితే మంచిది కాదని మరొకసారి ఆలోచించాలని చెబుతున్నాను. ఆ తర్వాత యిప్పుడే మరో సభ్యులు చెప్పినారు.

شری ابراهیم بن عبداللہ مسقطی :- منسٹر صاحب کیا بجٹ کا جواب دے رہے ہیں یا گفتگو کا جواب دے رہے ہیں -

مسٹر اسپیکر :- انہوں نے بھی گفتگو کی ہے یہ بھی گفتگو کر رہے ہیں انہوں نے بہت بڑی بات کی ہے حیدرآباد کی تہذیب کو بالائے طاق رکھکر امان اللہ خان صاحب نے فرمایا تھا تو انہوں نے کہا تھا کہ حیدرآباد کی تہذیب کو مد نظر رکھنا چاہئے -

శ్రీ పి. మహేంద్రనాథ్: — ఆ తర్వాత మిత్రులు మైసూరారెడ్డిగారు మాట్లాడనారు. రాయలసీమ అభివృద్ధికి స్వాప్థలక్ష్మి లాట్రీని నిర్వహిస్తామని అన్నారు, అది యేమి అయిందని అన్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:—అది భాగ్యలక్ష్మి లాటరీ......

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను వారు చెప్పింది వ్రాసుకున్నాను. యేది యేమి అయినా ఆ సమాచారం నా దగ్గర లేదు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :— ముఖ్యమంత్రిగారు ఉపయోగించే హిందూస్థాన్ మోడల్ క్రొత్త కారు ఉంది కదా. దానిని లాట్రీ నిర్వహించి ప్రజెంట్ చేసి ఆ డబ్బు వెనుకబడిన అనంతపుర జిల్లాకు ఖర్చు పెడతామని ముఖ్యమంత్రిగారు అన్నారు. అది యేమి అయింది ? అది మరచిపోయినారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడు యీ లాటరీ పద్ధతి ప్రోత్సాహకరం కాదని రాష్ట్ర ప్రభుత్వం దీనిని రద్దు చేసింది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :— ఆ కారు యేమి అయింది ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆ కారు యేది ఉన్నా, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ డైరెక్టరుగారి దగ్గర ఉంది.

(యింటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— సరిగా చెప్పండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను లాట్రీ కార్యక్రమానికి కారు ఉందో యేమో అనుకున్నాము. ముఖ్యమంత్రిగారి దగ్గర కారు ఉంది యేమో ఆ సమాచారం నా దగ్గర లేదు. ఇక వారు మాట చెప్పినారు. పట్టణంలోని వ్యవసాయ భూముల పైన, పట్టణ ఆస్తుల పైన యెందుకు గరిష్ట పరిమితి విధించినారని అడిగినారు. ఈ విషయం పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఆ తర్వాత మిత్రులు ఐ. ఎస్. ఎస్. రాజుగారు, బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడినారు. ఈ బడ్జెటు ప్రతిపాదనను వీరు సంపూర్ణంగా సమర్థించి కొన్ని మంచి సలహాలు యిచ్చినందుకు ప్రభుత్వ పరంగా అభినందించడమే కాకుండా

వారి మంచి సలహాలను పరిశీలించడం జరుగుతుంది. అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ తర్వాత యీ నాడు కొంతమంది సభ్యులు మాట్లాడినారు. దీనికి సంబంధించి వారేమైనా ప్రశ్నలు అడిగితే సమాధానం చెబుతాను. ఇంతటితో నా ఉపన్యాసం ముగిస్తున్నాను. ఇంకా యేమైనా అనుమానం ఉంటే ప్రశ్నల రూపంలో అడిగితే సమాధానం చెప్పడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— ఒక చిన్న ప్రశ్న అడుగుతున్నాను. దీనికి సూటిగా సమాధానం యివ్వాలి. ఈ బడ్జెటులో క్రొత్త పన్నులు విధించలేదని అన్నారు. రేపు రాబోయే 1988 మార్చి 31వ తేదీ దాకా క్రొత్త పన్నులు వేయము అని వాగ్దానం చేయగల్గుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడే నేను మనవి చేసినాను. మనకు ఉన్న వనర్లు, బకాయీలు, కేంద్రం నుంచి రావలసిన వనర్లు ఉన్నాయో అవి వస్తే పన్నులు వేయవలసిన అవసరం లేదని చెప్పినాను.

శ్రీ కడుపూడి ప్రభాకరరావు :— 1988 మార్చి 31 లోగా యే విధమైన పన్నులు క్రొత్తగా వేయము అని మాట యివ్వగల్గుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ బడ్జెటు సమావేశంలో ఖచ్చితంగా మనవి చేస్తున్నది యేమిటంటే యేదయితే లోటు అనుకున్నామో ఆ లోటుకు మించిన వనర్లు ఉన్నాయి కనుక పన్నులు వేయవలసిన అవసరం లేదని యింతకు ముందే మనవిచేసినాను.

(Sri A. Goviud Naik in the Chair)

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అంబేడ్కర్ జయంతి రోజున గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు సీడ్స్ ఫారమ్ కో ఆపరేటివ్ సొసైటీస్, ఎస్.సి.కి ఫైనాన్స్ చేసే యీ సొసైటీస్ వడ్డీని వేవ్ చేస్తామని ప్రకటించినారు. ఇంత వరకు జీ. ఓ రూపంగా యేమీ రాలేదు. దీనిని గురించి చెప్పాలి. రెండవది యింతకు కో ఆపరేటివ్ సొసైటీలలో 200 నుంచి 1,000 వరకు సభ్యులు ఉండే వారు ఆ విధంగా సభ్యులు ఉన్నప్పుడు కొందరికి మాత్రమే యీ లోన్ సౌకర్యం కల్గుతుంది. మొన్న జరిగిన ఎన్నికలలో ఒక్కొక్క కో ఆపరేటివ్ సొసైటీలో 1,000 నుంచి 10,000 లు దాకా సభ్యులను చేర్పించినారు. అటువంటప్పుడు వారికి యే విధంగా ఆర్థిక సహాయం చేయగల్గుతారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు చెప్పింది మొదటి ప్రశ్నకు ఎస్. సి. ఫైనాన్స్ కార్పొరేషన్ పైన వడ్డీ వేవ్ చేస్తామని అన్నట్లుగా చెబుతున్నారు. సహకార సంఘాలకు సంబంధించి వడ్డీ మాఫీ యేదైతే యిస్తున్నామో ఆ పద్ధతిన దానిని కూడా చేస్తాము. ప్రకటన చేసినారని వారంటున్నారు. అది కేబినెట్ స్థాయిలో నా దృష్టికి రాలేదు. రెండవ విషయం సహకార సంఘాలలో సభ్యులు

సంఖ్య యెక్కువ మోతాదులో పెంచినారు, అట్లా పెంచినప్పుడు వారికి లోన్స్ యెట్లా యిస్తారని అన్నారు. ఆ సంఖ్య పెరగడం వల్ల బహుళ భక్తులందరూ అప్పులు కోరకపోవచ్చును.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— బడ్జెటు ప్రసంగంలో రాయలసీమకు శాశ్వత కరువు నివారణ కోసం కృష్ణా జలాలను కె. సి. కెనాల్ ద్వారా మళ్ళించడానికి తగు విధమైన మార్పులు చేసినాము ఆగస్టు నెలలోనే నీరు వచ్చేటట్లు కేవలం ఒక నెలలో ఆగస్టులోనే ఆ నీరు వచ్చేటట్లు యేర్పాటు చేస్తున్నామని కొంత కాలం నుంచియో రాయలసీమ వాసులు ఆశిస్తున్న యీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నా స్పీచ్‌లో చెప్పడం జరిగింది ఇప్పుడున్న పరిస్థితి ప్రకారం పోతురెడ్డిపాడు దగ్గర రెగ్యులేటర్ లెవెల్స్ ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు ఫ్లడ్స్‌లో ఉన్నప్పుడు మాత్రమే నీరు యివ్వడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అలిగనేరు బేలన్సింగ్ రిజర్వాయర్‌లో ఆ ఫ్లడ్స్ వాటర్ స్టోర్ చేసుకొనేంతవరకు కె. సి. కెనాల్‌కు కృష్ణా వాటర్ యే విధంగా ప్రయోజనకరం కాదని స్పష్టంగా చెప్పడం జరిగింది. మరి అలిగనేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నిర్మించాలనే ప్రపోజల్ గడచిన 4,5 సంవత్సరములనుంచి ఉంది. కనీసం ఆ రిజర్వాయర్‌ను యిప్పటికయినా నిర్మించే కార్యక్రమం వెంటనే చేపడతారా? ముద్దనూరు థర్మల్ ప్రాజెక్టు నిర్మిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినారు. 5-30 p.m. పర్మిషను యివ్వలేదు. దాని గురించి నేను మాట్లాడుతూ చెప్పడం జరిగింది. కోల్ లింకేజ్ సింగరేణి కాలరీస్ వారు ఒప్పుకోలేదు. యింకొక నాలుగైదు సంవత్సరాల వరకు ముద్దనూరు ప్రాజెక్టు గురించి ఒప్పుకోలేదు. అప్పుడు అవసరమైన కోల్ సరఫరా చేస్తామని సింగరేణి మేనేజిమెంటు కేవలం నోటి మాటగా చెప్పించినా కూడా దానికి పర్మిషను యివ్వడం జరుగుతుంది, ఎడిషనల్ కెపాసిటీ ప్రొడక్షనుకు కేంద్ర ప్రభుత్వం కావలసిన డబ్బు యివ్వడానికి సిద్ధంగా ఉంది కాబట్టి సామర్థ్యము పెంచి కేటగారికల్‌గా ఎష్యూరెన్సు కేంద్ర ప్రభుత్వానికి కోల్ లింకేజ్ సింగరేణి కాలరీస్ ద్వారా యిప్పిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కాంగ్రెసు పార్టీ ఉపనాయకులుగారు అడిగిన విషయానికి సమాధానం వెంటనే చెప్పలేను. నిపుణులతో సంప్రదిస్తేగాని సమాధానం చెప్పడానికి వీలు లేదు. దీనిని పరిశీలించాలి.

శ్రీ జి. మల్లేశ్ :— మన రాష్ట్రములో అర్హులైనవారు అయిదు వందల రూపాయలు ఆదాయం లోపు అప్లికేషను పెట్టినవారు అందరికి రేషను కార్డులు యిప్పించగలుగుతారా? వేలాది ఎప్లికేషన్సు వృద్ధాప్యపు పింఛను విషయంలో మండల ఆఫీసులలో పెండింగులో ఉన్నాయి. మీ ప్రభుత్వము ప్రచారం ఆర్భాటం ఎక్కువ. కాని మీరు ఆచరణలో చూస్తే ప్రచారమునకు తగినట్లుగా లేదు. అర్హత కలిగిన వారికి రేషను కార్డులు వెంటనే ఒక కేసు కూడా లేకుండా యిప్పించగలుగుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఎలిజిబులిటీ ఉన్న వారందరికి రేషను కార్డుసు యివ్వడంలో అభ్యంతరం ఉండరాదనే విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తున్నది.

శ్రీ టి. మల్లేశ్ :—రాష్ట్రములో మహేంద్రగారి నియోజకవర్గములోనే రేషను కార్డులు లేనివారున్నారు. ఖచ్చితంగా ఎలిజిబులిటీ ఉన్న వారందరికి రేషను కార్డులు యిప్పిస్తారా ? వృద్ధాప్యపు ఫించను గురించి చెప్పలేదు. రేషను కార్డులు యివ్వడం విషయంలో ఖచ్చితంగా అమలు పరుస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుంది. అందులో సందేహం లేదు.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :— అధ్యక్షా, రాష్ట్రములో వెనుకబడిన ప్రాంతాలలో మండలాలలో జూనియర్ కళాశాలలకు, డిగ్రీ కళాశాలలకు భవనాలు నిర్మాణం చేపడతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—జూనియర్ కళాశాలలు చాలా మండలాలలో లేవు. ఉన్న బ్యాక్‌వర్డు ఏరియాలోగాని, ఫార్‌వర్డు ఏరియాలో గాని ఉన్న కాలేజీల నిర్వహణ, భవన వసతులు కల్పించడానికి తన వనరులు ఉపయోగించడానికి ప్రభుత్వము యోచిస్తున్నది.

శ్రీ డి. నారాయణరావు :—యీ సంవత్సరము బడ్జెట్‌లో వీటి గురించి ఎంత కేటాయించారు ?

శ్రీ ఎ. ధర్మారావు :—గత సంవత్సరము రెట్టింపు చేసినటువంటి ఇరిగేషను సెస్సు పెంపుదలను తీసివేస్తున్నామని ముఖ్యమంత్రిగారు తాడేపల్లి గూడెం బై ఎలక్షనులోను, కోఆపరేటివ్ ఎలక్షనులోను వాగ్దానము చేశారు. ముఖ్యమంత్రిగారు చేసినటువంటి వాగ్దానము నెరవేర్చుతున్నారా ? వాటరు సెస్సును మరల యధాతధంగా ఉంచుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ముఖ్యమంత్రిగారు గాని, మంత్రిమండలి గాని వాటరు సెస్సు తగ్గిస్తామని చెప్పలేదు. వాటరు సెస్సు పద్ధతి మారి క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టబోతున్నాము.

శ్రీ ఎ. ధర్మారావు :— పెంపుదల తగ్గిస్తామని తాడేపల్లిగూడెం బై ఎలక్షను ప్రచారంలో వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం ప్రకారం వేవ్ చేస్తున్నారా లేదా ? యిది ఎలక్షను మోసమా ?

శ్రీ బి. హనుమంతు (పాలేరు) :— క్రిందటి సంవత్సరము 1,777 హరిజనవాడలకు 7,000 చిల్లర పంపుసెట్సు యివ్వడం జరిగింది. కాని యీ సంవత్సరం బడ్జెట్‌లో 1550 హరిజనవాడలకు 5 వేల పంపు సెట్లు మాత్రమే యిస్తున్నామని చెబుతున్నారు. ఈ విధంగా తగ్గించడానికి కారణాలు ఏమిటి ? వివరించి చెప్పండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—హోక్ కొండుగా సమాచారము లేకుండా సమాధానం యిచ్చే ప్రశ్న లేదు.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— క్రిందటి సంవత్సరము హరిజనవాడలలో షెడ్యూల్డు కులాలకు చెందిన వారికి 7000 పై చిల్లర పంపు సెట్లు కనెక్షను యిచ్చారు. ఈ సంవత్సరము 5000 పంపు సెట్లకు మాత్రమే కనెక్షన్సు యిస్తామని చెప్పినారు. దానికి కారణాలు ఏమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అట్లాగా తగ్గించే ప్రశ్న లేదండి. తగ్గించి ఉంటే ఆలోచన చేస్తాము.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—మీరు మీ బడ్జెట్ ప్రసంగములోనే చెప్పారండి. మీరు యిచ్చిన 1987-88 సంవత్సరము బడ్జెట్ ప్రసంగములో 11వ పేజీలో నేను అడిగిన విషయం ఉంది, చూడండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఆర్థికమంత్రిగారి జవాబుతో మేము చాలా సంతృప్తి చెందాము పాసు చేస్తే మేము వెళ్ళతాము. ఎందుకు వీరి అందరికి శ్రమ.

శ్రీ వి. శ్రీరాములు :—జూను 30వ తేదీన సీడ్స్ బ్యాంకులకు యిచ్చినటువంటి అప్పుల మీద వడ్డి తక్కువ చేస్తూ ఫైనాన్స్ డిపార్టుమెంటు జి.ఓ. ఇష్యూ చేసింది. అది యింతవరకు ఆ బ్యాంకులకు అందలేదు. ఆ జి.ఓ. ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఉంది. ఆ జి.ఓ. సీడ్స్ బ్యాంక్సుకు అందేటట్లు చూడండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ .— మీరు చెప్పింది ఏ జి. ఒ. గురించి?

శ్రీ వి. శ్రీరాములు :— నేషనలైజ్డు సీడ్ బ్యాంక్సు (కోపరేటివ్స్) గ్రామాల్లో పనిచేస్తున్నాయి. దానికి సంబంధించి మీరు ఫైనాన్స్ డిపార్టుమెంటు నుండి ఒక జి. ఓ. ఇష్యూ చేశారు. అది ఫయినాన్స్ డిపార్టుమెంటులో ఆగింది. అది సహకార సంఘాలకు సంబంధించింది. ఆ జి. ఓ. రాలేదు. వచ్చేట్లు చేస్తారా? 5-40 p.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇదివరకే జి. ఓ. ఇష్యూ అయి, అది చేరకపోతే, చేరేటట్లు చూస్తాను.

శ్రీ వి. శ్రీరాములు :—రెండవది సిక్స్ పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకంగా మీరు ప్రొట్రియేట్ చేస్తామని 1983-84లో అన్నారు. దాన్ని ఆలోచిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ వి. శ్రీరాములు :— మెడికల్ కమీషనరేట్‌ను స్టేట్‌వైడ్ చేస్తున్నారు దీనివల్ల తెలంగాణాలో వున్న పి. జి కోర్సులకు టప్రెన్స్, అయిన వరంగల్, ఆదిలాబాదు ఆసుపత్రులకు అన్యాయం జరుగుచున్నది స్టేట్‌వైడ్ పాలసీ లేకుండా ప్రాంతాలవారిగా మెడికల్ కమీషనరేట్‌లో ఇదివరకు మాదిరి మెడికల్ ఉద్యోగాలలో గాని, విద్యలోగాని సెలక్షన్ చేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— దానికి సంబంధించి నియమాలు ఎట్లా వుంటే ఆ విధంగానే చేస్తాము.

శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి) :— సామాజిక స్థిరమైన ఆర్థిక న్యాయాన్ని కల్గించడానికి మేము ఈ బడ్జెట్‌ను రూపొందించామని అన్నారు. సంతోషమే, సామాజిక ఆర్థిక న్యాయమంటే, కె. జి. రు. 2 లకు బియ్యం పొందే పేదవాడి పరోక్షంగా పన్నులు వేయడం సామాజిక న్యాయం అవుతుందా? పేద వాడి మీద పన్నులు పడకుండా నిరోధిస్తారా? రాష్ట్రములో 26 లక్షల నిరుద్యోగులున్నారు. వీరికి ఉద్యోగ వసతి కల్పించే వీలు ఈ బడ్జెటులో సూచించ లేదు. అది కల్పిస్తారా? లేదా వాళ్ళకు నిరుద్యోగ భృతి ఇస్తుందా? మూడవది భూసంస్కరణలపైన సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును అనుసరించి దానికనుగుణంగా సవరణచేసి, ఈ రాష్ట్రములో వున్న మిగులు భూములను ఈ సంవత్సరము లోపల పంచడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు మూడు ప్రశ్నలు అడిగారు. కె. జి. 2 రు. లకు బియ్యం పొందే వారికి పన్ను భారం లేకుండా చేయమని అన్నారు. ఏ పన్ను భారమండి?

శ్రీ డి. చిన్నమల్లయ్య :— సబ్బులు, వంట నూనె, సారా బాటిల్స్ వగైరా వాటిపైన వేసే పన్ను భారమును నివేదిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నిజంగా పేదవారికి వర్తించే పన్ను భారం ఏదో స్పష్టంగా చెబితే తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ డి. చిన్నమల్లయ్య :- పేదవాడు వాడే సబ్బులు, సారా బాటిల్స్, వంటనూనె, కల్లు ఇతర్రా పేదవాడు వాడే సమస్త వస్తువులపైన అంటే కె. జి. 2 రు. లకు బియ్యం పొందే వారికి పన్ను భారం లేకుండా చేస్తారా? 26 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగ వసతి, లేదా నిరుద్యోగ భృతి కల్పిస్తారా? అలాగే మూడవది భూసంస్కరణలు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఉద్యోగాల విషయంలో మిత్రులు విద్యాసాగరరావుగారు అడిగిన దానికి నేను వివరించి చెప్పాను. మరల పునఃచరణ అవసరం లేదు. పన్నుల విషయంలో జనరలైజ్ చేసి మరి మరి ఏదయితే అడుగుతున్నారో దానిని గురించి నేనిపుడు ఏమీ చెప్పలేను. ప్రభుత్వము తన హామీని గురించి కాదనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నము కాదు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అధికార వికేంద్రీకరణచేసి మండల్
12-40 p.m ఎలక్షన్స్ జరిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎపుడు జరుపుతారు? రాయలసీమలో గత 4-5 సంవత్సరాల నుండి కరువు వస్తున్నది. అట్లాగే తెలంగాణా ప్రాంతములోనూ డ్రాట్ ఏరియాస్‌లో వున్న వాళ్ళకు రుణాలు మాఫీ చేస్తారా? 'తెలుగు సమాచారం' పత్రిక విషయములో డబ్బు సేకరించామని అన్నారు. ఇక్కడ 'తెలుగు సమాచారం'లో ఒక ఫొటో వేశారు.

అందులో జయకృష్ణగారు ఏదో దేవాలయంలో పూజ చేస్తూ వుంటే దేవాదాయ శాఖ మంత్రి, యతిరాజారావుగారు, వసంత నాగేశ్వరరావుగారు, దేవునికి మొక్కుతున్నారో, జయకృష్ణకు మొక్కుతున్నారో తెలియదు గాని, ముఖ్యమంత్రిగారి కొడుకు జయకృష్ణగారు ఏ డిపార్టుమెంటుకు సంబంధించినవారు? నిమ్మకూరులోని వెంకటేశ్వర దేవాలయంలో జయకృష్ణ దంపతులతో, దేవాదాయ శాఖ మంత్రి, హోం శాఖ మంత్రి, వసంత నాగేశ్వరరావు, ఇతరులు అని వుంది. దేవాదాయ శాఖ మంత్రి, హోం మినిష్టరు దేవునికి మొక్కలేదు. జయకృష్ణగారికి మ్రొక్కుతున్నారు. ఇది తెలుగు సమాచారంలో వచ్చింది. వీరు ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— మొదటి ప్రశ్న గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిపిస్తారా అని అడిగారు. తప్పకుండా జరుపుతాము. అనుమానం లేదు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— ఎప్పుడు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సమయం, సందర్భాన్ని బట్టి పరిశీలన చేసి: తప్పనిసరిగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుపుతాము. రెండవది రుణాలు మాఫీ చేస్తారా అని అడిగారు. ఆ విషయం ఏ రకమైన రుణాలో ఏవో వివరంగా చెబితే సమాధానమిస్తాను.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— కోపరేటివ్ లోన్స్, వడ్డీ తీసివేశారు కదా. లోను మాఫీ చేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆ ప్రశ్న ప్రస్తుతానికి లేదు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— నా మూడవ ప్రశ్నకు జవాబు రాలేదు. జయకృష్ణగారు ఏ డిపార్టుమెంటుకు చెందినవారు? ఈ పేపరును సబ్‌మిట్ చేస్తాను. జయకృష్ణగారికి మ్రొక్కుతున్నట్లు ఇక్కడుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఏదయినా ఒక ఫోటో తీస్తున్నప్పుడు, ముఖ్యమంత్రి వెంట వునప్పుడు అనేక మంది ఫోటోలు అందులో పడతాయి.

డాక్టరు ఎం. వి. మైసూరారెడ్డి :— ముఖ్యమంత్రిగారు అందులో లేరు. జయకృష్ణగారు ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు?

(సమాధానము లేదు)

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— కోపరేటివ్ రుణాలపైన జూన్ 30 వ తేదీ వరకు వడ్డీని మాఫీ చేయడానికి ఒప్పుకొన్నారు. ప్రభుత్వము ఆశించినంతగా రుణాలు వసూలు కాలేదు. పేదవారు, బడుగు వర్గాలవారు లోను చెల్లించుకోలేక కన్నతిప్పలు పడుతున్నారు. వారి రుణాలను మాఫీ చేయడానికి ప్రతిపాదన ఏదయినా వుందా? ఎక్స్‌టెన్షన్ జూన్ 30 కాకుండా, డిసెంబరు ఆఖరు వరకు కట్టేదానికి ప్రతిపాదన వుందా? వామపక్షీయులు అనే

మీ మిత్రుడు దేవీలాల్‌గారు 20 వేల వరకు అప్పులు మాఫీ చేశారు. మీ దగ్గర కూడా అటువంటి ప్రతిపాదన వుందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నా సమాధానము ఇదివరకే చెప్పాను. మరల అవసరం లేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— ఫయినాన్స్ మినిష్టరుగారు డెఫిసిట్‌ను పూర్తి చేయటానికి సెంట్రల్ ఎసిస్టెన్స్, టాక్స్ ఎవేషన్ నుండి సేవింగ్ ఈ రెండూ చెప్పారు. దీనిలో వేస్టుఫుల్ ఖర్చును ఎవాయిడ్ చేసి, సేవ్ చేసేది ఎంత? టాక్సెస్‌ను స్ట్రిక్టుగా వసూలు చేసి ఎంత ఆదాయాన్ని సంపాదించు కొంటున్నారు? సెంట్రల్ ఎసిస్టెన్స్ నుండి ఎంత రాబోతున్నది? దానితో ఈక్వల్ అయ్యేదాని ఫిగర్ చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. అయినా గాని........

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— మంత్రిగారు ఈ సభలో మాట్లాడిన పెద్దలందరికీ, మనిషి మనిషికి సమాధానము చెబుతూ వచ్చారు. మార్నింగ్ డిబెట్‌ను రైరడప్ చేస్తూ, సమరసింహారెడ్డిగారు స్పెసిఫిక్‌గా ఒక గజెట్ నోటిఫికేషన్‌ను చదివి చెబుతూ, సిటీలో వున్న రెండు సినిమా థియేటర్లకు ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఎక్స్‌క్లూజివ్‌గా ఎగ్జెంప్షన్ చేసి, మిగతా థియేటర్లకు ఎందుకు చేయలేదని అడిగారు. ఆ గజెట్ కాపీని స్పీకరు గారికి కూడా అందజేశారు. గజెట్‌లో వచ్చిన ఒక స్పెసిఫిక్ విషయాన్ని గురించి అడిగితే దానికి మంత్రిగారు సమాధానము చెప్పకుండా దాటవేశారంటే, చాలా బాధాకరంగా వుంది. సమరసింహారెడ్డి గారు ఇంకా అనేక విషయాలు స్పెసిఫిక్‌గా చెప్పారు. వాటికి సమాధానము చెప్పకపోతే, మీరు తప్పు చేసినట్లుగా మేము భావించవలసి వస్తుంది.

5-50 p.m. శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, సమరసింహారెడ్డిగారికి సమాధానం చెప్పడానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు. వారు ఏదో పన్నులు పెంచే విషయం విమర్శించారు. ఈ రాష్ట్రానికి వనరులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరుగవు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—ట్విన్ సిటీస్‌కి సంబంధించి రెండు సినిమా థియేటర్లకు ప్రత్యేకంగా ఎగ్జంప్షన్ అవ్వడం జరిగిందని వారు కొన్ని జి. ఓ. లు కోట్ చేసి అడిగారు, దానిని గురించి సమాధానం చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం సముచితం అనుకున్నప్పుడు పన్నులు వేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉంది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— రామకృష్ణా సినీ స్టూడియో గురించి, రెండు సినిమా థియేటర్లకు ప్రత్యేకంగా టాక్సు ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది. అది అవునా కాదా చెప్పండి. Sir, it is not the question of prompting here. We want a specific answer from the horse's mouth.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—కర్ఫ్యూ క్రింద ఒక కొన్ని సినిమాలు, కర్ఫ్యూ కాలంలో ఏమైతే పని చేయలేకుండా పోయాయో—— ——

శ్రీ కుడుపూడి ప్రభాకర రావు :—కర్ఫ్యూ ఎప్పుడు? ఈ జి.ఓ. ఎప్పుడు we want a specific answer but not an ambiguous and vague answer.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆ.జి.ఓ. లకు సబ్జెక్టు లోనే స్పెసిఫిక్‌గా ఇవ్వబడింది. కర్ఫ్యూ ఇతర కారణాలు దృష్టిలో పెట్టుకుని—— ——

(ఇంటరప్షన్స్)

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—ఏ కారణాలు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఏ కారణాలు అయినా గాని ఈ హైదరాబాదు నగరములో ఉన్నటువంటి అనేక సినిమాలకు కర్ఫ్యూ క్రింద ఎగ్జంప్షను ఇచ్చారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఆ.జి.ఓ. నేను కూడా చూడడం జరిగింది. అందులో కేవలం రామకృష్ణా థియేటర్సు రెండు తప్ప మిగతా థియేటర్సు విషయంలో ఎటువంటి విషయం అందులో చర్చించలేదు. ఈ కర్ఫ్యూ వచ్చిన కాలం ఇందిరాగాంధి మరణించినప్పుడు. ఈ ఎగ్జంప్షన్ ఇచ్చినది ఆ రోజులలో కాదు. వేరే రోజులలో ఇచ్చారు. అది సరి చేసుకుంటే సరిపోతుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—దాదాపు 18 సినిమా టాకీసులకు ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది అంతకుమించి సమాచారం నాకు లేదు. ఎగ్జంప్షన్ ఇచ్చినది ప్రత్యేకంగా లేదు. అన్నిటితో పాటు ఇచ్చారు.

(ఇంటరప్షన్స్)

నా దగ్గర ఆ లిస్టు ఉంది చదవమంటే చదువుతాను.

(Mr. Speaker in The Chair)

శ్రీ ఎ. ధర్మారావు :—జి.ఓ. నంబర్లు డేటులు చెప్పండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—జి.ఓ. నంబర్లు, జి.ఓ. డేట్లు ప్రధానమైనవి కావు. జి.ఓ. నంబరు 752, డేటు 4-7-1985. ఆ తరువాత నమరసింహా రెడ్డిగారు అనేకమైన, ఉభయ పక్షాలకు ఆందోళన కలిగించే రీతిలో కుల తత్వాన్ని మరో తత్వాన్ని రెచ్చగొట్టే రీతిలో చెప్పారు. ఆ రీతిలో నేను

వారితో పాలు పంచుకోడానికి సిద్ధముగా లేను ఇంతటితో నా సమాధానము పూర్తి అయినది.

శ్రీ ఎం. ఓంకార్:- కాలేజీ కమిషన్

(ఇంటరప్షన్స్)

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా, నాకు సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పిస్తాను. మీరు కూర్చోండి.

Sri Kudupudi Prabhakara Rao:—Sir, we have already put a question to him. He has promised to answer.

Mr. Speaker:—When I am requesting you to sit down, you please resume your seat. They are collecting the information. I have been observing that and I will get you the answer. I will not adjourn the House before given you the answer.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ఈ కాలేజీ కమీషనరేట్ వారు జూనియర్ కాలేజీలలో గాని డిగ్రీ కాలేజీలలో కాని జూనియర్ లెక్చరర్సును తీసుకునేప్పుడు ఉండవలసిన వయస్సు పరిమితిని బాగా తగ్గించారు. ఇది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికన్న చాల తగ్గించారు. ఇది వ్రాత పూర్వకంగా కూడా స్పీకర్ గారి ద్వారా మంత్రిగారికి సమర్పించాను. ఆ విషయం ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—తప్పక ఆలోచిస్తాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—ఆ ఎగ్జంప్షన్సు ఒక జీ. ఓ. ద్వారా ఇచ్చినారు, సెపరేటుగా ఇచ్చినారా? మా ముందు చూపించిన జీ. ఓ. లో ఒకటే ఉంది.

Mr. peaker:—Almost 18 theatres have been given exemption and there is a list. If you want you can persue it.

Sri P. Ramachandra Reddy:—Sir, for each theatre a separate G. O. was issued? The G. O., which has been seen by us is an individual G. O., pertaining to two theatres.

శ్రీ పి. మహేంద్రనాథ్:—అన్ని కలిపి ఒక జీ.ఓ. ఇష్యూ చేయలేదు. ఎవరు అర్జీలు ఎలా పెట్టుకున్నారో ఆ అర్జీల సందర్భాలలో వారు పెట్టుకున్న అర్జీలను బట్టి ఇచ్చారు.

(ఇంటరప్షన్స్.)

శ్రీ మహమ్మద్ జాని:—అధ్యక్షా, సరి అయిన జవాబు కావాలి—

మిస్టర్ స్పీకర్:—జానీ గారు నెమ్మదిగా అడగండి. Are you abusing some body or asking the question?. . there is a way in asking the quetion. There are certain ways of addressing the Chair.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి: ఎయిడెడ్ స్కూల్సు టీచర్సుకి పే రివిజన్ లేక పోవడానికి కారణం ఏమిటి ? ఇప్పటికైనా దానిని రివిజనుకి ఏదైనా వేస్తారా ? స్పెషల్ టీచర్సుని రెగ్యులర్ టీచర్సుగా మారుస్తారా లేదా ! కొంతమందిని పోస్టులు వచ్చినప్పుడు ఎబ్జార్బు చేస్తున్నారు. భాషాపండితులను మాత్రము ఎబ్జార్బు చేయకంలేదు దానికి కారణాలు ఏమైనా చెబుతారా ?

మిష్టర్ స్పీకర్ :—ఇప్పుడు బడ్జెట్ స్వరూపము మీ ముందు ఉన్నది. దానిమీద మీరు చేసిన కామెంట్సుకి వారు చెబుతారు. మిగతావి డిమాండ్సు టైములో అడగవచ్చు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు రెయిజ్ చేసిన మరొక ప్రశ్నలో, సిటీలో వున్న రామకృష్ణా స్టూడియోకు స్పెషల్ ఎగ్జమ్షన్ను, అర్బన్ సీలింగ్ యాక్టు క్రింద యిచ్చినట్లు అడిగారు. ఏ పరిస్థితులలో స్పెషల్ ఎగ్జమ్షన్ యిచ్చారు? స్పెషల్ ఎగ్జమ్షన్ యిచ్చినట్లయితే ఆ స్టూడియో పని చేస్తున్నదా ? దానికి యిచ్చిన ఎగ్జమ్షన్ వర్తిస్తుందా ? 10 ఎకరాల భూమి గార్డెన్ గురించి యిచ్చినట్లు చెప్పారు. స్టూడియో పని చేస్తున్నదా? స్టూడియోపని చేయనప్పుడు యిచ్చినఎగ్జమ్షన్ వర్తిస్తుందా ? 6-00 p. m.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఆ సమాచారం ప్రస్తుతం నా దగ్గర లేదు.

శ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆళ్ళగడ్డ) :—అధ్యక్షా, రాయలసీమలో వున్న 3 ప్రయివేట్ కాలేజెస్కు గ్రాంట్ యిన్ ఎయిడ్ శాంక్షనై రెండు సంవత్సరాలు అయింది. జీవో ఇస్యూ అయిందే కాని ఇంకా రిలీజ్ కాలేదు. ఈ విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎ.పి. కార్బయిట్స్ ఫ్యాక్టరీ విషయంలో హౌస్ కమిటీ రిపోర్టును సబ్మిట్ చేసి అప్పుడే ఆరు నెలలు అయింది. హౌస్ కమిటీ రిపోర్టు విషయంలో మీరు తీసుకున్న చర్యలు ఏమిటి ?

మిష్టరు స్పీకర్ :— డిమాండ్స్ మీద చర్చ జరిగే సందర్భంలో ఇండస్ట్రీస్ మినిష్టర్ను అడగండి. ఫైనాన్స్ మినిష్టర్ సమాధానం చెప్పరు.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ) :—అధ్యక్షా, గౌరవ సభ్యులు డి. చినమల్లయ్యగారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. అది నిరుద్యోగసమస్యకు సంబంధించిన ప్రశ్న. యావత్ రాష్ట్రానికి సంబంధించినది. పటేల్, పట్వారీలను తొలగించినందుకు అందరూ సంతోషించారు. విలేజ్ అసిస్టెంట్స్ను నియమిస్తామని చెప్పి గత సంవత్సరం ఇంటర్వ్యూస్ కూడా నిర్వహించి ఇంతవరకు వారిని నియమించక పోవడంలో ప్రభుత్వం యొక్క పథకం ఏమిటనేది మాకు తెలియాలి. వడ్డీ మాఫీ గురించి కూడా కొందరు గౌరవ సభ్యులు అడిగారు. మంత్రిగారు జవాబు యివ్వకుండా దాటవేశారు. 30 జూన్ నాటికి సొసైటీల యొక్క అప్పుతీర్చిన వారికి వడ్డీ మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. 3 సంవత్సరాల నుండి కరువు మూలంగా రైతులు అప్పులను తీర్చ లేకపోయారు. డిసెంబర్ చివర వరకు వారికి అవకాశం యివ్వవలసిందిగా

కోరుతున్నాను. ధోబీఘాట్స్ పెట్టుకోవడానికి ప్రభుత్వం వారు రూ. 50 వేలు అప్పు ఇస్తారు. కానీ ధోబీఘాట్స్ పెట్టుకున్న తరువాత కరెంట్ కోసం దరఖాస్తు పెడితే పరిశ్రమలకు ఛార్జ్ చేసిన విధంగానే వీటికి కూడా ఛార్జ్ చేస్తారు. మీటర్ ప్రకారం కడితేనే కరెంట్ ఇస్తామని అంటున్నారు. ధోబీఘాట్స్ నిర్మాణం చేసుకునే ధోబీలు కరెంట్ డబ్బు ఎక్కడ నుండి కడతారు ? వారికి కరెంట్ ఉచితంగా ఇస్తారా ? ఇవ్వరా? స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలు గడిచినా కనీసం హరిజన, గిరిజన వాడలలో కరెంట్ లేదు. ఊరిలో కరెంట్ వుంటుంది. ఆర్ ఇసి లిస్టులో వుంటే వస్తుంది, లేకపోతే లేదు అని అంటారు. హరిజన, గిరిజన వాడలలోని ప్రజలు ఈ విద్యుత్తును చూసే అదృష్టం వస్తుందా?

మిస్టర్ స్పీకర్ :—రెగ్యులర్ డిమాండ్స్‌లో అన్సర్ వస్తుంది. ఇప్పుడే జవాబు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ డి. నారాయణరావు :—అధ్యక్షా, 1984లో నాదెండ్ల భాస్కరరావు గారు మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో దాదాపు 28 బిఇడి కాలేజెస్‌ను మంజూరు చేశారు. ఆయన మంజూరు చేసినందుకు కోపంతో ప్రభుత్వంవాటిని రద్దు చేసి ప్రతి జిల్లాలో కూడా బిఇడి కాలేజెస్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంతవరకు ప్రభుత్వం పరంగా శ్రీకాకుళం బిఇడి డిగ్రీ కళాశాల ఏర్పాటు కాలేదు. ప్రభుత్వపరంగా కాని ప్రయివేట్‌గా కాని శ్రీకాకుళంలో ఈ సంవత్సరం బిఇడి కాలేజ్ ఏర్పాటు చేయడానికి గౌరవనీయులైన మంత్రిగారు హామీ యివ్వగలరా ?

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, 1986-87 వార్షిక ప్రణాళిక వ్యయం రూ. 1853 కోట్లు అని అన్నారు అది కొంత తగ్గిందని అన్నారు. ఎంత తగ్గింది? 1986-87 వార్షిక ప్రణాళికా వ్యయం రూ. 1853 కోట్లు కాగా, మొత్తం ఖర్చు కాలేదు, కొంత తగ్గింది అని చెప్పారు. ఎంత తగ్గింది ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అధ్యక్షా, బడ్జెట్ డిస్కషన్‌లో చెప్పని మాటను అకస్మాత్తుగా చెప్పి సమాధానం కోరితే నాకే కాదు, మరొకరికి కూడా సమాధానం చెప్పడం సాధ్యం కాదు.

శ్రీ మహమ్మద్ జానీ :-అధ్యక్షా,మన రాష్ట్రం గురించి చెబుతూ, చెప్పారు. వారు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. ఇది చాలా పటిష్టమైన విషయం.

(ఇంటరప్షన్స్)

నేను ఏ కాలేజెస్ సంగతో, కాలువల సంగతో అడుగలేదు. బడ్జెట్ సంగతి అడిగాను.

డాక్టర్ వై యస్. రాజశేఖర రెడ్డి:—అధ్యక్షా, ఇది బడ్జెట్‌లో భాగంగా వున్న విషయం.

శ్రీ పి. మహేంద్రనాథ్:—అధ్యక్షా, ఇంత అకస్మాత్తుగా చెప్పడానికి తగిన సమాచారం నా దగ్గర లేదు. తరువాత సమాచారం అందజేస్తాను.

శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా, మినిష్టర్ గారి సమాధానానికి మీరు శాటిస్‌ఫై అయితే మాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker :— They are after the answer and you will get answer to this particular question tomorrow.

శ్రీ యం. బి. చౌహాన్:— నా ప్రశ్నకు సమాధానం లేదా?

మిష్టర్ స్పీకర్:—మీకు రేపు సమాధానం వస్తుంది.

Dr. Y. S. Rajasekhara Reddy:—It is a disgrace to the Government and the Finance Minister.

Mr. Speaker :—I think I must compliment the Finance Minister for the speech he has made. He will not be able to answer everything. At times the figures may not be readily available. I am asking him to give the reply tomorrow at 11-15 a.m.

I am adjourning the House till 8-30 a. m. tomorrow.

(The House then adjourned at 6-10 p. m. to meet again at 8-30 a. m. on Tuesday, the 21st July, 1987.)